# నిజం చెప్పుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

సూర్యాపేట | ఆదివారం | 24-06-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:102 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## 8 నెలలే అన్నారు.. 10 ఏళ్లయింది

టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా మరోసారి తన అద్భుతమైన బౌలింగ్‌తో అదరగొట్టాడు. ఇంగ్లండ్‌తో జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో బుమ్రా ఐదు వికెట్లు పడగొట్టి భారత జట్టుకు కీలక ఆధిక్యం రావడంలో ముఖ్య పాత్ర పోషించాడు. మిగతా బౌలర్ల నుంచి ఆశించినంత సహకారం లభించకపోయినా, ఒంటిచేత్తో ఇంగ్లండ్ బ్యాటింగ్ లైనప్‌ను దెబ్బతీశాడు.

## గద్వాలలో ఘోరం..

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో విషాదం చోటుచేసుకుంది. ప్రభుత్వ ప్రాజెక్టులు, వ్యవసాయ భూముల సర్వే పనులు చేసే తేజేశ్వర్ (33) అనే లైసెన్స్‌డ్ సర్వేయర్ దారుణ హత్యకు గురయ్యాడు. సరిగ్గా నెల రోజుల క్రితమే వివాహ బంధంతో కొత్త జీవితంలోకి అడుగుపెట్టిన తేజేశ్వర్‌ను దుండగులు పొలం సర్వే చేయాలనే నెపంతో పిలిచి, అత్యంత కిరాతకంగా హత్య చేయడం జిల్లా వ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది.



### మోదీ శక్తి, చైతన్యం దేశానికి

# ప్రధాన ఆస్తి...

**మోదీ భారతదేశ ఆస్తి.. ప్రధానిపై మరోమారు ప్రశంసలు కురిపించిన శశిథరూర్**

- 'ది హిందూ' పత్రికలో ఈ మేరకు వ్యాసం రాసిన థరూర్
- 'ఆపరేషన్ సింధూర్' ప్రచారంలో భాగంగా ఐదు దేశాల పర్యటన అనంతరం స్పందన
- దేశ భవిష్యత్ ప్రపంచ వ్యూహానికి టెక్, ట్రేడ్, ట్రెడిషన్ మూలస్తంభాలని సూచన

న్యూఢిల్లీ,జూన్23,(నిజం చెపుతాం) కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, తిరువనంతపురం ఎంపీ శశి థరూర్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై మరోమారు ప్రశంసల వర్షం కురిపించారు. పాకిస్థాన్‌కు సంబంధించి భారత ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ సింధూర్' ప్రపంచ ప్రచార కార్యక్రమంలో భాగంగా ఇటీవల ఐదు దేశాల్లో పర్యటించి వచ్చిన ఆయన, తాజాగా 'ది హిందూ' పత్రికలో ఒక వ్యాసం రాశారు. ఇందులో ప్రధాని మోదీని 'భారత్‌కు ప్రధాన ఆస్తి'గా అభివర్ణించారు.ప్రధాని నరేంద్ర మోదీ శక్తి, చైతన్యం, నిమగ్నత ప్రపంచ వేదికపై భారత్‌కు ప్రధాన ఆస్తిగా నిలుస్తాయని, అయితే దీనికి మరింత దన్ను అవసరమని శశి థరూర్ తన వ్యాసంలో పేర్కొన్నారు. '

### 78,842 రేషన్ కార్డులను రద్దు చేసిన

# తెలంగాణ ప్రభుత్వం



- ఆరు నెలలుగా రేషన్ తీసుకోని వారి కార్డుల రద్దుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం
- రాష్ట్రవ్యాప్తంగా 78,842 కార్డులను గుర్తించిన పౌరసరఫరాల శాఖ
- కార్డులను త్వరలో రద్దు చేయనున్న అధికారులు
- అర్హులైన పేదలకు నిత్యావసర సరుకులు అందించే రేషన్ కార్డుల విషయంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

**ఇరాన్‌పై అమెరికా దాడులు..**

### కుప్పకూలిన భారత

# స్టాక్ మార్కెట్లు..



- ఇరాన్‌లోని మూడు అణుకేంద్రాలపై అమెరికా బాంబు దాడులు
- భారత స్టాక్ మార్కెట్లు కుదేలు.. సెన్సెక్స్ 800 పాయింట్లకు పైగా నష్టం
- మధ్యప్రాచ్య సంక్షోభంతో పెరిగిన ముడి చమురు ధరలు
- డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 17 పైసలు పతనం
- ఆసియా మార్కెట్లన్నీ నష్టాల్లోనే.. యూఎస్ ఫ్యూచర్స్ కూడా డౌన్

### గ్రామ పంచాయతీ ఎన్నికలపై హైకోర్టులో

# వాదనలు పూర్తి

**తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ అంశంపై రాష్ట్ర హైకోర్టులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ మరియు పిటిషనర్ల తరఫున వాదనలు సోమవారం ముగిశాయి.**



- తెలంగాణ పంచాయతీ ఎన్నికలపై హైకోర్టులో వాదనలు పూర్తి.. తీర్పు రిజర్వ్
- ఎన్నికల నిర్వహణకు 30 రోజుల గడువు కావాలని ప్రభుత్వం విజ్ఞప్తి
- తయారీకి 60 రోజులు సమయం కోరిన రాష్ట్ర ఎన్నికల సంఘం
- ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం...తీర్పు రిజర్వు

### చదువుకున్న వారు

# రాజకీయాల్లోకి రావాలి



- బాపట్ల జిల్లా ఇంకొల్లులో డాక్టర్ డీవీఆర్ సైనిక్ స్కూల్‌ను ప్రారంభించిన మంత్రి లోకేశ్
- చదువుకున్న వారు రాజకీయాల్లోకి వచ్చి దేశానికి సేవ చేయాలని పిలుపు
- తల్లిదండ్రులను, గురువులను దైవంగా భావించాలని విద్యార్థులకు సూచన
- దేశ రక్షణలో సైనికుల త్యాగాలు వెలకట్టలేనివని కొనియాడిన మంత్రి

### జూన్ 29న నిజామాబాద్‌కు కేంద్ర

# మంత్రి అమిత్ షా...

- పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించనున్న హోంమంత్రి
- దివంగత నేత డి. శ్రీనివాస్ విగ్రహావిష్కరణ, రైతు సమ్మేళనం సభకు హాజరు
- బీఆర్ఎస్ అవినీతిలో కూరుకుపోయిందన్న ఎంపీ అరవింద్
- ఆ పార్టీ నేతలను వెంటనే జైలుకు పంపాలని డిమాండ్
- రేవంత్ రెడ్డి తీరుపై అర్వింద్ విమర్శలు
- నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్

**కేటీఆర్‌కు ఓటమి ఖాయం, హరీశ్ రావు తప్ప ఆ పార్టీలో ఎవరూ గెలవరు**



రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఓటమి తప్పదని, ఆ పార్టీ నుంచి మాజీ మంత్రి హరీశ్ రావు మినహా మరెవరూ గెలిచే అవకాశం లేదని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ అవినీతిలో పూర్తిగా కూరుకుపోయిందని ఆరోపించిన ఆయన, ఆ పార్టీ నాయకులను తక్షణమే అరెస్ట్ చేసి జైలుకు పంపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉదయం బెదిరించి, సాయంత్రం వారితోనే మిలాఖత్ అయితే కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు ఉండదని హెచ్చరించారు.



### హైకోర్టులో బండి సంజయ్‌కు

# స్వల్ప ఊరట..

- పాత కేసుల కొట్టివేతకు బీజేపీ నేతలు హైకోర్టులో పిటిషన్లు
- కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, ఎంపీ లక్ష్మణ్, ఎమ్మెల్యే హరీశ్ బాబు పిటిషన్లు
- బండి సంజయ్, హరీశ్ బాబులకు వ్యక్తిగత హాజరు నుంచి ఉపశమనం
- ఎంపీ లక్ష్మణ్ కేసులను మరో ధర్మాసనానికి మార్చాలని రిజిస్ట్రీకి సూచన

### పోచారం మున్సిపాలిటీలోకి

# హైడ్రా ఎంట్రీ...

- అక్రమంగా నిర్మించిన ప్రహరీ కూల్చివేత
- ప్లాట్ ఓనర్స్ ఫిర్యాదుపై స్పందించిన హైడ్రా కమిషనర్
- రికార్డులు పరిశీలించకుండానే కూల్చివేశారంటూ ఓనర్ ఆవేదన



# 78,842 రేషన్ కార్డులను రద్దు చేసిన తెలంగాణ ప్రభుత్వం...

అర్హులైన పేదలకు నిత్యావసర సరుకులు అందించే రేషన్ కార్డుల విషయంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. చాలా కాలంగా రేషన్ సరుకులు తీసుకోకుండా కార్డులను నిరుపయోగంగా ఉంచుతున్న వారిపై దృష్టి సారించింది. వరుసగా ఆరు నెలల పాటు రేషన్ సరుకులు వినియోగించుకోని కార్డులను రద్దు చేయాలని పౌరసరఫరాల శాఖ నిర్ణయించింది. ఈ మేరకు అవసరమైన సమాచారాన్ని ఇప్పటికే అన్ని మండల కేంద్రాల నుంచి అధికారులు సేకరించారు.ఈ క్రమంలో, గత ఆరు నెలల వ్యవధిలో ఒక్కసారి కూడా రేషన్ సరుకులు పొందని వారి సంఖ్య 78,842గా తేలింది. ఈ కార్డులన్నింటినీ తక్షణమే రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పౌరసరఫరాల శాఖ ఈ వివరాలను అన్ని జిల్లాల కలెక్టర్లకు పంపించి, క్షేత్ర స్థాయిలో సమగ్ర విచారణ చేపట్టింది. ప్రధానంగా నల్గొండ, మేడ్చల్–మల్కాజ్‌గిరి, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో ఇలా నిరుపయోగంగా ఉన్న కార్డులు అధిక సంఖ్యలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ప్రభుత్వ పథకాలు అర్హులకే అందాలనే ఉద్దేశ్యంతో ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది.

# తెలంగాణ పంచాయతీ ఎన్నికలపై హైకోర్టులో వాదనలు పూర్తి.. తీర్పు రిజర్వ్

తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ అంశంపై రాష్ట్ర హైకోర్టులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ మరియు పిటిషనర్ల తరఫున వాదనలు సోమవారం ముగిశాయి. ఇరు పక్షాల వాదనలను విన్న ఉన్నత న్యాయస్థానం, తన తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు ప్రకటించింది. దీంతో, పంచాయతీ ఎన్నికల భవితవ్యంపై ఉత్కంఠ నెలకొంది.రాష్ట్రంలో గ్రామ పంచాయతీల పదవీకాలం ముగిసినా ఎన్నికలు సకాలంలో నిర్వహించడం లేదని, వెంటనే ఎన్నికలు జరిపేలా ప్రభుత్వాన్ని, ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని కోరుతూ దాదాపు ఆరు వేర్వేరు పిటిషన్లు హైకోర్టులో దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై గత కొంతకాలంగా ధర్మాసనం విచారణ జరుపుతోంది.తాజాగా జరిగిన విచారణలో, ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేసుకునేందుకు తమకు కేవలం నెల రోజుల గడువు సరిపోతుందని ప్రభుత్వం హైకోర్టుకు నివేదించింది. మరోవైపు, ఎన్నికల ప్రక్రియను సజావుగా, పారదర్శకంగా పూర్తి చేయడానికి కనీసం 60 రోజుల సమయం అవసరమని రాష్ట్ర ఎన్నికల సంఘం ధర్మాసనాన్ని కోరింది. ప్రభుత్వం, ఎన్నికల సంఘం తమ తమ వాదనలను సమర్పించాయి. పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కూడా తమ వాదనలను వినిపించారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



**- నూతన అధ్యక్షులుగా తిరందాస్ జగన్నాథ్**
**- కార్యదర్శిగా పాషా, కోశాధికారిగా సిలివేరు మంగయ్య**

చౌటుప్పల్,జూన్23 (నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ 10వ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం సోమవారం రోజున చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని వలిగొండ రోడ్డులో గల లయన్స్ క్లబ్ భవన్ నందు ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు.క్లబ్ నూతన అధ్యక్షులుగా తిరందాస్ జగన్నాథం,కార్యదర్శి, కోశాధికారులుగా పాషా సిలివేరు మంగయ్య లు నియమితులయ్యారు.ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా మాజీ మల్టిపుల్ చైర్పర్సన్ తీగల మోహన్ రావు విచ్చేసి మాట్లాడుతూ. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సంస్థలోనే 210 దేశాలలో ఏర్పాటు చేసుకొని ప్రతి సంవత్సరం వందల కోట్ల రూపాయలను సేకరించి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంస్థ అని అన్నారు.రెండవ వైస్ డిస్టిక్ గవర్నర్ కోడె సతీష్ కుమార్ క్లబ్బు లో నూతనంగా చేరినటువంటి సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించారు.మొదటి వాయిస్ డిస్టిక్ గవర్నర్ కె.వి ప్రసాద్ ఈ సంవత్సర క్లబ్ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ ఏర్పడి పది సంవత్సరాలుగా చౌటుప్పల మండలంలో లక్షల రూపాయలతోటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా క్లబ్ సభ్యుల సహకారంతోటి ఉచిత కంటి ఆసుపత్రిని నిర్మించుకొని వందల మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ జిల్లా నాయకులు చెరుపల్లి నరసింహ,సత్యనారాయణ, రవీందర్రావు,దాచేపల్లి ప్రకాష్ గుప్తా,మొగుదాల రమేష్ గౌడ్,గోశిక కరుణాకర్,నాంపల్లి రమేష్,పోలోజు శ్రీనివాస చారి,ఉప్పు ఆంజనేయులు,కాసుల వెంకటేశం,కటకం ప్రశాంత్, కొసనం రాంరెడ్డి శ్రీనివాస ప్రసాద్,చింతల తిరుమల రెడ్డి,భాస్కర్ రెడ్డి,వేముల నరసింహ,కామిశెట్టి భాస్కర్,గోవర్ధన్ రెడ్డి,బత్తిని రఘు తదితరులు పాల్గొన్నారు.



# చదువుకున్న వారు రాజకీయాల్లోకి రావాలి: డీవీఆర్ సైనిక్ స్కూలు ప్రారంభోత్సవంలో మంత్రి నారా లోకేశ్

బాగా చదువుకున్న యువత రాజకీయాల్లోకి చురుగ్గా ప్రవేశించి దేశానికి సేవ చేయాలని రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. బాపట్ల జిల్లా ఇంకొల్లు, గంగవరం రోడ్డులో మాజీ మంత్రి డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కొత్తగా ఏర్పాటు చేసిన డాక్టర్ డీవీఆర్ సైనిక్ స్కూల్‌ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ విద్య ప్రాముఖ్యతను, గురువులు, తల్లిదండ్రులు, సైనికుల పట్ల గౌరవాన్ని నొక్కి చెప్పారు.ముందుగా సైనిక్ స్కూల్ ప్రధాన భవనం, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, బాలుర, బాలికల వసతి గృహాలు, క్యాంటీన్, మెస్ భవనాలను డీవీఆర్ సైనిక్ స్కూల్ సెక్రటరీ, కరస్పాండెంట్ హితేష్ చెంచురామ్‌తో కలిసి మంత్రి లోకేశ్ ప్రారంభించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన దగ్గుబాటి చెంచురామయ్య, దగ్గుబాటి నీలమోహన్ విగ్రహాలను ఆవిష్కరించారు.గురువులు దైవసమానులు, తల్లుల త్యాగాలు మరువలేనివిఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి లోకేశ్ ప్రసంగిస్తూ, "గురుబ్రహ్మ, గురువిష్ణు, గురుదేవో మహేశ్వరః అంటారు. మన జీవితంలో పుట్టినప్పటి నుంచి చివరి వరకు గురువులు కీలక పాత్ర పోషిస్తారు. నేను పదో తరగతి వరకు భారతీయ విద్యాభవన్‌లో, ఇంటర్ లిటిల్ ఫ్లవర్‌లో చదివాను. ఆనాటి ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ప్రొఫెసర్ రాజ్ రెడ్డి గారు వంటి ఎంతో మంది గురువులు ఇప్పటికీ నాకు సలహాలు, సూచనలు ఇస్తుంటారు. అందుకే గురువులను దేవుడితో సమానంగా గౌరవించాలి" అని తెలిపారు.తల్లుల గొప్పతనాన్ని వివరిస్తూ, "మనల్ని షరతులు లేకుండా ప్రేమించేది అమ్మ మాత్రమే. సుందర్ పిచాయ్ తల్లి ఆయన కోసం ఎన్నో త్యాగాలు చేశారని దగ్గుబాటి వెంకటేశ్వరరావు గారు చెప్పారు. అది విని నేను ఆశ్చర్యపోయాను. తల్లుల త్యాగాల వల్లే మనం చదువుకోగలుగుతున్నాం, ఈ స్థాయికి చేరుకుంటున్నాం. అందుకే ప్రతి ఒక్కరూ తల్లులను గౌరవించాలి. ఇంటి నుంచి బయటకు వెళ్లే ముందు తప్పనిసరిగా తల్లి ఆశీర్వాదం తీసుకోవాలి" అని విద్యార్థులకు హితవు పలికారు.విద్యతోనే పేదరికం దూరం %–% దగ్గుబాటి కుటుంబ సేవలు ప్రశంసనీయంమారుమూల ప్రాంతంలో సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయడంపై లోకేశ్ ఆనందం వ్యక్తం చేశారు. "పేదరికం నుంచి బయటపడాలంటే అద్భుతమైన విద్యను అందించాలి. విద్యతోనే జీవితాల్లో మార్పు వస్తుంది. ఈ విషయాన్ని దగ్గుబాటి వెంకటేశ్వరరావు గారి తండ్రి, దూరదృష్టి కలిగిన దగ్గుబాటి చెంచురామయ్య గారు 1980లలోనే గ్రహించి ఇంటర్, డిగ్రీ, పీజీ కళాశాలలు స్థాపించి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించారు" అని కొనియాడారు. "ఆయన వారసత్వాన్ని కొనసాగిస్తూ పెదనాన్న దగ్గుబాటి వెంకటేశ్వరరావు, పెద్దమ్మ దగ్గుబాటి పురందేశ్వరి, వారి పిల్లలు హితేష్, నివేదిత అద్భుతమైన విద్యాసంస్థలు నెలకొల్పారు. కేజీ నుంచి పీజీ వరకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ఈ కుటుంబం పనిచేయడం, ఈ ఏడాది సైనిక్ స్కూల్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది" అని అభినందించారు.పెదనాన్న దగ్గుబాటి వెంకటేశ్వరరావు గారు అధికారంలో ఉన్నా లేకపోయినా నిరంతరం ప్రజల కోసం పనిచేయాలనే దృక్పథంతో ఈ సైనిక్ స్కూల్‌ను నెలకొల్పారు. గతంలో ఎంపీగా, మంత్రిగా, ఎమ్మెల్యేగా ప్రజలకు ఎనలేని సేవలందించారు. ఇప్పుడు మూడో తరం ప్రతినిధిగా హితేష్ కూడా తాత, తండ్రి ఆశయాలను ముందుకు తీసుకెళుతూ, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో పనిచేస్తుండటం ఆనందదాయకం. ఈ పవిత్ర కార్యక్రమానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుంది" అని మంత్రి హామీ ఇచ్చారు.

# ఇరాన్‌పై అమెరికా దాడులు: కుప్పకూలిన భారత స్టాక్ మార్కెట్లు.. చమురు ధరలు పైపైకి!

మధ్యప్రాచ్యంలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతలు భారత స్టాక్ మార్కెట్లను కుదిపేశాయి. ఇరాన్‌లోని మూడు కీలక అణు కేంద్రాలపై అమెరికా బాంబు దాడులు చేయడంతో సోమవారం ఉదయం ట్రేడింగ్ ప్రారంభంలోనే దేశీయ సూచీలు భారీ నష్టాల్లోకి జారుకున్నాయి. సెన్సెక్స్ సుమారు 500 పాయింట్ల నష్టంతో ప్రారంభమై, కొద్దిసేపటికే 800 పాయింట్లకు పైగా పతనమైంది. నిఫ్టీ కూడా దాదాపు 250 పాయింట్లు కోల్పోయింది. ఉదయం 9:45 గంటల సమయానికి సెన్సెక్స్ 81,560 పాయింట్ల వద్ద, నిఫ్టీ 24,859 పాయింట్ల వద్ద ట్రేడవుతున్నాయి.సెన్సెక్స్ ప్యాక్‌లో ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్, హిందుస్థాన్ యూనిలీవర్, టీసీఎస్ వంటి షేర్లు ప్రధానంగా నష్టపోగా.. భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, భారతి ఎయిర్‌టెల్ షేర్లు లాభపడిన వాటిలో ఉన్నాయి.ఈ ఘర్షణ ఇంధన మార్కెట్‌ను దెబ్బతీస్తుందనే ఆందోళనలతో ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లు పతనమయ్యాయి, దీని ప్రభావం భారత మార్కెట్లపైనా స్పష్టంగా కనిపించింది. జపాన్, హాంకాంగ్, సియోల్ సహా ఆసియా మార్కెట్లు ఎక్కువగా నష్టాల్లోనే కొనసాగుతుండగా, యూఎస్ ఫ్యూచర్స్ సుమారు 0.5 శాతం నష్టపోయాయి.మధ్యప్రాచ్య సంక్షోభం తీవ్రరూపం దాల్చడంతో ముడి చమురు ధరలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. జనవరి తర్వాత అత్యధిక స్థాయికి చేరుకుని 2 శాతం పెరిగాయి. ప్రపంచంలోని ఐదో వంతు ముడి చమురు రవాణా అయ్యే హార్ముజ్ జలసంధిని మూసివేయడంపై ఇరాన్ తీసుకునే నిర్ణయం కోసం అంతర్జాతీయ షిప్పింగ్ సంస్థలు ఆందోళనగా ఎదురుచూస్తున్నాయి. చమురు ధరల పెరుగుదల కరెన్సీ మార్కెట్లపైనా ప్రభావం చూపింది. అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 17 పైసలు క్షీణించి 86.72 వద్ద స్థిరపడింది.ఇరాన్ ప్రపంచంలో తొమ్మిదో అతిపెద్ద చమురు ఉత్పత్తిదారు అయినప్పటికీ, ఈ బాంబు దాడుల ప్రభావం మార్కెట్లపై పరిమితంగానే ఉండొచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. "ఒకవేళ హార్ముజ్ జలసంధిని మూసివేస్తే అది ఇరాన్, వారి మిత్రదేశమైన చైనాపైనే ఎక్కువ ప్రభావం చూపుతుంది. మార్కెట్ ఇప్పటికీ 'బై ఆన్ డిప్స్' (పడినప్పుడు కొనుగోలు చేయడం) వ్యూహానికే అనుకూలంగా ఉంది" అని జియోజిత్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్‌కు చెందిన డాక్టర్ వీకే విజయకుమార్ తెలిపారు.

# మోదీ భారతదేశ ఆస్తి.. ప్రధానిపై మరోమారు ప్రశంసలు కురిపించిన శశిథరూర్

ప్రధాని నరేంద్ర మోదీ శక్తి, చైతన్యం, నిమగ్నత ప్రపంచ వేదికపై భారత్‌కు ప్రధాన ఆస్తిగా నిలుస్తాయని, అయితే దీనికి మరింత దన్ను అవసరమని శశి థరూర్ తన వ్యాసంలో పేర్కొన్నారు. 'ఆపరేషన్ సింధూర్' పేరిట చేపట్టిన ఈ ప్రచార కార్యక్రమం, ప్రపంచ వేదికపై భారతదేశ ఐక్యతను చాటిచెప్పిందని ఆయన నొక్కి చెప్పారు. ఈ పర్యటన ద్వారా తాను ఎన్నో విషయాలు నేర్చుకున్నట్లు థరూర్ తెలిపారు.ఐక్యతలో ఉన్న శక్తి, స్పష్టమైన సంభాషణల ప్రభావం, సాఫ్ట్ పవర్ వ్యూహాత్మక ప్రాముఖ్యత, నిరంతరాయమైన ప్రజా దౌత్యం ఆవశ్యకత వంటి అంశాలు ప్రస్తుత సంక్లిష్ట అంతర్జాతీయ పరిస్థితులను ఎదుర్కోవడంలో భారత్‌కు మార్గనిర్దేశం చేస్తాయని తాను గ్రహించినట్లు ఆయన వివరించారు. ఈ ప్రచార యాత్ర ద్వారా అంతర్జాతీయ సమాజంతో భారతదేశ సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి అవకాశం కలిగిందని థరూర్ అభిప్రాయపడ్డారు.భారతదేశ భవిష్యత్ ప్రపంచ వ్యూహాన్ని నడిపించడంలో మూడు 'టి'లు – టెక్ (సాంకేతికత), ట్రేడ్ (వాణిజ్యం), ట్రెడిషన్ (సంప్రదాయం) కీలక పాత్ర పోషించాలని థరూర్ సూచించారు. మరింత న్యాయమైన, సురక్షితమైన, సంపన్నమైన ప్రపంచం కోసం భారత్ కృషి చేస్తున్న తరుణంలో ఈ మూడు అంశాలు మార్గదర్శకంగా నిలుస్తాయని ఆయన తన వ్యాసంలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒక ముఖ్య నేత, అధికార పార్టీకి చెందిన ప్రధానిని ఇలా బహిరంగంగా ప్రశంసించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# కేటీఆర్‌కు ఓటమి ఖాయం, హరీశ్ రావు తప్ప ఆ పార్టీలో ఎవరూ గెలవరు: ఎంపీ అరవింద్ జోస్యం

రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఓటమి తప్పదని, ఆ పార్టీ నుంచి మాజీ మంత్రి హరీశ్ రావు మినహా మరెవరూ గెలిచే అవకాశం లేదని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ అవినీతిలో పూర్తిగా కూరుకుపోయిందని ఆరోపించిన ఆయన, ఆ పార్టీ నాయకులను తక్షణమే అరెస్ట్ చేసి జైలుకు పంపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉదయం బెదిరించి, సాయంత్రం వారితోనే మిలాఖత్ అయితే కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు ఉండదని హెచ్చరించారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేకపోతే ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళతాయని ఆయన హితవు పలికారు.కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా త్వరలో నిజామాబాద్ జిల్లాలో పర్యటించనున్నారని ఆయన తెలిపారు. జూన్ 29వ తేదీన అమిత్ షా నిజామాబాద్‌కు విచ్చేసి, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని వెల్లడించారు. ఈ పర్యటనలో భాగంగా, రైతుల చిరకాల వాంఛ అయిన పసుపు బోర్డు కార్యాలయాన్ని అమిత్ షా ప్రారంభిస్తారని ఎంపీ అరవింద్ పేర్కొన్నారు. ఈ పరిణామం పసుపు రైతులకు ఒక నూతన శకాన్ని ఆరంభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.కేంద్ర మంత్రి అమిత్ షా తన పర్యటనలో భాగంగా, నిజామాబాద్‌లో పసుపు బోర్డు కార్యాలయ ప్రారంభోత్సవంతో పాటు, దివంగత కాంగ్రెస్ సీనియర్ నేత డి. శ్రీనివాస్ విగ్రహాన్ని కూడా ఆవిష్కరిస్తారని ఎంపీ అరవింద్ తెలిపారు. అనంతరం, స్థానిక పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో 'రైతు సమ్మేళనం' పేరుతో ఒక భారీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమ్మేళనంలో అమిత్ షా పాల్గొని రైతులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.

# పోచారం మున్సిపాలిటీలోకి హైడ్రా ఎంట్రీ

ప్రభుత్వ భూములతో పాటు ప్రైవేటు భూముల ఆక్రమణదారులపై ఉక్కుపాదం మోపుతున్న హైడ్రా తాజాగా పోచారం మున్సిపాలిటీలో కూల్చివేతలు చేపట్టింది. తప్పుడు పత్రాలతో భూమిని ఆక్రమించి ఏడు ఎకరాల చుట్టూ నిర్మించిన ప్రహరీని ఈరోజు ఉదయం కూల్చివేసింది. ప్లాట్ యజమానుల సంఘం ఫిర్యాదు చేయడంతో ఈ చర్యలు చేపట్టింది. ఇటీవల దివ్యానగర్ లో భారీ ప్రహరీని కూల్చివేసిన హైడ్రా అధికారులు ఈ రోజు ఏకశిలా నగర్ లో ఆక్రమణలను తొలగించారు.కొర్రెముల ఏకశిలా నగర్ లో సర్వే నెంబర్ 740, 741, 742 లలో 7.16 ఎకరాల భూమి తనదేనంటూ నూనె వెంకటనారాయణ అనే వ్యక్తి ప్రహరీ నిర్మించాడు. అయితే, తప్పుడు పత్రాలు సృష్టించి వ్యవసాయ భూములుగా రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయించారని ఏకశిల ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు ఆరోపిస్తున్నారు. రికార్డులు అన్నీ పరిశీలించాకే తాము ప్లాట్లు కొనుగోలు చేశామని చెప్పారు. తమకు న్యాయం చేయాలంటూ హైడ్రా కమిషనర్ ను ఆశ్రయించారు.దీంతో హైడ్రా బృందం ఏకశిల వెంచర్లో 7 ఎకరాల చుట్టూ నిర్మించిన ప్రహరీని కూల్చివేసింది. హైడ్రా చర్యలతో ఏకశిలా ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు సంతోషం వ్యక్తం చేయగా.. రికార్డులు పరిశీలించకుండానే అధికారులు తమ వ్యవసాయ భూమి చుట్టూ ఉన్న ప్రహరీ గోడను కూల్చివేశారని నూనె వెంకటనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు.

## ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు





సంస్థాన్ నారాయణపురం,జూన్23,(నిజం చెపుతాం): మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పాలనలో పేదింటి ప్రజల సొంతింటి నిర్మల కల సహకారమవుతుందని, రాష్ట్రంలో ఇల్లు లేని ప్రతి ఒక్క పెద్ద కుటుంబానికి పండ్లు మంజూరు అవుతాయని చెప్పారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గట్టుప్పల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రావుల రమేష్ రవి,నూర్ మొహమ్మద్,టేకుమట్ల నగేష్,రావుల పర్వతాలు,భీమనపల్లి లింగస్వామి,ఎస్.కె అబ్దుల్,ఎస్కే షరీఫ్,గ్రామ ప్రజలు,తదితరులు, పాల్గొన్నారు.

# మెట్ట సాగు పద్ధతిలో వరి పంటలు

డిండి జూన్ 23, నిజంచెపుతాం :డిండి మండలంపరిధిలోని ఖానాపూర్ గ్రామంలో మేరుగు నరసింహారెడ్డి అనే రైతు మెట్ట సాగు పద్ధతిలో వరి సాగుచేయడం జరుగుతుంది.ప్రీధి ఇంపాక్ట్ సర్వీసెస్ మండల ఫీల్డ్ ఆఫీసర్ సత్యనారాయణ ఈ మెట్ట వరి సాగుపై క్లుప్తంగా వివరించడం జరిగింది. మనకు వరి పంట పండించడం కొత్త ఏమి కాదు కానీ పండించే పద్ధతులు మాత్రం మారుతున్నాయి, నాటు వేసే పద్ధతిని మనము ఎప్పటినుంచో చేస్తున్నాము. కానీ ఈ మధ్యకాలంలో మనకు కూలీల ఖర్చులు విపరీతంగా పెరిగిపోతున్నాయి. అంతేకాకుండా కూలీల కొరత ఏర్పడుతుంది .ఇందుకోసం మనం ఇతర గ్రామాల నుండి కూలీలను తెప్పించుకోవలసిన పరిస్థితి వస్తుంది దీనివల్ల ఖర్చులు పెరిగిపోతున్నాయి అయినను సమయానికి నాట్లు వేసే పరిస్థితి లేదు రైతు నాటు అయ్యేంతవరకు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఈ సమస్య నుండి రైతులను బయటపడేయడానికి మన శాస్త్రవేత్తలు ఒక పరిష్కారాన్ని కనిపెట్టారు అదే మెట్ట పద్ధతిలో వరి పంట సాగు చేయడం ఈ పద్ధతులో చాలా లాభాలు ఉన్నాయి. ఈ పద్ధతి వానకాలం పంటకు అనుకూలం. ఈ పద్ధతిలో రైతులకు అనేక లాభాలు ఉన్నాయి. ఈ పద్ధతిలో పొలాన్ని బురద చేసి గొర్రు కొట్టనవసరం లేదు కేవలం 3 నుండి 4 సార్లు దుక్కి దున్నితే సరిపోతుంది .నారుమడిలో నారును పెంచనవసరం లేదు. నాటు వేయడానికి కూలీలు అవసరం లేదు. కేవలం ఒక గంటలోపే ఒక ఎకరం విత్తడం అయిపోతుంది. ఎకరానికి సన్న రకాలు అయితే 8 నుంచి 10 కిలోలు, దొడ్డు రకాలు అయితే 10 నుంచి 12 కిలోల విత్తనం సరిపోతుంది.నీరు కూడా ఎక్కువ అవసరం లేదు. 20 రోజుల వరకు అవసరాన్ని బట్టి నీరు పెట్టుకుంటే సరిపోతుంది. ఆ తర్వాత మామూలుగా నీరు పెట్టుకోవాలి. వరుసగా పద్ధతిలో ఉంటుంది కాబట్టి గాలి వెలుతురు బాగా తగులుతుంది. కాబట్టి చెడ పీడల బెడద ఎక్కువగా ఉండదు. ఒక ఎకరానికి సుమారుగా 8000 వరకు పెట్టుబడి ఖర్చులు మిగులుతాయి. దిగుబడి కూడా సాధారణ పద్ధతిలో మాదిరిగానే వస్తుంది. ఈ సాగులో కొన్ని సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది అవి ఏంటంటే ఇందులో కలుపు సమస్య వస్తుంది కానీ వీటి కోసం కలుపు మందులు అందుబాటులో ఉన్నాయి 1. విత్తనాలు వేసిన 48 గంటల లోపు 'పెండిమెథాలిన్' అనే కలుపు మందును పిచికారి చేసుకోవాలి. ఈ మందుతో కలుపు 90%



వరకు నివారించబడుతుంది. 2. విత్తనాలు వేసిన 20 నుండి 25 రోజుల వయస్సులో లేదా కలుపు 2 నుంచి 3 ఆకుల దశలో రెండవసారి 'నామిని గోల్డ్ం ఫైరోజో సల్ఫ్యూరాన్ ఇథైల్ లేదా నామిని గోల్డ్ం అస్సర్ట్ కలుపు మందులను పిచికారి చేయడం వల్ల కలుపు పూర్తిగా నివరించబడుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ ఓనర్ కం డ్రైవర్ రామకృష్ణ, రైతులు తదితరులు పాల్గొన్నారు..

## భైరాంనగరం పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షునిగా దొంతిరి సోమిరెడ్డి




ఆలేరు జూన్ 23 (నిజం చెపుతాం) భైరాం నగరం పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు.అధ్యక్షునిగా దొంతిరి సోమిరెడ్డి 13 వ సారి ఏకగ్రీవంగా ఎన్నిక కాగా,డైరెక్టర్లుగా దొంతిరి శంకర్ రెడ్డి,కోరిపల్లి మంజులను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో గొట్టం దయాకర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి మామిడాల అంజయ్య,బాల్ నరసయ్య,కలమ్మ,మహేందర్,వెంకటేష్,కిరణ్,పాల సంఘం కార్యదర్శి సామల శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ రాజకీయవేత్త

**- పూజారి కుమార స్వామి**

ఆలేరు జూన్ 23 (నిజం చెపుతాం)భారతీయ జన సంఘ్ స్థాపకుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ రాజకీయవేత్త అని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్ అని అన్నారు.డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి (బలిదాన్ దివాస్) సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని కొలనుపాక గ్రామంలో ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ కు చెందిన డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జమ్మూ కాశ్మీర్ కి స్వయం ప్రతిపత్తి కోసం తీసుకొచ్చిన 370 ఆర్టికల్ ను రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ మంత్రివర్గం నుండి ఆయన బయటికి వచ్చాడన్నారు.ఏక్ దేశ్ మే,దో నిషాన్,ధో ప్రధాన్,దో విధాన్,నహి చెలేగా అనే నినాదంతో 1952లో జన సంఘ్



పార్టీని స్థాపించిన వ్యక్తి శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని అన్నారు.1953 మే 11న 370 ఆర్టికల్ రద్దు చేయాలని జమ్ము కాశ్మీర్ కు నిరసన తెలుపడానికి వెళ్లిన ఆయనను పోలీసుల రెస్ట్ చేసి జైల్లో వేశారు.జూన్ 23న ఆయన జైల్లోనే అనుమానస్పదంగా మృతి చెందాడు.మృతికి గల కారణాలు ఇప్పటివరకు తెలియలేదని అన్నారు.బెంగాల్ యూనివర్సిటీలో వైస్ ఛాన్సలర్ గా బాధ్యతలు నిర్వర్తించారు.అఖండ భారత దేశమే ఆయన కల అని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.అనంతరం సోమేశ్వర ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బోగ శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శిలు అంకిరెడ్డి శ్రీనివాస్,శేషత్వం అమరేందర్,మండల ఉపాధ్యక్షుడు మాస పేట రాజు,మహిళ మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు కుమ్మరిండ్ల లక్ష్మి,బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి తెరల శంకర్,మండల కార్యదర్శి అంకం శ్రీనివాస్,సీనియర్ నాయకులు తెరాల నరసింహులు,బూత్ అధ్యక్షులు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షించండి- ప్లాస్టిక్ ను బ్యాన్ చేయండి

**- 21 రకాల క్యాన్సర్ వ్యాధులు అరికట్టండి**



చౌటుప్పల్,జూన్23 (నిజం చెపుతాం): చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో జ్యూట్ బ్యాగులు,జ్యూట్ జనపనార ఉత్పత్తుల ప్రదర్శన 21 రకాల క్యాన్సర్ వ్యాధులు అరికట్టాలని ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించి,దాని పర్యారం జూట్,పేపర్,క్లాత్ బ్యాగ్ లు వాడాలని పెరికె ఫౌండేషన్ ఛైర్మన్ పెరికె వరప్రసాదరావు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు.జ్యూట్ బాక్స్ డిస్ప్లే కార్యక్రమాన్ని పెరికె ఫౌండేషన్ ఛైర్మన్ పెరికే వరప్రసాదరావు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఇటీవల ఎస్ బి ఐ వారు జ్యూట్ బాక్స్ నేర్పించిన మహిళలకు పర్యావరణ పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో బోయ రమేష్,బోయ ప్రవీణ్,మనీ ఎంటర్ప్రైజెస్ ఎండి శైలజ,శోభ,సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ కేంద్రమైన ఆలేరులో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపట్టాలి

**- ఎంఏ ఇగ్బాల్ సిపిఎం జిల్లా నాయకులు**

ఆలేరు జూన్ 23 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో పట్టణ కమిటీ సమావేశము సీనియర్ నాయకులు వడ్డేమాన్ బాలరాజు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఇక్బాల్ మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన ఆలేరు ప్రాంతంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపట్టాలని నియోజకవర్గ కేంద్రంలో ఇలాంటి స్కూల్ ఉండడం వలన విద్యార్థులు అందరికీ విద్యా వ్యవస్థకు సైతం ఉపయోగకరంగా ఉంటుందని అలా కాకుండా ఇతర ప్రాంతాల్లో నిర్మించడం వలన విద్యార్థులకు రవాణా అసౌకర్యం కలుగుతుందని ఆయన అన్నారుఆలేరు పేరుకు నియోజకవర్గ కేంద్రం అయినప్పటికీ ఇది కేవలం నామమాత్రంగా మిగిలిపోయిందని ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించిన ప్రజాప్రతినిధులు అందరూ ఆలేరు ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేసి ఈ




ప్రాంతని కి రావాల్సిన ప్రభుత్వ కార్యాలయాలు ఇతర సౌకర్యాలను ఇతర మండలాలకు తరలించుకుపోవడం వలన ప్రజలకు అసౌకర్యం కలగడంతో పాటు ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోవడం లేదని అన్నారు.నియోజకవర్గ కేంద్రంలో అనేక వసతులు ఉన్నప్పటికీ గత ఎమ్మెల్యే మెడికల్ కాలేజ్ ను గుట్ట ప్రాంతానికి తరలించుకుపోవడం ఈ ప్రాంత ప్రజలకు అన్యాయం చేయడం కాకుండా మెడికల్ కాలేజ్ యొక్క సేవలను కూడా విస్తృతం చేసే పరిస్థితి లేకుండా పోయిందని,జాతీయ రహదారికి రైల్వే లైన్ కు దగ్గరగా ఉండవలసినటువంటి ఉన్నతమైనటువంటి విద్యాసంస్థలు నాయకుల స్వార్థ ప్రయోజనాల కోసం తమకు అనుకూలమైన స్థలాల్లో తమకు భూములు ఉన్న ప్రాంతంలో ఏర్పాటు చేసుకొని తగాదాలు పడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు.ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వెంటనే కల్పించుకొని ఆలేరు ప్రాంతానికి మంజూరు అయినటువంటి ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణాన్ని ఆలేరు పట్టణము లేక పరిసర ప్రాంతంలో నిర్మాణం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు మొరిగాడి రమేష్,బొప్పిడి యాదగిరి,కాసుల నరేష్,రాజేష్,మాదాని నవీన్,ఘనగాని మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



వలిగొండ జూన్ 23 (నిజం చెపుతాం) మండల పరిధిలోని వెలువర్తి గ్రామానికి చెందిన ఎడవల్లి కిష్టయ్య చాలా రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించారు. సమాచారం తెలిసిన వెంటనే మృతుని దశదినకర్మ సందర్భంగా సోమవారం కుటుంబ సభ్యులకి ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి, నానమాల ఉప్పలయ్య , చెవ్వ వెంకటేశం, బూడిది పాపయ్య, కూచిమల్ల నాగేష్, మల్లం నరేష్, నాగేల్లి యాదయ్య, బూడిద నరసింహ, బూడిద సుఖేందర్, ఎడవల్లి నరేష్, ఎడవల్లి రమేష్, ఏజేఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఎండిఏ నిధులతో మంజూరైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన






**- భువనగిరి మున్సిపాలిటీకి 13 కోట్ల 60 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు**

**- భువనగిరి మండల పరిధిలోని గ్రామాలకు 9 కోట్ల 50 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు**

**- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:23(నిజం చెపుతాం)భువనగిరి జిల్లా కేంద్రంలో గంజ్ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...భువనగిరి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నానని,పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని పట్టణ కేంద్రంలో, మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మంజూరైన హెచ్ఎండిఏ నిధులతో పలు పనులకు శంకుస్థాపన చేసారు.గత పది ఎండ్లలో హెచ్ఎండిఏ నిధులు 75 కోట్ల రూపాయలు వస్తే ఒక్క సంవత్సరంలో 56 కోట్ల రూపాయలు తీసుకొచ్చామని,గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని,పది సంవత్సరాలలో ఏ పేద వాడికి ఒక్క ఇల్లు కూడా ఇయ్యలేదని,ప్రజా ప్రభుత్వంలో ప్రతీ నియోజకవర్గంలోని పేద వారికి 3500 ఇండ్లు ఇచ్చిందని, దేశంలో ఎక్కడలేని విధంగా పేదలకు దొడ్డు బియ్యం బదులు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, భువనగిరికి మహర్దశ పట్టిందని నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పనులు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంధాలయం చైర్మన్ అవైస్ చిస్తీ,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రేఖ,మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,బర్రె జహంగీర్,తంగళ్ళపల్లి రవికుమార్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్స్,ప్రభుత్వ అధికారులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం అందజేత

**- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి**

మోటకొండూరు: జూన్ 23(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో ఇటీవల మరణించిన గూడేటి ఎల్లమ్మ గారి కుటుంబనికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి ఆర్థిక సహకారంతో 50 కేజీల బియ్యాన్ని సోమవారం రోజు కొండాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కొప్పుల ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గూడేటి ఎల్లమ్మ కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాడ శశిధర్ రెడ్డి,పంజల పెంటయ్య గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మల



సత్తిరెడ్డి,గూడేటి భిక్షపతి,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మోటకొండూరు గ్రామానికి కనీసం 200 ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయాలి

మోటకొండూరు: జూన్ 23(నిజం చెపుతాం) మోటకొండూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎగ్గిడి కృష్ణ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్లు మండల కేంద్రంలో పెద్ద గ్రామ పంచాయతీ అయినా మోటకొండూరు పట్టణానికి 23 ఇండ్లును మాత్రమే ఇవ్వడం చాలా బాధాకరమని మోటకొండూరు పట్టణానికి కనీసం 200 ఇండ్లును అయిన మంజూరు చేయాలని ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ నాయకులకే కాదు అర్హులైన నిరుపేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మోటకొండూర్ బిఆర్ఎస్ పార్టీ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ భూమండ్ల యాదయ్య మాజీ కోఆప్షన్ ఎండి.బురాన్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనంతుల జంగారెడ్డి,ఆలేరు నియోజకవర్గ యువజన విభాగ



నాయకులు జీవిలీకపల్లి వెంకటేష్, నల్ల జాంగిర్ బిఆర్ఎస్ మండల నాయకులు బులగాని లక్ష్మీనారాయణ బాల్ద లింగం,రేగు నాగులు,దడిగా మధు,పల్లపు మధు,బోట్ల ప్రశాంత్,వంగపల్లి సురేష్,బోట్ల నరేష్,నాంపల్లి భాను తదితరులు పాల్గొన్నారు..

# స్వామివారి సేవలో సమాచారా హక్కు కమిషనర్ అయోధ్య రెడ్డి..

యాదగిరిగుట్ట, జూన్23(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి సోమవారం కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. అర్చకులు,అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ప్రధాన ఆలయంలో స్వామి అమ్మవార్లను దర్శిచుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు వేదాశీర్వచనం అందించగా, ఏఈవో రమేష్ బాబు స్వామి వారి ఫోటో,లడ్డు ప్రసాదం అందజేశారు.



# మిషన్ పరివర్తన కార్యక్రమం నిర్వహించిన సీఐ రాజశేఖర్

నకిరేకల్ జూన్ 22( నిజం చెపుతాం ) నకిరేకల్ పట్టణంలోని శాస్త్ర స్కూల్ లో ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు మిషన్ పరివర్తన లో భాగంగా స్కూల్ పిల్లలతో మొక్కలు నాటించడం జరిగింది ఈ కార్యక్రమంలో సీఐ రాజశేఖర్ మాట్లాడుతూ మొక్కలు వాటి ఆవశ్యకతను గురించి అలాగే సమాజంలో సోషల్ మీడియా ప్రభావం విద్యార్థులపై ఎంత మేరకు పడుతుంది దాని వలన ఉన్న లాభ నష్టాలను విద్యార్థులకు వివరించారు ఇట్టి కార్యక్రమంలో స్టేషన్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ ఎస్సై లచ్చిరెడ్డి సిబ్బంది పాఠశాల ప్రిన్సిపల్ సరితా రెడ్డి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు లు తదితరులు పాల్గొన్నారు



# నిరుపేదలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ నిర్వహించిన మేకల ప్రమోద్ రెడ్డి

మునుగోడు జూన్ 23 (నిజం న్యూస్): మునుగోడు మండలం వెలగలగూడెం గ్రామం లో సోమవారం ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన లబ్ధిదారులకు సంబంధించిన ఇళ్ల భూమిపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి హాజరై, భూమిపూజ చేసి ఆయన మాట్లాడుతూ %-% "తెలంగాణని పది సంవత్సరాలు పాలించిన కేసీఆర్ ఏ ఒక్క పేదవాడికైనా ఇల్లు ఇవ్వలేకపోయాడు అని,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం పని చేస్తూ ఇంకా రెండు సంవత్సరాలు పూర్తికాకముందే నియోజకవర్గానికి 3500 ఇళ్లను మంజూరు చేసింది అని ఈ పథకం ద్వారా ప్రతి లబ్ధిదారునికి రూ.5 లక్షల సాయం విడతల వారీగా ప్రభుత్వం అందించనుంది అని ఇది నిజమైన



ప్రజాపాలనకి నిదర్శనం." అని అన్నారు.ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను గ్రామ కార్యకర్తలకు గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో వెలగలగూడెం గ్రామ కాంగ్రెస్ నాయకులు తీర్పారి ఆంజనేయులు, తీర్పారి నర్సింహ మరియు తీర్పారి నాగరాజు పాల్గొన్నారు...

# సాధువెల్లి లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ

యాదగిరిగుట్ట, జూన్23(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట మండలం సాధువెల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సోమవారం పంచాయతీ కార్యదర్శి వి. భాను ఆధ్వర్యంలో ఇంటి నిర్మాణాలకు ముగ్గు పోసి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా తాజా మాజీ ఎంపీటీసీ రామ్ రెడ్డి మాట్లాడుతూ.. ఇండ్లు కట్టుకోలేని స్తోమతలేని గ్రామీణ పేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న బృహత్ పథకం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం అని చెప్పారు. లబ్ధిదారులు మాట్లాడుతూ. తమ శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసిస్తున్నామని తమకు నూతన ఇండ్లు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పులుగం రవి, సీనియర్ నాయకుడు సుంకె ప్రసాద్, పాండు గౌడ్, బింగి శివ,



కొంగరి నరహరి,గుజ్జుక రవి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గంగోరి గూడెంలో ఇంద్రమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేసిన డిసిసిబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి

మునుగోడు జూన్ 23 నిజం న్యూస్): మునుగోడు మండలం గంగోరి గూడెంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మంజూరైన లబ్ధిదారులకు సంబంధించిన అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి ఇళ్లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ డొటి నారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, ఎంపీడీఓ విజయభాస్కర్, పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు, గోపగాని పాపయ్య, గోపగాని మహేష్ తదితరులు పాల్గొన్నారు...



# సిల్క్ నగర్ లో ఆపరేషన్ కగార్ వ్యతిరేక సదస్సు పోస్టర్ ల ఆవిష్కరణ

**- సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ**

ఆలేరు జూన్ 23 (నిజం చెపుతాం)కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం సాగిస్తున్న నరమేదాన్ని (ఆపరేషన్ కగార్) నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జూన్ 25న వరంగల్ అబ్బాస్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నదని ఈ సదస్సు లో అన్ని వర్గాల ప్రజలు,మేధావులు,ప్రగతిశీల,ప్రజాస్వామ్య వాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ సిల్క్ నగర్ (ఆలేరు)లో గోడ ప్రతులను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్,ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య,అరుణోదయ జిల్లా నాయకులు ఇక్కిరి శ్రీనివాస్,ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా నాయకులు మామిడాల బాల మల్లేష్,చేనేత కార్మిక సంఘం (ఐ ఎఫ్ టి యు)



జిల్లా నాయకులు చింతకింది సత్యనారాయణ,చింతకింది సిద్దులు,చింతకింది గణేష్,చింతకింది కృష్ణహరి,బేతి రవి,బేతి చందు,రచ్చ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ

డిండి జూన్ 23, నిజంచెపుతాం: డిండి మండల పరిధిలో ఎర్రారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొడ్డుపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చుటకై ఇందిరమ్మ ఇండ్ల పథకం కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం ఆరు నెలలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు సన్న బియ్యం మరియు ఇందిరమ్మ ఇండ్లు ఉచిత బస్సు ప్రయాణం 10 లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ 200 యూనిట్ల ఉచిత కరెంటు 500 కే గ్యాస్ సిలిండర్ రైతు భరోసా రైతు రుణమాఫీ రైతు పండించిన పంటలకు మద్దతు ధర 500 బోనస్ గత ప్రభుత్వం కొనసాగించిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను ఇస్తున్న ప్రభుత్వం ప్రజల కలలు నెరవేర్చే ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో చీమర్ల చిన్న ఇద్దయ్య షకీల్ బాబా అక్రమ్ రషీద్



పంచాయతీ కార్యదర్శి హరి గోరటి సాయికుమార్ అరవిందు సాయిలు జాంగిర్ బాబా సలాం మల్లయ్య నసీం జానీ జంగయ్య ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# యాదవులకు మంత్రి పదవి ఇవ్వండి

**- జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షులు చిలకల శ్రీనివాస్ యాదవ్**




చౌటుప్పల్,జూన్2 (నిజం చెపుతాం): తెలంగాణ రాష్ట్రంలో40 లక్షల మంది ఉన్న యాదవ కురుమలకు మంత్రి పదవి ఇవ్వాలని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ ఉపాధ్యక్షులు చిలకల శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు.సోమవారం జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు మేకల రాములు యాదవ్ పిలుపుమేరకు గొల్ల కురుమలకు మంత్రి పదవితో పాటు 3 ఎమ్మెల్సీలు 6 కార్పొరేషన్ పదవులు కేటాయించాలని,పీసీసీలో సముచితస్థానం కల్పించాలని తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయమైన గాంధీభవన్ ముందు శాంతియుతంగా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘం జాతీయ ఉపాధ్యక్షులు చిలకల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. యాదవ గొల్ల కురుమలకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని, నామినేటెడ్ పదవులలో గొల్ల కురుమలకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. గొర్రెలు,మేకలకు వైద్య సదుపాయం, బీమా సదుపాయం కల్పించాలని కోరారు.తమ సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇచ్చేంతవరకు ఈ పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.నా యొక్క పిలుపుమేరకు చౌటుప్పల్ మండల వ్యాప్తంగా ఉన్నటువంటి యాదవ కుల బాంధవులు ఈ నిరసన కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారుఅనంతరం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ గౌడ్ కు వినతి పత్రం అందజేశారు.ఈ నిరసన కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ మరియు మండలం నుండి వెళ్లిన యాదవులు,యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మార్గం నరసింహ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మార్గం వెంకటేష్,జిల్లా ఉపాధ్యక్షులు ఎరసాని సతీష్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు గజ్జి పాండు యాదవ్, ఎర్రగోని మల్లేష్ యాదవ్,జాల అంజయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# కవిత మృతి దేహానికి పలువురు నాయకుల సంతాపం

**- ఏఐసీసీ సభ్యులు.రా%శీ%రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి**

తుంగతుర్తి జూన్ 23 నిజం చెపుతాంతుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ టౌన్ ఉపాధ్యక్షులువీరబోయిన లింగమల్లు ఆయన సతీమణి కవిత.శనివారంనాడు నూతనకల్ మండలం మాచినపల్లి గ్రామంలోదిన కార్యక్రమానికి.వెళ్లి తుంగతుర్తికి తిరిగి వస్తుండగామద్దిరాల మండలం.రెడ్డిగూడెం గ్రామసమీపంలోజాతీయ రహదారిపైరెండు బైకులు ఢీకొని ఇరువురికిగాయాలు.వీరబోయిన కవిత తల భాగంపైతీవ్ర గాయాలు కావడంతోఆమెని వెంటనే తుంగతుర్తి ఏరియా ఆసుపత్రికితరలించగా వైద్యులు వెంటనేఆమెకు చికిత్సచేస్సిర్యాపేట జిల్లా జనరల్ ఆస్పత్రికి తరలించినారుఆమెకు చికిత్స చేసినప్పటికీ ఆమె ఆరోగ్యం క్షీణించడంతోవారి కుటుంబ సభ్యులు.ఆమెననిహాయత్ నగర్ ప్రవేట్ ఆసుపత్రికి తరలించిఆమె తల భాగానికితీవ్ర గాయాలు కావడంతోప్రైవేటు వైద్యులు ఆపరేషన్ చేసిన కూడా ఫలితం లేకపోవడంతోనిన్న ఆదివారం సాయంత్రం ఆమెమరణించడం జరిగిందిఈరోజు సోమవారం నాడు ఉదయం 8నిమిది గంటలకుకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులుఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు .వీరబోయిన కవిత మృతి



దేహానికిపూలమాలవేసిఘనంగా నివాళి అర్పించినారు. వారి కుటుంబ సభ్యులకు పలువురు ప్రగాఢసానుభూతి తెలియపరిచారు.ఈ కార్యక్రమంలోతుంగతుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుపెండెం రామ్మూర్తి.ఉప్పుల రాంబాబు.దేవాలయ కమిటీ చైర్మన్. సంజీవ.పెద్ద బోయిన అజయ్.అక్కినపల్లి రాములు.కొండరాజువీరబోయిన గంగరాజు మాచర్ల అనిల్.ముత్యాల వెంకన్నడైరెక్టర్ రంగన్న.అక్కినపల్లి నరేష్ ఎండి అబ్దుల్.

# పులగంబండతండాలో మాధకద్రవ్యాల నివారణ దినోత్సవం

**- స్కూల్ అంగన్వాడి కేంద్రంలో మొక్కలు నాటుతున్న ఉపాధ్యాయులు.**

నేరేడుచర్ల, జూన్ 23( నిజం చెపుతాం న్యూస్ ):నేరేడుచర్ల మండలం పులగంబండ తండా ప్రాథమిక పాఠశాలలో సోమవారం మాదకద్రవ్యాల నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రం ఆద్వర్యంలో మొక్కలు నాటి సేవ్ నోటు డ్రగ్ టాగును జత చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్, ఉపాధ్యాయుడు వరప్రసాద్, అంగన్వాడీ టీచర్ సైదమ్మ,,గ్రామ పంచాయితీకార్యదర్శి అరుణ శ్రీ అంగన్వాడి ఆయా బాల బాలికలు తదితరులు



పాల్గొన్నారు.

# నేరేడుచర్లను నియోజకవర్గం ఏర్పాటు చేయాలి

**- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయ నాయుడు.**

నేరేడుచర్ల, జూన్ 23 (నిజం చెపుతాం న్యూస్):కేంద్ర ప్రభుత్వం అసెంబ్లీ, పార్లమెంటు స్థానాలను పెంచే విధంగా అడుగులు వేస్తున్నందున అన్నీ అర్హతలు ఉన్న నేరేడుచర్లను నియోజకవర్గం ఏర్పాటు చేయాలని సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు డి. ధనుంజయనాయుడు కోరారు. సోమవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత సూర్యాపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించారని అదే విధంగా నేరేడుచర్లను నియోజకవర్గంగా ప్రకటించాలని కోరారు. ఇప్పటి వరకు మిర్యాలగూడ, హుజూర్నగర్ కు చెందిన వారే శాసనసభ్యులుగా ఉన్నారని, నేరేడుచర్లను నియోకవర్గంగా ఏర్పాటు చేసే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవతీసుకోని



నేరేడుచర్లను నియోజకవర్గంగా ప్రకటించే విధంగా చూడాలని కోరారు. సమావేశంలో మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మి, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికే భరత్, మహిళా సమాఖ్య నాయకురాలు దివ్య తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో మురుగు కాల్వలను శుభ్రం చేస్తున్న పారిశుధ్య కార్మికులు...

**- వందరోజుల ప్రణాళిక కార్యక్రమం ఏడో వార్డు రామాపురంలో.**

**- కమిషనర్ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు**

నేరేడుచ్ల, జూన్ 23(నిజం చెపుతాం న్యూస్) : 100 రోజుల ప్రణాలికలో భాగంగా నేరేడుచర్ల మున్సిపాలిటీలోని 7వ వార్డులో సోమవారం మురుగు కాల్వలలో పూడిక తీసి, వీధులను పరిశుభ్రం చేశారు.వార్డులో తడిచెత్త- పొడి చెత్త వేరు చేయు విదానం, ఎరువు తయారీపై, డెంగ్యూ, మలేరియాపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఫ్రైడేని డ్రైడే గా పాటించాలని సూచించారు.అనంతరం మంచినీటి ట్యాంక్ ల నుంచి సరఫరా అయ్యే నీటిని క్లోరిన్ టెస్టులు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ అశోక్ రెడ్డి, కార్యలయ



అధికారులు, వార్డు అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతు పంట పెట్టుబడి సహాయానికి బాసటగా రైతు భరోసా పథకం...

శనివారం నాటికీ 246.86 కోట్ల నిధులు రైతుల ఖాతాల్లో జమ.జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 23 (నిజం చెపుతాం) వర్షాకాలం సీజన్ ను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద రైతులకు నిధులు అందజేస్తోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శనివారం నాటికి నిర్మల్ జిల్లాలో మొత్తం అక్షరాల 246 కోట్ల 86 లక్షల 8 వందల 90 రూపాయల (246,86,00,890) రైతు భరోసా నిధులు విజయవంతంగా మంజూరు అయ్యాయని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు రైతుల ఖాతాల్లో జమ అయ్యాయన్నారు. జిల్లాలో ఉన్న మొత్తం 1,86,400 మంది రైతుల్లో 1,82,896 మంది ఖాతాల్లోకి డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ ( డి బి టి) ద్వారా నిధులు చేరాయని వివరించారు. మిగిలిన రైతులకు త్వరలోనే నిధులు జమ కానున్నట్లు తెలిపారు. రైతులకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు, వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం ఈ పథకం లక్ష్యమని పేర్కొన్నారు. పెట్టుబడి భారం



తగ్గడం వల్ల సాగు పనులను ముందుగానే ప్రారంభించేందుకు రైతులు సన్నద్ధమవుతున్నారని చెప్పారు. చివరి గుంట భూమి వరకు రైతులకు రైతు భరోసా అందించడమే ప్రభుత్వ ధ్యేయం అని కలెక్టర్ స్పష్టంచేశారు. పంట పనుల ప్రారంభానికి ముందే నిధులు జమ కావడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు.

# జన సంఘ్ వ్యవస్థాపకులు శ్రీ శ్యాం ప్రకాష్ ముఖర్జీ వర్ధంతి

నేరేడుచర్ల,జూన్ 23 (నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్లబీజేపీ పట్టణ కార్యాలయంలో సోమవారం బిజెపి పార్టీఉపాధ్యక్షులు జూలూరి అశోక్, ఎడ్ల.నాగమణి ఆధ్వర్యంలో జనసంఘ్ వ్యవస్థాపకులు శ్రీ శ్యాం ప్రకాష్ ముఖర్జి వర్ధంతి సందర్బంగా బలిదాన్ దివస్ కార్యక్రమం వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగా రాష్ట్ర బిజెపి పార్టీ నాయకులు బాల వెంకటేశ్వర్లు మాట్లాడుతు శ్యాం ప్రకాష్ ముఖర్జి అఖండ భరత్ కోసం కృషి చేశారని ఒక దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు చట్టాలు, రెండు జాతీయ జండాలు ఉండరాదని కాశ్మీర్ విషయంలో ఆర్టికల్ 370 ని రద్దు చేసి పూర్తిగా భారత దేశంలో విలీనం చేయాలని పోరాడి ప్రాణ త్యాగం చేశారని వారి త్యాగ ఫలితంగా ప్రధాని మోడీ ఆర్టికల్ 370 ని రద్దు చేసి కశ్మీర్ అభివృద్ధి కి అడ్డంకులు తొలగించరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి పార్టీ కార్యవర్గ



సభ్యులు సంకలమద్ది. సత్యనారాయణ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శులు ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, కాలం. నాగయ్య,, పార్టీ నాయకులు యడవెల్లి సైదిరెడ్డి,సతీష్,సైదులు, నెమ్మాజు శ్రీరాములు,తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలకు... బీజేపీ భరోసా...

**- బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 23(నిజం చెప్పుతాం)ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన బీజేపీ భరోసా కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడుతుందని,రాష్ట్రంలో రానున్నది బీజేపీ ప్రభుత్వమే అని అన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**- అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 23 (నిజం చెప్పుతాం)ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. అలాగే వానకాలం నేపథ్యంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో శానిటేషన్ చర్యల అమలులో ఎటువంటి నిర్లక్ష్యం జరగకూడదన్నారు. వనమహోత్సవంలో భాగంగా శాఖల వారీగా లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని, అందుకు అవసరమైన ఏర్పాట్లను పూర్తీ చేయాలనీ సూచించారు. జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను అర్హులని లబ్దిదారులకు అందేలా



సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలం నేపథ్యంలో డయేరియా కేసులు పెరిగే అవకాశం ఉంది

**- అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 23 (నిజం చెపుతాం)వర్షాకాలం నేపథ్యంలో డయేరియా కేసులు పెరిగే అవకాశం ఉన్నందున, ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అతిసార వ్యాధి నిరోధక అవగాహనా కార్యక్రమంపై ఆయన అధికారులతో చర్చించారు.ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వర్షాకాలం నేపథ్యంలో జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆహార, నీరు, పారిశుధ్య విషయాల్లో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని, పట్టాన, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఈనెల 16వ తేదీ నుంచి జూలై 31 వరకు ఇంటెన్సిఫైడ్ డయేరియల్ కంట్రోల్ ఫోర్ట్నైట్ (ఐడీసీఎఫ్) కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని సూచించించారు. 5 ఏళ్ల లోపు చిన్నారుల్లో నీళ్ల విరేచనాల నివారణ లక్ష్యంగా 45 రోజులపాటు అవగాహనా కార్యక్రమాలు కొనసాగుతాయని ఆయన తెలిపారు. జిల్లాలో 1,88,929 కుటుంబాలలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సర్వేలో నిర్వహించి 73,715 మంది చిన్నారులను గుర్తించడం జరిగిందని తెలిపారు. ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ



ఇంటింటికీ ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని సూచించారు. అంగన్వాడీలు, పాఠశాలలు, వసతి గృహాలలో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వర్షాకాలంలో డయేరియా ప్రభావం అధికంగా ఉండే కారణంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలను పంపిణి చేయాలనీ ఆదేశించారు. ఇటుక బట్టీలు, గిరిజన తండాలు, సంచార జాతుల నివాస ప్రాంతాల్లో మొబైల్ వాహనాల ద్వారా వైద్యసేవలు అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ %ళి%రెవెన్యూ%రి% కిషోర్ కుమార్, డీఎంహెచ్ఓ డా.రాజేందర్, ఆర్డీఓ రత్నకల్యాణి, ఐసీడీఎస్, పంచాయతీరాజ్, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వదేశానికి తిరిగి వచ్చిన మరో ముగ్గురు !!

జన్నారం , జూన్ 23 , (నిజం చెపుతాం న్యూస్) మలేషియా జైల్లో మగ్గిన ఆరుగురిలో గత నెల ముగ్గురు తిరిగిరాగా ఈ రోజు మరో ముగ్గురు కడెం మండలం లింగాపూర్కు చెందిన రాచకొండ నరేష్.గుండా శ్రీనివాస్. దస్తురాబాద్ మున్యాల్ కు చెందిన యమునూరి రవీందర్ లు మలేషియా జైలు జీవితం నుంచి విముక్తి పొంది ఈరోజు ఉదయం స్వదేశానికి చేరుకున్నారు.వీరి విడుదల కోసం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కే. తారకరామారావు మరియు బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ నిరంతర ప్రయత్నాల ఫలితంగా మరో ముగ్గురు బాధితులు కూడా స్వదేశానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా







వారు మాట్లాడుతూ దేశం కానీ దేశంలో జైల్లో మగ్గుతున్న మేము మా జీవితం మలేషియా జైల్లోనే అంతం అనుకునే తరుణంలో మా ఆవేదన గుర్తించి తిరిగి స్వదేశానికి రప్పించిన కేటీఆర్ మరియు జాన్సన్ నాయక్ కు ధన్యవాదాలు తెలిపారు. మలేషియా జైల్లో మగ్గుతున్న మమ్మల్ని గుర్తించి మాకోసం మలేషియా వచ్చి అక్కడి న్యాయవాదులను నియమించి మా విడుదల కొరకు తీవ్రంగా శ్రమించిన భూక్యా జాన్సన్ నాయక్ కు జీవితాంతం రుణపడి ఉంటామని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ బలిదానదివస్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జూన్ 23 (నిజం చెపుతాం)బిజెపి చిలుకానగర్ డివిజన్ అధ్యక్షులు డప్పు దత్తసాయి ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి కార్యక్రమం చిల్కానగర్ చౌరస్తాలో నిర్వహించి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మాజీ డివిజన్ అధ్యక్షులు గోనె శ్రీకాంత్ మాట్లాడుతూ దేశ సమైక్యత యజ్ఞంలో సమిధ డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ అని దేశంకోసం ప్రాణాలర్పించిన గొప్ప మహనీయుడు దేశంలో జాతీయ భావాలు కలిగిన హిందుత్వవాద రాజకీయ పార్టీని స్థాపించిన వ్యక్తి జనసంఘ్ వ్యవస్థాపకులు దేశంలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయ శక్తిగా తయారు చేయాలనే లక్ష్యంతో పనిచేస్తూ వారు జనసంఘ్ ను స్థాపించారు. తర్వాత జనసంఘ్ రూపతరం చెంది భారతీయ జనతా పార్టీ గా ఆవరించిది. కాశ్మీర్లో 370 ఆర్టికల్ రద్దు చేయాలని ఏక్ దేశమే దో ప్రధాన్, దో నిషాన్, దో విధన్ నహీ ఛలేగా.. నహీ ఛలేగా... అంటూ ఉద్యమం చేశారు. ఒకే దేశంలో ఇద్దరు ప్రధానులు ఉండకూడదని చలో కాశ్మీర్ పేరిట ఉద్యమం నిర్వహించి కాశ్మీర్ లో జాతీయ పతాకాన్ని ఏగురవేసే క్రమంలో వారు బలిదానం కావడం జరిగింది. దేశంకోసం ప్రాణాలర్పించిన నిజమైన దేశభక్తుడికి నివాళులర్పిద్దాం వారిని మనమందరం స్మరించుకుంటూ వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రాయల సతీష్, తన్నీరు కొండల్ రావు, పిట్ల శ్రీనివాస్, సీకూరి కృష్ణ ముదిరాజ్, పోలోజు శ్రీనివాస్ చారి, పెరుమాళ్ శివ కుమార్, నాంపల్లి అశోక్ ప్రజాపతి, పోనబోయిన సుధాకర్, సుమన్ నాయక్, తమ్మల సాయి కుమార్, సాహు, కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగకు నిధులు పెంచండి

## - మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వినతి పత్రం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూన్ 23 (నిజ%శీ% చెపుతాం)ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని దేవాలయాల్లో ప్రతి ఏటా బోనాల పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం గుడి లకు మంజూరు చేసే అమౌంట్ నీ పెంచాలని కోరుతూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మినిస్టర్ క్వార్టర్స్ లో రవాణా బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ తప్పకుండా పెంచుతాం అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ నేమురి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# భారతీయ జనతా పార్టీ చిల్కానగర్ డివిజన్ శాఖ నూతన కమిటీ ఎన్నిక



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూన్ 23 (నిజం చెపుతాం)బిజెపి ఉప్పల్ నియోజకవర్గం చిల్కానగర్ డివిజన్ బిజెపి నూతన కార్యవర్గం ఎన్నిక ఆదివారం సాయంత్రం డివిజన్ అధ్యక్షులు డప్పు దత్తసాయి ఆధ్వర్యంలో డివిజన్ సమావేశం ఏర్పాటు చేసి నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మాజీ డివిజన్ అధ్యక్షులు కాంటెస్టడ్ కార్పొరేటర్ గోనె శ్రీకాంత్ వ్మెద్యుల వీరారెడ్డి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ నూతనంగా భాధ్యతలు తీసుకుంటున్న వారు పార్టీ సిద్ధాంతం, ఆదర్శాలకు అంకితమై నీతి, నిజాయితీతో క్రమశిక్షణతో పనిచేయాలని రాష్ట్ర, జిల్లా పార్టీ ఇచ్చే కార్యక్రమాలను తూచ తప్పకుండా నిర్వహించాలని సహచర కార్యకర్తలను కలుపుకుని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడాలని పార్టీ పటిష్టతకు కృషి చేయాలని సూచించారు. డివిజన్ అధ్యక్షులు డప్పు దత్తసాయి మాట్లాడుతూ అన్ని విధాలుగా ఆలోచించి అని వర్గాల వారికి అవకాశం ఉండేవిధంగా డివిజన్ పరిధిలోని కాలనీల నుంచి ప్రాతినిధ్యం ఇవ్వాలని కమిటీ ఎన్నికను అన్ని కోణాలలో చూసుకోని మొదటగా నూతన కార్యవర్గంలో కొంతమంది నాయకులకు అవకాశం కల్పించడం జరిగింది. ఇంకా డివిజన్ పరిధిలో పలు భాధ్యతలు ఉన్నాయి. పార్టీ కోసం కష్టపడి పని చేసినవారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని డివిజన్ అధ్యక్షులు డప్పు దత్తసాయి అన్నారు. నూతన కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శిలుగా తన్నీరు కొండల్ రావు, పెరుమాళ్ శివ కుమార్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పిట్ల శ్రీనివాస్ ముదిరాజ్, పారుపాటి రాంరెడ్డి, బోధనం అశ్వన్ కుమార్, దొంతి ప్రభావతి ఎన్నికయ్యారు. సెక్రటరీలుగా మడిపడిగే శ్రీనివాస్, పోలోజు శ్రీనివాస్ చారి, గంజి శ్రీకాంత్, బి. శ్రీరాములు యాదవ్, సింగం కవిత ఎన్నికయ్యారు. కోశాధికారిగా నెల్లూరి మల్లికార్జున్ శర్మ ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ ఆడెపు అంజయ్య, ఆరగంటి రాజేష్, కావాలి నర్సింహ్మా, బొమ్మ రమేష్, మాధవేని మమత, గుర్రాల మల్లేష్, సీకూరి కృష్ణ ముదిరాజ్, సుమన్ నాయక్, కాసుల రామకృష్ణ గౌడ్, కొప్పులలో శేఖర్, పాస్తం సురేష్, నాంపల్లి అశోక్, ఎక్కలదేవి నర్సింహ్మాలు, పోనబోయిన సుధాకర్, చిన్నబోయిన అనిల్, మైదం సిద్ధిరాజు, బి. రామరాజు, వేంకటేష్ యాదవ్, కొట్టం ఉపేందర్ రెడ్డి, రాంపే కవిత, శ్యామల, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా





## - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ 23 (నిజం చెపుతాం) సోమవారం కాప్రా డివిజన్ పరిధిలోని కాలనీలలో పర్యటిస్తూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కాప్రా డివిజన్ లో మంజూరు చేయించిన పనులను పరిశీలించడానికి కాలనీల సమస్యలు తెలుసుకోవడానికి సంబంధిత అధికారులతో కలిసి పర్యటించారు. అశోక్ ఎంక్లేవ్ పార్క్ షిరిడి నగర్ సిసి రోడ్స్ శ్రీ సాయి ఎంక్లేవ్ ( యు జి డి ) గౌరీనాథ్ పురం ( యు జి డి ) ఎన్ ఆర్ ఐ కాలనీ సీసీ రోడ్స్ మల్లికార్జున్ నగర్ సిసి రోడ్స్ శ్రీ సాయి శివ నగర్ (ఆర్టీసీ కాలనీ ) వినాయక నగర్ ఫేస్ 3 లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో అధికారులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి



జనగాం జిల్లా జూన్ 23 (నిజాం చెపుతా%శీ%):టీజేయు జనగామ జిల్లా అధ్యక్షుడు భూస రమేష్ యాదవ్టీజేయు ప్రధాన కార్యదర్శిగా మంచికట్ల రాజేష్ జనగామ జిల్లా కేంద్రంలో సోమవారం రోజున స్థానిక బతుకమ్మ కుంటలో జనగామ జిల్లా అధ్యక్షుడు భూసా రమేష్ అధ్యక్షతన తెలంగాణ జర్నలిస్టు యూనియన్ సన్నాక సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కప్పర ప్రసాద్ రావు ప్రధాన కార్యదర్శి బింగి స్వామి ఆదేశాల మేరకు జనగామ జిల్లా అధ్యక్షుడు భూస రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మంచు కట్ల రాజేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం రమేష్ యాదవ్ ఉపాధ్యక్షులు దిగోజు సాంబయ్య ప్రచార కార్యదర్శిగా చిలువేరు మహేందర్ సహాయ కార్యదర్శులుగా సాతేలి రాజు ఎండి అప్రోచ్ కోశాధికారిగా చెల్లోజు నవీన్ చారి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది కార్యక్రమం హనుమంతరం జనగామ జిల్లా అధ్యక్షుడు రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో కలెక్టర్ గారిని కలిసి జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని స్థలాలు కలిగి ఉన్న జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లను మొదటి ప్రాధాన్యతగా తీసుకొని వర్కింగ్ జర్నలిస్టులకు కేటాయించాలని కోరుతూ వినతి పత్రం అందజేయడం జరిగింది. దీనిని సానుకూలంగా స్పందించిన జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ పాషా షేక్ మాట్లాడుతూ జర్నలిస్టు సమస్యలు పరిష్కరించే దిశగా మేము కృషి చేస్తున్నామని వర్కింగ్ జర్నలిస్టులందరికీ సంస్థ న్యాయం కల్పిస్తూ త్వరలోనే ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జర్నలిస్టులు పాల్గొనడం జరిగింది.

# ఇన్స్పైర్ అవార్డ్స్ ప్రాజెక్ట్ నామినేషన్



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 23 (నిజం చెపుతాం)2025- 2026 విద్యాసంవత్సరానికి ఇన్స్పైర్ అవార్డ్స్ ప్రాజెక్ట్ నామినేషన్ పై టీ షర్ట్ లైవ్ ద్వారా అవగాహన కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ ఇన్స్పైర్ అవార్డ్ మానక్ 2025- 2026 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఆన్లైన్ దరఖాస్తుకు ప్రక్రియకు నిపుణ ఛానల్ ద్వారా అవగాహన కార్యక్రమాన్ని సురేష్ బాబు రాష్ట్ర విద్యా పరిశోధన మరియు శిక్షణ మండలి ప్రొఫెసర్ శ్రావణ్ కుమార్ నవం ఫౌండేషన్ చాంద్ పాషా డిపార్ట్మెంట్ ఆఫ్ మైక్రో బయాలజీ నిజాం కాలేజ్ వారు నిప్పున ఛానల్ ద్వారా ఇన్స్పైర్ అవార్డ్ నామినేషన్ ఎలా చేయాలనే దానిపై వివరంగా వివరించడం జరిగిందిటి సాట్ లైవ్ ఛానల్ ద్వారా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం %ఒఒఒ.అఅంజూఅతీఖ్ఝుతీసం-ఎర్.స్త్రశీజ్.ఱఅ% వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని పాఠశాలకు సంబంధించిన వివరాలు నమోదు చేసి సేవ్ చేయవలెను దరఖాస్తు జిల్లా అథారిటీ వెళుతుంది ప్రతి పాఠశాల యూజర్ ఐడి మరియు పాస్వర్డ్ తప్పకుండా నమోదు చేసుకుని వలెను6 వ తరగతి నుండి12వ తరగతి వరకు విద్యార్థులు నామినేషన్ దరఖాస్తు చేసుకోవచ్చు అన్ని యాజమాన్యాల యుపిఎస్ మరియు ఉన్నత పాఠశాలలు విద్యార్థులు పాల్గొనవచ్చు ప్రతి పాఠశాల నుండి ఐదు నామినేషన్లను తప్పకుండా ఆన్లైన్ లో నమోదు చేయాలని తెలియజేశారు విద్యార్థుల బ్యాంక్ ఖాతా ఆధార్ కార్డు నమోదు చేయవలెను విద్యార్థులు ప్రదర్శించాలనుకున్న ప్రాజెక్టును క్లుప్తంగా నమోదు చేయాలి ఈ అవార్డు జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో ఉంటాయి ఎన్నికైన అవార్డుకు ప్రతి విద్యార్థి ఖాతాకు పదివేల రూపాయలు జమ చేయబడును ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి హెచ్ భాను ప్రకాష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు శశిరేఖ నరసింహ నర్సింలు రఘురాం రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల కోసం ఇచ్చిన భూములను మీ బిఆర్ఎస్ నాయకులు కబ్జా చేసింది వాస్తవం కాదా..?

**- ప్రజలు ఓడించిన బుద్ధి మారని మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి.**

**మాజీ డిసీసీ అధ్యక్షులు కుంభం.శివకుమార్ రెడ్డి.**

**- కబ్జాలు, హవా దందాలు ఇసుక అక్రమ రవాణా చేసింది బి ఆర్ఎస్ నాయకులు.**

**- ఈ ప్రాంత అభివృద్ధికి వేల కోట్లు రాబోతున్నాయి.**



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 23 (నిజం చెపుతాం)నారాయణపేట నియోజకవర్గం లో ఎమ్మెల్యేగా డాక్టర్ చిట్టెం.పర్ణిక రెడ్డి గెలిచిన తర్వాత ఈ 18 నెలలలోనే 1000 కోట్లతో అభివృద్ధి పనులు సాధించామని, రాబోయే రోజుల్లో ఈ ప్రాంత అభివృద్ధి కోసం వేలకోట్ల రూపాయలు ప్రభుత్వం ద్వారా మంజూరు కానున్నాయని మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి తెలిపారు. ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని సివిఆర్ భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఈ ప్రాంతానికి సాగునీరు తీసుకొస్తామని, చెప్పిన మాట ప్రకారం ఈరోజు జీవో 69 ద్వారా నారాయణపేట - కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ప్రారంభం అయ్యా అన్నారు. మాజీ ఎమ్మెల్యే వేసిన శిలాఫలకాలు నేటికీ దిష్టిబొమ్మల ఉన్నాయన్నారు. పదేళ్ల కాలంలో మాజీ ఎమ్మెల్యే చేయని అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి హయంలో జరుగుతున్నాయన్నారు. పక్కనే కృష్ణా నది ఉన్న జిల్లాకు నీరు వాడుకునే హక్కు ఉంటుంది. మాజీ ఎమ్మెల్యే ఎందుకు ఆ హక్కును వాడుకొని ఈ ప్రాంతానికి సాగునీరు ఎందుకు తేలేదని ప్రశ్నించారు. కోయిలకొండ మండలంలో ఒక రిజర్వాయర్ కడదామంటే అప్పుడు తెలుగుదేశం పార్టీలో ఉన్న మాజీ ఎమ్మెల్యే నా ప్రాణాలు ఇస్తా కానీ అక్కడ కట్టనీయనని అక్కడి వాసులకు రిజర్వాయర్ లేనట్టు చేశాడని మండిపడ్డారు. నీళ్లు, నియామకాలు, నిధులు అని చెప్పి ఎన్నికల్లో గెలిచిన తర్వాత నీళ్లు, నియామకాలు విషయం మర్చిపోయారన్నారు. 2019 ఎన్నికల్లో కృష్ణ నీటితో మీ కాళ్లు కడుతా అని లేకపోతే ఎన్నికల్లో పోటీ చేయను అన్న వ్యక్తి ఎందుకు గత ఎన్నికల్లో ఎందుకు పోటీ చేశాడు అని వాపోయారు. వ్యవసాయ పాలిటెక్నిక్ పాలిటెక్నిక్ కళాశాల కోసం ఇచ్చిన భూములను టిఆర్ఎస్ నాయకులు కబ్జా చేశారని ఆరోపించారు. అకాల వర్షాల వల్ల జిల్లా ఆసుపత్రి భవనం కూలిపోయే ప్రమాదం ఉందని ప్రజల ప్రాణాలను దృష్టిలో పెట్టుకొనే జిల్లా కలెక్టర్ మెడికల్ కళాశాల దగ్గరకు జిల్లా ఆసుపత్రిని మార్పు చేశారన్నారు. బస్టాండ్ ఎదురుగా ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో చిల్డ్రన్ ఆసుపత్రి తో పాటు, అర్బన్ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేస్తామని అందుగ్గాను వసతుల కల్పనకు ప్రభుత్వం నుండి ఏడు కోట్లు మంజూరు అయ్యాయన్నారు. వారం రోజులలో పనులు ప్రారంభించి పేట ప్రజలకు పట్టణంలోనే వైద్య సదుపాయం కల్పిస్తామన్నారు. శిథిలావస్థలో ఉన్న పాత హాస్పిటల్ భవనాన్ని కూల్చి అక్కడ నూతన కమ్యూనిటీ ఆసుపత్రి నిర్మాణం చేస్తామన్నారు. జిల్లా ఆసుపత్రి నిర్మాణం గత ప్రభుత్వ హయాంలో కట్టారు కానీ కానీ మెడికల్ కళాశాల మంజూరు అయింది మాత్రం కచ్చితంగా ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి హయాంలోనే అని అన్నారు. బి ఆర్ఎస్ వారికి అనుకూలమైన వారి భూములు ఉన్నాయి కాబట్టే జిల్లా ఆసుపత్రి అప్పక్పల్లి దగ్గర కట్టారన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఒక్క రేషన్ కార్డు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఉద్యోగాలు ఇవ్వలేదని మండి పడ్డారు. నీళ్లు నియామకాలుబిజెపి వారికి ప్రతిదీ రాజకీయం చేయడం అలవాటే వారికి రాజకీయం చేయడానికి ఒక అవకాశం దొరికింది అన్నారు. టిఆర్ఎస్ ఓట్లను దానం చేసి బిజెపికి సహాయం చేసిందన్నారు. ఎంపీ ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలో బి ఆర్ ఎస్ కి డిపాజిట్ కూడా దక్కలేదన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎండి సలీం, మాజీ మార్కెట్ చైర్మన్ మండి వేణుగోపాల్, ఆర్టీవో బోర్డు సభ్యులు పోశల్ రాజేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మనోహర్ గౌడ్, గందె చంద్రకాంత్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సరాఫ్ నాగరాజ్, వకీల్ సంతోష్, నవజ్ ముసా, మాజీ కౌన్సిలర్ మహేష్, వెంకు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైన భద్రాద్రి జిల్లా క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే



**- జిల్లా పవర్ లిఫ్టింగ్ జనరల్ సెక్రెటరీ జీవి రామిరెడ్డి**

భద్రాచలం జూన్ 23 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఆగస్టు 2 నుండి 7 వరకు కేరళలో జరిగే జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడాకారులను భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు, అభినందించారు. క్రీడాకారు లు అందరూ బంగారు పతకాలు సాధించాలని కోరుకుంటూ, ప్రత్యేకంగా గుండెకు బైపాస్ సర్జరీ చేయించుకుని పోటీలలో పాల్గొనబోతున్న డీవీ శంకర్రావు,ని జాతీయ స్థాయిలో బంగారు పతకం తేవాలని ప్రోత్సాహించారు. భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన మహంతి వెంకటకృష్ణాజి మాస్టర్-2 కేటగిరీలోని 74 కేజీల విభాగంలో, డివి శంకర్రావు, మాస్టర్ 4 కేటగిరిలోని 83 కేజీల విభాగంలో, పాల్వంచకు చెందిన కిలారి భవాని శంకర్ మాస్టర్ 2 కేటగిరిలోని 93 కేజీల విభాగంలో,మేదరమెట్ల రంగారావు మాస్టర్ 2 కేటగిరిలోని 105 కేజీల విభాగంలో ఎంపికైనట్లు జిల్లా పవర్ లిఫ్టింగ్ జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి తెలిపారు. ఈ ఎంపికైన క్రీడాకారులు గతంలో జిల్లా స్థాయి , రాష్ట్రస్థాయిలో బంగారు పతకాలు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ జీవి రామిరెడ్డి ( సిటీ స్టైల్ జిమ్ కోచ్ ) జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, జిల్లా జాయింట్ సెక్రెటరీ గుగులోత్ శోభన్ నాయక్, భద్రాచలం పంచాయతీ ఈవో శ్రీనివాస్, ఎండి నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల పరిరక్షణ కొరకు జూలై 9న జరిగే సమ్మెను జయప్రదం చేయాలి....



**- సిఐటియు జిల్లా నాయకులు ఎం బి నర్సారెడ్డి**

భద్రాచలం జూన్ 23 (నిజం చెపుతాం న్యూస్ )భద్రాది కొత్తగూడెం జిల్లా:కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేకవిధానాలనుఎండగడుతూ కార్మికుల హక్కులను పరిరక్షణ కొరకు జరగనున్న సార్వత్రిక సమ్మెను ప్రతీ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉ పాధ్యక్షులు ఎం బి నర్సారెడ్డి కోరారు. సోమవారం జూలై 9వ తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గ్రామదీపికలు వెలుగు ఆఫీసులో స్థానిక ఏపిఎం జగదీష్ కి సమ్మె నోటీస్ అందించారు. ఈ సందర్భంగా గ్రామ దీపికల ను ఉ ద్దేశించి సిఐటి యు జిల్లా ఉపాధ్యక్షులు ,ఎంబీ నర్సారెడ్డి, మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన ఈ 11 సంవత్సరాల కాలంలో కార్మికులపై నిరంకుశత్వాన్ని ప్రదర్శిస్తూ వారికున్న మౌలిక హక్కులను కూడా కాలరాస్తూ, కార్మిక వ్యతిరేక విధానాలను, అవలంబిస్తున్నదని అన్నారు. బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను తుంగలో తొక్కి, కార్మిక కోడ్లు తీసుకొస్తున్నారని విమర్శించారు.గతంలో బానిస సమాజంలో, బానిసలును ఏ విధంగా హింసించే వాళ్ళు ఆ విధంగా మోడీ ప్రభుత్వం హింసిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పని గంటలు పెంచుతూ, కార్మికుల చట్టాలన్నీ రద్దుచేసి, నాలుగు కోళ్లుగా తీసుకొస్తూ, వారికి ఏ విధమైన కార్మిక హక్కులు లేకుండా చేస్తున్న ఈ బీజేపీ ప్రభుత్వాన్ని కి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని కార్మిక సంఘాలు ఐక్య సంఘటనగా ఏర్పడి, జూలై 9వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు, పిలుపునివ్వడం జరిగినదని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో కార్మికులు తమ హక్కులు రక్షించుకొనుటకై తొమ్మిదో తేదీ జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమ్మెలో అన్ని వర్గాల రంగాల సంఘాల కార్మికులు భాగస్వామ్యులు కావాలని లేనియెడల ఈ బీజేపీ మోడీ ప్రభుత్వం మరిన్ని కఠిన చట్టాలు తెచ్చి కార్మికులను కట్టు బానిసలుగా మార్చడానికి ప్రయత్నిస్తున్నదని హెచ్చరించారు. అసంఘటిత కార్మికులందరూ దేశవ్యాప్త సమ్మెను ,జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు వైవి రామారావు , రాంబాబు,మరియు గ్రామ దీపికల సంఘం జిల్లా నాయకులు ,చంద్ర లీల, మరియు స్థానిక గ్రామ దీపికల సంఘం నాయకులు, సీతారత్నం, రమాదేవి ,కామేశ్వరి, శ్యామల, సల్మా, మరియు అనేకమంది గ్రామదీపికలు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎదుట బిఆర్ఎస్ పార్టీ ధర్నా




**- గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావు కి వినతిపత్రం**

భద్రాచలం జూన్ 23 ( నిజంచెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని వార్డులలో పారిశుద్ధ్యం పనులు వెంటనే చేయాలి, వీధిలైట్లు ప్రతి కాలనీలో వేయాలి, డ్రైనేజీ పూడిక లు తీయాలి, అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని భద్రాచలం నియోజకవర్గం ఇంచార్జ్ మానే రామకృష్ణ,ఆధ్వర్యంలో భద్రాచలం గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావు,కి వినతి పత్రం అందజేయడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వా 18 నెలల పాలన గడిచిన సరే ఇచ్చిన ఆరు గ్యారంటీలు 420 హామీలు ఈరోజు వరకు కూడా అమలు కాలేదు.బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేసేంతవరకు కూడా తెలంగాణ రాష్ట్ర ప్రజల తరఫున ప్రభుత్వం పై ఆందోళన చేస్తూ ప్రశ్నిస్తూనే ఉంటాం భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో హామీలన్నీ అమలు చేసేంతవరకు కూడా దశల వారి ఆందోళన కార్యక్రమం చేపడుతూ ఉంటాం అని మానే రామకృష్ణ,అన్నారు.ఈ కార్యక్రమానికి భద్రాచలం బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు ఎస్సీ ఎస్టీ మైనార్టీ సెల్ నాయకులు బి ఆర్ టి యు నాయకులు మరియు మహిళా నాయకులు కార్యకర్తలు అందరూ పెద్ద ఎత్తున వచ్చి గ్రామపంచాయతీ ఎదుట ఆందోళన చేశారు.

# రైతు భరోసా సంబరాలు నిర్వహించాలి



**- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు**

పాలేరు, జూన్ 23 ( నిజం చెపుతాం న్యూస్ )జై బాపు ..జై భీం..జై సంవిధాన్ కో ఆర్డినేటర్ల సమావేశంలో భట్టి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండల కేంద్రంలో రైతు భరోసా సంబరాలు చేయాలి, 9 రోజుల్లో 9వేలకోట్ల పైచిలుకు రైతు భరోసా కింద్ర రైతుల ఖాతాల్లో జమ చేశాం, మొత్తం ఒక కోటి నలభై తొమ్మిది లక్షల ముప్పై తొమ్మిది వేల నూట పదకొండు ఎకరాలకు రైతు భరోసా నిధులు జమ చేశాం,రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా కేవలం తొమ్మిది రోజుల్లోనే రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేశాం,తెలంగాణలో పేదలకు అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు జరుగుతుంది. ఈనెల 16 న రైతు భరోసా నిధులు విడుదల ప్రారంభించాం 24 న పూర్తి చేస్తున్నాం,ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రి, మంత్రులు అందరూ సచివాలయం ఎదురుగా ఉన్న రాజీవ్ గాంధీ వద్ద నుండి రైతు వేదికల్లో ఉన్న రైతులకు సందేశం ఇస్తారు కనుక ఈనెల 24 న మండల పార్టీల ఆధ్వర్యంలో రాష్ట్రంలో అన్ని మండల కేంద్రాల్లో పెద్ద ఎత్తున రైతు భరోసా సంబరాలు నిర్వహించాలి.

# రైతులందరికీ రైతు భరోసా..



పాలేరు, జూన్ 23 ( నిజం చెపుతాం న్యూస్ )తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలు విడుదల చేసి చేసినందుకు రేవంత్ రెడ్డి కి,మల్లు భట్టి విక్రమార్క ,తుమ్మల నాగేశ్వరరావు కి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి,రైతుల తరుపున హృదయపూర్వక ధన్యవాదాలు.రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..దేశ చరిత్రలో ఏనాడు,ఏ ప్రభుత్వం చేయని విధంగా ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తోమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు విడుదల చేయడం పట్ల రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. సరైన సమయంలో పంటల పెట్టుబడి సహాయం అందించడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అని అన్నారు. ఇచ్చిన విషయాన్ని గ్రహించి రేపు పెద్ద ఎత్తున ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తు,పండుగ వాతావరణాన్ని కల్పించి, సంబురాలు నిర్వహించాలని కోరారు.

# డా.శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి






**- మొక్కలు నాటిన బీజేపీ నేతలు**

భద్రాచలం జూన్ 23 (నిజంచెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు, జాతీయతకు జీవితాన్ని అంకితం చేసిన మహానేత డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ,వర్ధంతి (బలిదాన్ దివస్)ను పురస్కరించుకుని సోమవారం భద్రాచలం పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళికార్యక్రమంనిర్వహించబడింది.కార్యక్రమంలో భాగంగా ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేయడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు గుర్తుగా మొక్కలు నాటడం జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మా హాజరై మాట్లాడుతూ:ముఖర్జీ,'ఏక్ దేశ్ మే దో విధాన, దో ప్రధాన్, దో నిర్మాణ్' అనే వ్యవస్థను వ్యతిరేకిస్తూ కాశ్మీర్ కోసం ప్రాణత్యాగం చేసిన మహోన్నత వ్యక్తి.దేశ సమగ్రత కోసం ఆయన చేసిన పోరాటం తరం తరాలకు మార్గదర్శిగా నిలుస్తుంది.బీజేపీ కార్యకర్తలు ఆయన త్యాగాన్ని స్మరించుకుంటూ దేశభక్తిని జీవనవిధానంగామలుచుకోవాలి.అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు:పసుమర్తి సతీష్, జిల్లా కౌన్సిల్ మెంబర్: నిడదవోలు నాగబాబు, భద్రాచలం సీనియర్ నాయకులు: ములిశెట్టి రాంమోహన్ రావు, పిసి కేశవ్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి: ములిశెట్టి నిఖిల్, గిరిజన మోర్చా మండల కార్యదర్శులు: కణితి నవీన్, వినోద్, రవి తదితరులు పాల్గొన్నారు.

# శాంతినగర్ గ్రామపంచాయితీ ఆఫీస్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు



నిజం చెపూతాం న్యూస్ శాంతినగర్ జూన్ 23 సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం శాంతి నగర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇటీవల కాలంలో గ్రామస్తులు అందరి సహకారంతో శాంతినగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన 18 సీసీ కెమెరాలు మన కోదాడ నియోజకవర్గం ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన కోదాడ రూరల్ సిఐ రజిత రెడ్డి మేడం మరియు అనంతగిరి మండల నాయకులు,గ్రామ పెద్దలు, యువకులు, తదితరులు అందరు పాల్గొనడం జరిగింది.

# అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి



**- సిపిఎం మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు**

పెన్ పహాడ్ జూన్ 23 నిజం చెపుతాం న్యూస్:మండలంలోని వివిధ గ్రామాలలో అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని పెన్ పహాడ్ మండల సిపిఎం పార్టీ కార్యదర్శి గుంజా వెంకటేశ్వర్లు అన్నారు .సోమవారం సిపిఎం మహిళా కార్యకర్తలతో కలిసి ధూపహాడ్ గ్రామపంచాయతీ కార్యదర్శి స్వప్న కి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడత మంజూరులో నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని భూమిలేని నిరుపేదలకు, పూరి గుడిసెలు కలిగినవారికి, సొంత ఇంటి జాగా కలిగిన వారికి, మొదటి విడతలో అవకాశం కల్పించాలని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో ఎటువంటి రాజకీయాలకు తావు ఇవ్వకుండా న్యాయపరంగా నిరుపేదలకు న్యాయం జరిగేలా అధికారులు చొరవ తీసుకోవాలని ఆయన కోరినారు. ఇందిరమ్మ ఇండ్లు భూములు కలిగిన వారికి, భవనములు కలిగిన వారికి ,అనరులను ఎంపిక చేసినచో మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడతామని ఆయన తెలిపినారు ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ కార్యదర్శి మాతంగి వెంకన్న, నన్నెపంగ వెంకన్న, వెంకటమ్మ, కత్తి ఉపేంద్ర, సింతమల్ల నర్మద, గుంజ సుమీల ,మాతంగి జయమ్మ, నర్సమ్మ, మాతంగి కనకమ్మ, బాదే సత్యవతి, బొల్ల మల్ల స్వప్న, కత్తి సోమయ్య, మద్దెల పద్మ ,మరియు సిపిఎం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# యువత డ్రగ్స్ గంజాయి నిర్మూలన తల్లిదండ్రుల బాధ్యత



**- తుంగతుర్తి ఎస్సై క్రాంతి కుమార్**

తుంగతుర్తి జూన్ 23 నిజం చెపుతాంమాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా ఈరోజు సంత చౌరస్తా లో సీఐ నరసింహారావు, ఎస్సై క్రాంతి కుమార్ ప్రజలకు డ్రగ్స్ నివారణపై తుంగతుర్తి పోలీసు సిబ్బంది పోలీసు కళాబృందం తో అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా క్రాంతి కుమార్ మాట్లాడుతూ మన పిల్లలు మన యువత డ్రగ్స్ కు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు చూడాలని ఎవరైనా ఇలాంటి వాటికి అలవాటు పడితే తక్షణం పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని కోరారు. మన గ్రామాలను డ్రగ్స్ రహిత గంజాయి రహిత గ్రామాలుగా మార్చుకోవాలని కోరారు. డ్రగ్స్ వినియోగించడం వల్ల యువశక్తి నిర్వీర్యం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లోకానిస్టేబుల్స్ రాంబాబు, మహేష్ సాయి, కలబంద ఇన్చార్జ్ ఎల్లయ్య సభ్యులు గోపయ్య కృష్ణ నాగార్జున ఈశ్వర చారి గురులింగం పాల్గొన్నారు

## జిహెచ్ఎంసి సర్కిల్- 12 ఏసిపి గా స్వామి నాయక్ భాధ్యతలు...

గండిపేట్, జూన్ 23 (నిజం చెపుతాం): జిహెచ్ఎంసి సర్కిల్-12 మెహిదీపట్నం ఏసిపి గా ఎల్.స్వామి నాయక్ భాధ్యతలు స్వీకరించారు. ఉన్నతాధికారులు చేపట్టిన బదిలీల్లో ఇక్కడ ఉన్న కృష్ణ మూర్తి ఉప్పల్ కు బదిలీపై వెళ్ళగా, ఆయన స్థానంలో ఎల్. స్వామి సోమవారం చార్జీ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలు చెపడితే సహించేది లేదని, అవసరమనుకుంటే కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం చట్టానికి లోబడి ప్రతి ఒక్కరు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.



## సీపిఆర్ చేసి రోగి ప్రాణాలను కాపాడిన నిమ్స్ కార్మికుడు

సోమాజిగూడ, జూన్ 23 (నిజం చెప్తాం): నిజాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) ఓ పి డి 32వ రూమ్ లో పని చేసే కార్మికుడు శ్రీనివాస్ సీ పి ఆర్ ద్వారా రోగి ప్రాణాలను కాపాడాడుకరీంనగర్ జిల్లా, ధర్మపురి మండల్, పెద్ద నక్కల పేట్ గ్రామానికి చెందిన బగ్గీ అశోక్ తన భార్య లక్ష్మితో కలిసి బుధవారం జనరల్ మెడిసిన్ విభాగం లో వైద్య పరీక్షల కోసం ఓ పి డి విభాగానికి వచ్చారు. అకస్మాత్తుగా అశోక్ గుండె నొప్పితో కుప్పకూలిపోవడం తో అక్కడే ఉన్న శ్రీనివాస్ వైద్యుల కోసం ఎదురు చూడకుండా సీ పి ఆర్ చేసి ట్రాలీ లో %ూవీజ% వార్డ్ కు తీసుకెళ్లి అడ్మిట్ చేసి అశోక్ ప్రాణాలు కాపాడాడు.సమయ స్ఫూర్తి తో వ్యవహరించి రోగి ప్రాణాలు కాపాడిన శ్రీనివాస్ ను డైరెక్టర్ నగరి భీరప్ప ప్రత్యేకంగా అభినందించారు. రోగి అశోక్ ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి బాగానే



ఉంది కోలుకుంటున్నాడు అని వైద్యులు తెలిపారు.అశోక్ భార్య లక్ష్మి, వారి బంధువులు మరియు తోటి ఉద్యోగులు శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజల కథనే నా ఆత్మ పుస్తకాన్ని బహుకరించిన హర్యాన గవర్నర్ బండారి దత్తాత్రేయ...

గండిపేట్, జూన్ 23 (నిజం చెపుతాం): హర్యానా గవర్నర్ బండారి దత్తాత్రేయ ఇటీవల ఆవిష్కరించిన ప్రజల కథనే నా ఆత్మ అనే పుస్తకాన్ని బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఉమారానికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల కథనే నా ఆత్మ అనే పుస్తకాన్ని రచించి ఆవిష్కరించినట్లు హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ తెలిపారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



## మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుకుందాం

**- ఎంపీ డీకే అరుణమ్మ**

షాద్ నగర్ జూన్ 23 (నిజం చెపుతాం)బీ డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా ఫరూఖ్ నగర్ మండలం కమ్మదనం గ్రామంలో పోలింగ్ బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో అమ్మకు వందనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈయొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మహబూబ్ నగర్ ఎంపీ శ్రీమతి డీకే అరుణమ్మ, జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ పాల్గొనడం జరిగింది. కమ్మధనం గ్రామం ముఖ్య కూడలి లో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి అరుణమ్మ పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. అమ్మకు వందనం కార్యక్రమంలో భాగంగా కమ్మదనం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఎంపీ అరుణమ్మ మొక్కలు నాటడం జరిగింది. అరుణమ్మ మాట్లాడుతూ అమ్మకు వందనం కార్యక్రమం లో భాగంగా కమ్మధనం గ్రామంలో 2 వేల మొక్కలు నాటడం చాలా అభినందించవలసిన విషయం. ముఖ్యంగా సీనియర్ నాయకులు సన్ గోముల శ్యామ్ సుందర్ రెడ్డి గారికి గ్రామ బిజెపి నాయకులకు ప్రత్యేక ధన్యవాదములు తెలపడం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి పోలింగ్ బూత్ లో వంద మొక్కలు నాటడం జరుగుతుంది అని అన్నారు. గ్రామంలోని మహిళలు వారి సమస్యలు ఎంపీ తో వివరించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీ ని నెరవేర్చాలని అన్నారు.ఫోన్ ట్యాపింగ్ కేసును సిబిఐ కీ అప్పజెప్పాలివిలేకరులు అడిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పై ఎంపీ గారు మాట్లాడుతూ ఫోన్ ట్యాంపింగ్ వ్యవహారం చాలా నీచమైన చర్య భార్యా భర్తలు మాట్లాడే విషయం కూడా వినడం





సిగ్గు మాలిన చర్య కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం అతి త్వరలో ఫోన్ ట్యాపింగ్ కేసును సిబిఐ కీ అప్పచెప్పి దోషులను కఠినంగా శిక్షించాలని అన్నారు.రాజ్ భూపాల్ గౌడ్ మాట్లాడుతూరంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా లక్ష మొక్కలు నాటుతున్నామని నాటిన మొక్కలను విధిగా సంరక్షించాల్సిన బాధ్యత కూడా మనదే అని అన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పర్యావరణ పరిరక్షణ ఇంచార్జి పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, బిజెపి సీనియర్ నాయకులు చెంది మహేందర్ రెడ్డి, దేపల్లి అశోక్ గౌడ్, మోహన్ సింగ్, విజయ్ బాస్కర్, ఇస్నాతి శ్రీనివాస్, చేగు సుధాకర్ అప్ప, చెట్ల వెంకటేష్, వంశీకృష్ణ, ప్యాట అశోక్, రంగన్న గౌడ్, లష్కర్ నాయక్, అనిల్ గౌడ్, శ్రీరామ్ రెడ్డి తదితరులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో 42% బీసీలకు రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతే స్థానిక ఎన్నికలు జరపాలి

**- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్**

**- యాదవులు, మున్నూరు కాపు , ఎంబీసీ శాఖలకు మంత్రి పదవులు కల్పించాలి,**

సోమాజిగూడ, జూన్ 23(నిజం చెప్తాం): స్థానిక సంస్థల ఎన్నికలలో 42% బీసీలకు రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతే స్థానిక ఎన్నికలు జరపాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నాడు, వారి ఆధ్వర్యంలో బీసీపీఎఫ్ (బ్యాక్వర్డ్ క్లాసెస్ పబ్లిక్ రిప్రజెంటిటీవ్ ఫోరం) వెనుకబడిన తరగతులు ప్రజాప్రతినిధుల వేదిక ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వేదిక ద్వారా క్రింది ఆరు హామీలు నెరవేర్చిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని తీర్మానించడం జరిగింది. 42 % బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి, బీసీ సెన్సెస్ నిర్వహించాలి, చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి, 33% మహిళా రిజర్వేషన్లలో కూడా బీసీ మహిళలకు అవకాశం ఇవ్వాలి, యాదవులు, మున్నూరు కాపు , ఎంబీసీ శాఖలకు మంత్రి పదవులు కల్పించాలి, స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ లలో కూడా 42% బీసీలకు ఇవ్వాలి.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయకపోతే మా తెలంగాణ బీసీలు అందరము ఈ దశాబ్దపు అతిపెద్ద మోసం గా భావిస్తామని రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా కాంగ్రెస్ పార్టీకి




బుద్ధి చెప్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ శ్రీ వి శ్రీనివాస్ గౌడ్ , శ్రీ పల్లె రవికుమార్ ఎక్స్ చైర్మన్, గడీల కుమార్ గౌడ్ ఎంపిటిసి పురం స్టేట్ ప్రెసిడెంట్, పాలకొండ ప్రణీల్ చందర్ సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మన్నె రాజు ముదిరాజ్ ఎంపీటీసీ ఫోరం స్టేట్ వైస్ ప్రెసిడెంట్, సుర్వి యాదయ్య గౌడ్ సర్పంచ్ సంఘం జేఏసీ ప్రెసిడెంట్, కళ్యాణి ఎంపీపీ ఫోరం ప్రెసిడెంట్, పాక వెంకటేశ్ యాదవ్ ఎంపీపీ ఫోరం, బోనాల వెంకటస్వామి ఎంపీటీసీ ఫోరం మండల ప్రెసిడెంట్, సుప్ప ప్రకాష్ డిసిపిఎఫ్ యూత్ ఆర్గనైజర్, గుడిసె బాలయ్య బీసీ సెల్ మండల అధ్యక్షులు, శ్రీనివాస్ గౌడ్, శ్రీధర్ గౌడ్, రాజు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## గచ్చిబౌలి డివిజన్ నూతన కార్యవర్గ నియామక కార్యక్రమం

శేరిలింగంపల్లి, జూన్ 23 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - పార్టీ పదవులలో నియమితులైన ప్రతి ఒక్కరు అందరినీ కలుపుకుపోతూ, డివిజన్ లోని ప్రజా సమస్యలపై పోరాడుతూ, పార్టీ బలోపేతానికి తోడ్పడాలని సూచించిన...బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్. ఈరోజు మసీద్ బండ కొండాపూర్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో గచ్చిబౌలి డివిజన్ ప్రభారి కేశవరావు , గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ,నియోజకవర్గ కన్వీనర్ రాఘవేంద్ర రావు, డివిజన్ అధ్యక్షులు శివాసింగ్ గార్ల ఆధ్వర్యంలో నిర్వహించిన డివిజన్ నూతన కార్యవర్గం ప్రకటనా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని నియమితులైన వారందరికీ నియామక పత్రాలు అందజేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ మన కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని, మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన అభివృద్ధి, సంస్కరణలు సంక్షేమం గురించి బూత్ స్థాయి నుండి ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు, రాబోయే రోజుల్లో జరగబోయే జిహెచ్ఎంసి , అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ఇలా ఏ ఎన్నిక జరిగిన గెలుపే లక్ష్యంగా పనిచేసి డివిజన్ లో కాషాయ జెండా ఎగరవేయాలని కోరారు, పదవులు పొందిన ప్రతి ఒక్కరూ కాలనీ సమస్యలపై, ప్రజా సమస్యలపై అధికార పార్టీని ఎప్పటికప్పుడు అభివృద్ధి విషయంలో నిలదీస్తూ, అందరూ సమిష్టిగా కలిసికట్టుగా పనిచేయాలన్నారు, డివిజన్ కు సంబంధించిన బూత్ కమిటీలను, శక్తి కేంద్ర ఇన్చార్జిలను నియమించి పార్టీ బలోపేతానికి కృషి




చేయాలని తెలిపారు, ఈరోజు డివిజన్ లో పదవులు చేపట్టిన ఉపాధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, హేమ నళిని, కిషన్ గౌలి, నరేందర్ యాదవ్, సంజీవ, సతీష్ గౌడ్, దుర్గారామ్ ,ప్రధాన కార్యదర్శులు సురేంద్ర ముదిరాజ్, బబ్లూ సింగ్, కార్యదర్శులు రంజిత్ పూరి, రీతిక, దినేష్ యాదవ్ కోశాధికారి లలిత సూర్య సత్య సుధా ,ఎస్టీ మోర్చ అధ్యక్షులు దేవరకొండ గోపాల్, మహిళా మోర్చ అధ్యక్షురాలు ఉదయలక్ష్మి , బీజేవైం అధ్యక్షులుగా సామ్రాట్ గౌడ్ , మరియు బాధ్యతలు చేపట్టిన డివిజన్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వసంత్ యాదవ్, మీన్ లాల్ సింగ్, అనిల్ గౌడ్, నరేందర్ ముదిరాజ్, వరలక్ష్మి ధీరజ్ ,నరసింహ రావు, రవీందర్ రెడ్డి , నరేంద్ర గౌడ్, అమర్ యాదవ్ ,శ్యామ్ యాదవ్ , శివా , విశ్వనాథ్, విశాల్ సింగ్, శ్యాంలేట్ నందు, మరియు డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ దేశాలు మోడీ వైపు చూస్తున్నాయి ఆల్వాల ఇంద్రసేనారెడ్డి...

గండిపేట్, జూన్ 23 (నిజం చెపుతాం): మోడీ ప్రధానిగా వచ్చిన తర్వాత దేశం అభివృద్ధి లో దూసుకుపోతుందని బిజెపి హైదరాబాద్ పార్లమెంటు కన్వీనర్ అల్వాల ఇంద్రాసేనా రెడ్డి అన్నారు. దేశ ప్రధానమంత్రి గా నరేంద్ర మోడీ 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలపై బిజెపి కార్యకర్తలు ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో భాగంగా అల్వాల ఇంద్రసేనారెడ్డి పాల్గొని, దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా పదవి చేపట్టిన నాటి నుంచి గత 11 సంవత్సరాలుగా దేశం ఎంతో అభివృద్ధి చెందిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. పార్టీ సీనియర్ నాయకులు మజ్జి పూర్ణచంద్రరావు మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రిగా భారతదేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచిన ఘనత మోడీదే అని ఆయన



చెప్పారు. ప్రపంచ దేశాలన్నీ కూడా మోడీ వైపు చూస్తున్నాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## సుప్రజ ప్రవీణ్ అన్న కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మారబోయిన రవి యాదవ్

శేరిలింగంపల్లి, జూన్ 23 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి, నియోజకవర్గం మసీద్ బండ నుండి సుప్రజ ప్రవీణ్ అన్న ను మర్యాదపూర్వంగా కలిసి శాలువాతో సత్కరించి పులగుచ్ఛమిచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మారబోయిన రవి యాదవ్. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ ప్రవీణ్ అంటే ఒక పేరు కాదు ఒక వ్యవస్థ అతను చేసిన ఎన్ని మంచి పనులు మనము ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు అలాంటి మంచి వ్యక్తి,నాకు స్నేహితునిగా, రాజకీయ గురువుగా, నాకు వెనుక ఉంటూ నన్ను ముందుకు నడిపే మా ప్రవీణ్ అన్నకి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు మీరు ఇలాంటి పుట్టినరోజులు ఇంకెన్నో జరుపుకోవాలని కోటి కాంతుల చిరునవ్వులతో భగవంతుడు నీకు నిండు నూరేళ్లు ఇవ్వాలని మనస్పూర్తిగా కోరుకుంటూ, పరిచయాలు చేసే జ్ఞాపకాలు ఎన్నో , కలకాలం ఉండే తీయని స్నేహం నీది, అలాంటి నా ప్రియనేస్తానికి పుట్టినరోజు శుభాకాంక్షలు. మీ భవిష్యత్తు మరింత శోభాయానంగా ఉన్నంతగా మీరు ఉన్నత శిఖరాలు చేరాలని, సమర్థంగా, సంపూర్ణ ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని






ఆశిస్తున్నాయి పుట్టినరోజు శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలో కే. ఎన్. రాములు, శ్రీకాంత్ యాదవ్, గడ్డం శ్రీను,సాయి నందన్ ముదిరాజ్, వెంకట్ రెడ్డి, మహేష్, స్వామినాథ, సురేష్, కొండకల శ్రీనివాస్, స్వామి ముదిరాజ్, శివాజీ, కృష్ణ, శ్రీనివాస్, ప్రవీణ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## సుప్రజా ప్రవీణ్ అన్న జన్మదిన ఫంక్షన్ లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్


శేరిలింగంపల్లి, జూన్ 23 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - సుప్రజా ప్రవీణ్ అన్న జన్మదిన ఫంక్షన్ లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మరియు బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు వారికి సాయన్న ముదిరాజ్. శ్రీ ప్రవీణ్ కుమార్ జన్మదిన ఉత్సవ వేడుక చందానగర్ లోని క్రిస్టల్ గార్డెన్ లో గొప్పగా ఘనంగా జరుపు కున్నారు. క్రిస్టల్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఈ జన్మదిన వేడుకల్లో శేరిలింగంపల్లి నియోజక వర్గ ప్రజలు హైదరాబాద్ ప్రజలు మిత్రులు అనేకమంది పాల్గొన్నారు. బేరీ రామచంద్ర యాదవ్ తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక బీసీ అధ్యక్షుడు పాల్గొని ప్రవీణ్ అన్నకి సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయురారోగ్యాలతో నూరేళ్లు చల్లగా బ్రతకాలని సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని భగవంతుని కోరుకోరడం జరిగింది. బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ జన్మదిన వేడుకల్లో పాల్గొని ప్రవీణ్ కి దీవిస్తూ నూరేళ్లు



చల్లగా బ్రతికి సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని భగవంతుని ప్రార్థిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బేరి రామచంద్ర యాదవ్ ఆర్కే సాయన్నతో పాటు బి కృష్ణ అడ్వకేట్ రమేష్ యాదవ్ నరసింహ ముదిరాజ్ నర్సింగ్ ముదిరాజ్ సంగారెడ్డి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు సహా పాల్గొన్నారు.

## రాయదుర్గంలో భారీగా డ్రగ్స్ పట్టివేత...

శేరిలింగంపల్లి, జూన్ 23 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - హైదరాబాద్ రాయదుర్గంలో భారీగా డ్రగ్స్ పట్టుకుంది యాంటీ నార్కోటిక్ బృందం. సుమారు 30 లక్షలు విలువచేసే కొకైను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నైజీరియా నుంచి భారత్ వచ్చిన ఓ



వ్యక్తి పలు రేవ్ పార్టీలకు డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అతడి నుంచి డ్రగ్స్ కొనుగోలు చేసిన ఆరుగురు సెలబ్రిటీలను పోలీసులు గుర్తించారు. ఒక నైజీరియన్తో పాటు ఇతర డ్రగ్స్ ప్లేస్డేర్సను అదుపులోకి తీసుకున్నారు.


# ప్రైవేట్ వదలి ప్రభుత్వ పాఠశాలకు కదలి

తలమడుగు జూన్ 23 ( నిజం చెపుతాం ప్రతినిధి) : కొంత మంది తమ పిల్లలకు వేలకు వేలు ఫీజుల రూపంలో డబ్బులు ఖర్చు చేస్తుంటే మరికొందరు ప్రభుత్వ పాఠశాల లోని ఉపాధ్యాయుల మీద నమ్మకం తో ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాల లో చేర్పిస్తున్నారు అలాంటిదే ఇప్పుడు కాజ్జర్ల ప్రాథమిక పాఠశాల లలో జరిగింది గ్రామం లోని ప్రైవేట్ పాఠశాల కు పంపే తల్లి తండ్రులు ప్రభుత్వం పాఠశాల మరియు బోధన చేసే ఉపాధ్యాయుల మీద నమ్మకం తో కాజర్ల ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు ఈ సందర్భంగా హెడ్ మాస్టర్ కొమ్ము జ్యోతి మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్స్ లో చదివే ఏడుగురు పిల్లలు ఇప్పుడు కాజ్జర్ల ప్రాథమిక పాఠశాల లో చేరడం జరిగింది అని ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఇక్కడ విద్య బోధన చెయ్యడం జరుగుతుంది అని అన్ని రకాల మౌలిక వసతులు పాఠశాలలో కల్పిస్తూ మెరుగైన విద్య బోధన చేసే




ఉపాధ్యాయ బృందం ఉందని గతం లో ఇక్కడ చదివిన విద్యార్థులు గురుకులాల్లో సీట్లు పొందారు అని వారు నిజం చెపుతాం న్యూస్ కు తెలిపారు

# కుమ్మరి కులస్తుల తొలి బోనంపై మీడియా సమావేశం



**- యాదాద్రి భువనగిరి జిల్లా కుమ్మరి కులస్తులు**
**- యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జూన్ 23 (నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం హైదరాబాద్ హెడ్ ఆఫీస్ కర్మన్ ఘాట్ నందు తెలంగాణ తొలి బోనం జాతర మీడియా సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర కుమ్మర్ల బోనాల జాతర సందర్భంగా తొలి బోనం సమర్పిస్తున్న మన రాష్ట్ర కుమ్మరి సంఘం జాతరకు శ్రీ శ్రీ కనకాల కట్ట మైసమ్మ అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి ఆశీస్సులు తీసుకోవాలని జాతరకు రాష్ట్ర నలుమూలల నుండి పెద్ద ఎత్తున కుమ్మరులు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన మీడియా సమావేశమునకు హాజరైన రాష్ట్ర అధ్యక్షులు నడికుడి జయంతి రావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శెట్టి వీరేశం రాష్ట్ర వృత్తిదారు అధ్యక్షులు గుండాల గోవర్ధన్,యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్,కో-కన్వీనర్ ఓరుగంటి గోపాల్ తోపాటు యాదాద్రి భువనగిరి జిల్లా సభ్యులు గుమిడెల్లి రమేష్,చినగారి కృష్ణ, చినగారి బలరాం,జివిలీకపల్లి విఠల్ స్వామి,కుమ్మరి కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కిష్టాపూర్ లో శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

లోకేశ్వరం, జూన్ 23 (నిజం చెపుతాం )లోకేశ్వరం మండలం కిష్టాపూర్ పోలింగ్ బూత్ నంబర్ 201 లో బీజేపీ నాయకులు సోమవారం భారతీయ జనసంఘ (బిజెపి) వ్యవస్థాపకులు సంస్థాగత అధ్యక్షులు శ్యామ ప్రసాద్ ముఖర్జీ యొక్క వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం కేంద్ర రాష్ట్ర పార్టీల పిలుపుమేరకు ఏక్ పేఢ్ మాకే నామ్ (అమ్మ పేరుతో ఒక చెట్టు) కార్యక్రమంలో భాగంగా గన్నేరు, మందార మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ముధోల్ అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్ కుమార్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు కైరి శ్రీకాంత్ గౌడ్, పోలింగ్ బూత్ అధ్యక్షుడు కైరి మహేష్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఒడ్నాల మురళి, బిజెపి నాయకులు మనోజ్, దోమల



భోజన్న, గంగాధర్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల భూములను రెడ్ క్రాస్ బ్లడ్ భవనానికి కేటాయించ వద్దు

**- ఆసుపత్రికి ప్రభుత్వ భూములను ఉపయోగించుకోవాలి**
**- ప్రభుత్వ జూనియర్ కళాశాల భూములను కాపాడాలి**
**- ప్రభుత్వ జూనియర్ కళాశాల భూములు రెడ్ క్రాస్ బ్లడ్ భవనానికి అప్పజెప్పడాన్ని ప్రభుత్వం విరమించుకోవాలి**
**- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు చింతల శివ,లావుడ్య రాజు**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జూన్ 23 (నిజం చెపుతాం)ప్రభుత్వ జూనియర్ కళాశాల భూములకు రెడ్ క్రాస్ ఆసుపత్రికి కేటాయించవద్దని, ప్రభుత్వం నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ,లావుడ్య రాజు డిమాండ్ చేశారు. సోమవారం రోజున భువనగిరి జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పాపిరెడ్డికి ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సందర్భంగా వాళ్ళు మాట్లాడుతూ...భువనగిరి జిల్లా కేంద్రంలో ఉన్న సి.ఎస్.ఎన్.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల భూములను రెడ్ క్రాస్ బ్లడ్ ఆసుపత్రికి కేటాయించవద్దని ప్రభుత్వ జూనియర్



కళాశాల భూములు కళాశాల అభివృద్ధికి కళాశాల ఆట స్థలానికి గ్రంథాలయం సైన్స్ ప్రయోగశాలకు ఉపయోగించాలని రెడ్ క్రాస్ బ్లడ్ ఆసుపత్రికి వేరే ప్రభుత్వ భూములు చాలా ఉన్నాయి అని ఆ భూములను కేటాయించాలని,విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దని,ప్రభుత్వ జూనియర్ కళాశాల భూములు కళాశాలకు చెందిన భూములు కావున కళాశాల అభివృద్ధికి ఉపయోగించాలని, కళాశాల భూములను కాపాడాలని,ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐగా డిమాండ్ చేస్తున్నాము లేని ఎడలా విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు ఈర్ల రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పంట పెట్టుబడి సహాయానికి బాసటగా రైతు భరోసా పథకం...

**- నేటి వరకు (సోమవారం) 260.80 కోట్ల నిధులు రైతుల ఖాతాల్లో జమ.**
**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 23 (నిజం చెపుతాం) వర్షాకాలం సీజన్ ను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద రైతులకు నిధులు అందజేస్తోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. రైతు భరోసా నిధుల జమ ప్రక్రియ దాదాపు పూర్తి కావస్తుందని అన్నారు.సోమవారం నాటికి నిర్మల్ జిల్లాలో మొత్తం రూ.260.80 కోట్ల రైతు భరోసా నిధులు విజయవంతంగా రైతుల ఖాతాల్లో జమ అయ్యాయన్నారు. జిల్లాలో ఉన్న మొత్తం 1,86,400 మంది రైతుల్లో 1,85,116 మంది ఖాతాల్లోకి డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ ( డి బి టి) ద్వారా నిధులు చేరాయని వివరించారు. మిగిలిన అతి కొద్దిమంది రైతులకు త్వరలోనే నిధులు జమ కానున్నట్లు తెలిపారు. రైతులకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు, వ్యవసాయ ఉత్పాదకతను



పెంచడం ఈ పథకం లక్ష్యమని పేర్కొన్నారు. పెట్టుబడి భారం తగ్గడం వల్ల రైతులకు ఎంతో మేలు కలుగుతుందని పేర్కొన్నారు. చివరి గుంట భూమి వరకు రైతులకు రైతు భరోసా అందించడమే ప్రభుత్వ ధ్యేయం అని కలెక్టర్ స్పష్టంచేశారు. పంట పనుల ప్రారంభానికి ముందే నిధులు జమ కావడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు.

# రోహింగ్యాలను వెంటనే అరెస్టు చేయాలి

చౌటుప్పల్,జూన్23 (నిజం చెపుతాం):తెలంగాణ రాష్ట్రంలోని యాదాద్రి భువనగిరి జిల్లాలో రోహింగ్యాలు ఎలాంటి ఆధార్ కార్డులు లేకుండా కొన్ని ప్రార్థన మందిరాలలో తలదాచుకొని ఉంటున్న సంఘ విద్రోహులను గుర్తించి,వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపాలని శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బాతరాజు వెంకటేష్,పూస శ్రీనివాసులు డిమాండ్ చేశారు.సోమవారం రోజు స్థానిక చౌటుప్పల్ ఏసిపి పటోళ్ల మధుసూదన్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చి, మాట్లాడారు.పాకిస్తాన్ తో యుద్ధం జరిగిన సమయం నుండి నేటి వరకు అక్కడక్కడ ప్రార్థన మందిరాలలో సంఘవిద్రోహులు బస చేస్తున్నారని తెలిపారు.వారిని దేశభక్తులైన భారత పౌరులు కూడా గమనించి,గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాంపాక మహేష్ కుమార్,గంధమల్ల ముత్యాలు,కార్యాలయ ప్రముఖ



అన్నెబోయిన శివ, హైదరాబాద్ నగర అధ్యక్షులు గౌటీ గణేష్,ప్రధాన కార్యదర్శి అ్రేపు వంశీధర్ తదితరులు పాల్గొన్నారు.

# మేఘాన్న అభయస్తం ద్వారా ఆర్థిక సహాయం

**- పందెం సుఖేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు**

ఏదుల మండలం రిపోర్టర్ జూన్ 23 (నిజం చెపుతాం)ఏదుల మండల కేంద్రంలో పిల్లెల్ల గంగరాములు పరిస్థితిబాగా లేక అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. ఈ విషయాన్ని ఏదుల మండల కాంగ్రెస్ నాయకులు పందెం సుఖేందర్ రెడ్డి కి తెలుపగా, ఆయన మన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా,ఎమ్మెల్యే మానవతా దృక్పథంతో స్పందించి బాధిత కుటుంబానికి మేఘాన్న అభయస్తం ద్వారా 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమములో,ఎన్ ఎస్ యు ఐ గోపాల్పేట్ మండల అధ్యక్షులు జానకిరాముడు యాదవ్, ఎద్దుల జనార్దన్ రెడ్డి,మాజీ సీనియర్ వార్డు సభ్యులు శేషిరెడ్డి,బొల్లె వెంకటయ్య,మాజీ వార్డు నెంబర్



మునేష్ కుందేళ్ల కురుమయ్య, రాములు, పెంటయ్య, మరియు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ పరివర్తన కార్యక్రమం నిర్వహించిన సీఐ రాజశేఖర్

నకిరేకల్ జూన్ 23( నిజం చెపుతాం ) నకిరేకల్ పట్టణంలోని శాస్త్ర స్కూల్ లో ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు మిషన్ పరివర్తన లో భాగంగా స్కూల్ పిల్లలతో మొక్కలు నాటించడం జరిగింది ఈ కార్యక్రమంలో సీఐ రాజశేఖర్ మాట్లాడుతూ మొక్కలు వాటి ఆవశ్యకతను గురించి అలాగే సమాజంలో సోషల్ మీడియా ప్రభావం విద్యార్థులపై ఎంత మేరకు పడుతుంది దాని వలన ఉన్న లాభ నష్టాలను విద్యార్థులకు వివరించారు ఇట్టి కార్యక్రమంలో స్టేషన్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ ఎస్సై లచ్చిరెడ్డి సిబ్బంది పాఠశాల ప్రిన్సిపల్ సరితా రెడ్డి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు లు తదితరులు పాల్గొన్నారు



# అక్రమంగా పశువుల రవాణా చేస్తున్న వాహనం పట్టివేత

చౌటుప్పల్,జూన్23 (నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల పరిధిలోని తూప్రాన్ పేట గ్రామ పరిధిలో చౌటుప్పల్ పోలీసులు వాహనాలను తలఖీ చేస్తుండగా ఆదివారం అర్ధరాత్రి దాదాపు 1:15 గంటల సమయంలో టీజీ29టీ4720 నెంబర్ గల బొలెరో వాహనాన్ని తనిఖీ చేయగా అందులో ఐదు ఆవులు,ఐదు ఎద్దులు ఉన్నట్లు తెలిపారు.చివ్వేంల మండలం మువ్వ నాయక్ తండ కు చెందిన డ్రైవర్ లకావత్ నాగేశ్వర్ ను ప్రశ్నించగా ధరావత్ రమేష్ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా కొమ్మినేనిపల్లి సంతలో ఈ పశువులను కొనుగోలు చేసి,హైదరాబాదులోని తబేలాలకు తరలిస్తున్నామని తెలిపాడు.దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# పలువురిని పరామర్శించిన రావుల...



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 23(నిజం చెపుతాం) వనపర్తి పట్టణ కేంద్రంలో రావుల పర్యటన చేశారు. మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ మాతృమూర్తి కాగితాల.బాలమ్మ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిమాజీ కౌన్సిలర్ కాగితాల.లక్ష్మీనారాయణ మాతృమూర్తి కాగితాల.బాలమ్మ అనారోగ్యంతో బాధపడుతూ నేడు స్వర్గస్తులైనారు.విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి ఆసుపత్రికి చేరుకొని కాగితాల.బాలమ్మ పార్థివదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.రెడ్డిబీడి కృష్ణారెడ్డి సతీమణి రంగాపురం.లక్ష్మీదేవమ్మ దశదినఖర్మ సందర్భంగా ఆమే చిత్రపటానికి పూలమాలు సమర్పించి నివాళులు అర్పించారు.మాజీ కౌన్సిలర్ హెచ్.ఎన్.కుమార్ తల్లి సుభద్రమ్మ ఇటీవల మరణించారు.వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరమార్శించినారు.బచ్చు రాము తండ్రి శంకరయ్య ఇటీవల మరణించారు వారి ఇంటికి రావుల వెళ్లి పరమార్శించారు.రావుల చంద్రశేఖరరెడ్డి వెంట గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్ నందిమల్ల అశోక్,ఉంగ్లం. తిరుమల్,జాత్రు నాయక్,నీలస్వామి,యుగంధర్ రెడ్డి,నందిమల్ల.రమేష్,ఎం.డి.గౌస్, సయ్యద్.జమీల్, ముద్దుసార్,ఖాదర్, బండారు.గోపాల్,యాదయ్య, ఆర్.కె.రవి సాగర్,మేస్త్రీ.శ్రీనివాసులు,తోట.శ్రీను తదితరులు ఉన్నారు.నందిమల్ల.అశోక్ జిల్లా మీడియా కన్వీనర్



# ఏదుల గ్రామ యువకులకు అండగా పందెం సుఖేందర్ రెడ్డి

- ఏదుల గ్రామ యువకులకు అండగా పందెం సుఖేందర్ రెడ్డి
- ఏదుల గ్రామ యువకులకు భరోసానిస్తున్న పందెం
- సొంత ఖర్చులతో యువకులకు ఉచితంగా ఇన్సూరెన్స్
- నేనున్నానని భరోసా ఇస్తున్న పందెం...
- నిత్యం ప్రజలకు అందుబాటులో పందెం సుఖేందర్ రెడ్డి..





ఏదుల మండలం రిపోర్టర్ జూన్ 23 (నిజం చెపుతాం) ఏదుల గ్రామ యువకుల అందరికీ ముఖ్య విషయం 18/06/2026 రోజున మన ఊరి యువకుడు దాసరి మల్లయ్య తండ్రి గాలయ్య బైక్ యాక్సిడెంట్ లో చనిపోవడం జరిగింది అతనికి ఒక కుమార్తె ఇద్దరు కుమారులు భార్య మరియు తల్లి తండ్రి ఉన్నారు.అతను చనిపోవడం వల్ల వారి కుటుంబం చిన్న బిన్నమైంది చాలా ఆర్థిక ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఇలాంటిది ఎవరికి జరగకూడదని ముందు జాగ్రత్తగా అందరికీ భరోసాగా ఇన్సూరెన్స్ లాంటిది ఉంటే బాగుంటుందని మన ఊరి కాంగ్రెస్ నాయకులు పందెం సుఖేందర్ రెడ్డి ఆలోచించి ఊర్లో ఉన్నటువంటి 18 నుండి 30 ఏండ్లు వయసు ఉన్నవారందరికీ పోస్ట్ ఆఫీస్ ద్వారా రాయల్ సుందరం ఇన్సూరెన్స్ కంపెనీ నుండి యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్,10,00000/- 10 లక్షలు విలువ గల పాలసీ ఒక్కొక్కరికి, సుఖేందర్ రెడ్డి అన్న సొంత ఖర్చులతో చేయించదలిచినారు కావున యువకులందరూ సుఖేందర్ రెడ్డి గారి అభ్యర్థనను గౌరవించి నేడు ఉదయం 7:00 గంటలకు 24/06/26 రోజున సుఖేందర్ రెడ్డి అన్న వారి ఇంటి దగ్గరికి వచ్చి పాలసీలు చేయించుకోగలరు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9989865553

# ఏసిపి కిరణ్ కుమార్ సారును కలిసిన బంకల రవి





హైద్రాబాద్ జూన్ 23 (నిజం చెపుతాం) హైద్రాబాద్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కిరణ్ కుమార్ చారి సార్ ని పూల బొకేతో హైదరాబాద్ సాహితీ ఆఫీసు చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసిన నిజం చెపుతాం తెలుగు దినపత్రిక ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో బంకల రవీందర్,రాగిరి కేశవులు పాల్గొన్నారు.

# మైనర్లు వాహనాలు నడపరాదు...






## - వి.రజని జిల్లా న్యాయ సేవఅధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 23 (నిజం చెపుతాం)మైనర్లు వాహనాలు నడపరాదు అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి వి.రజని అన్నారు. సోమవారం కొత్తకోట మండలంలో అమడబాకుల గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది ఈ సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యి మాట్లాడారు. మైనర్లకు వాహనాలు ఇచ్చిన వాహన యజమానులపై కేసులు నమోదు అవుతాయని తెలియజేశారు. కార్యక్రమం ముఖ్య ఉద్దేశమైన చట్టాలను వివరించడంలో భాగంగా పోక్సో యాక్ట్ బాల్యవివాహాల చట్టం మోటార్ వెహికల్ యాక్ట్ బాల కార్మికుల చట్టం సైబర్ క్రైమ్స్ గురించి తెలియజేశారు ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు కార్యక్రమంలో సఖి లీగల్ కౌన్సిల్ డి కృష్ణయ్య, కేజీబీవీ ప్రధానోపాధ్యాయురాలు చందన, జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి





## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 23 (నిజం చెపుతాం)సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనప కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డి ఆర్ డి ఓ పి.డి ఉమాదేవితో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 90 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు.కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన జీవన శైలి కోసం ప్రతీ రోజూ సరిపడా నీరు త్రాగాలి: డా అడ్డాల...

## - స్థానిక రమణయ్యపేట వద్ద ఉన్న అడబాల ట్రస్ట్ వద్ద కాకినాడ ఐడిఎ ఆధ్వర్యాన
## - జాతీయ హైడ్రేషన్ దినోత్సవం (నేషనల్ హైడ్రేషన్ డే) సంధర్భంగా మన శరీర వ్యవస్థ కి నీరు త్రాగటం ఎంత అవసరమో డా అడ్డాల వివరించారు.



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) జూన్ 23 :-కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల మాట్లాడుతూ"ప్రతి సంవత్సరం జూన్ 23న జాతీయ హైడ్రేషన్ దినోత్సవం జరుపుకుంటారని, ఇది మన ఆరోగ్యాన్ని, శ్రేయస్సును కాపాడడంలో నీరు పోషించే ముఖ్యమైన పాత్రను తెలుసుకుంటామని అన్నారు.శరీరానికి హైడ్రేషన్ చాలా ముఖ్యం అని, ఎందుకంటే ఇది శరీరంలోని అనేక ముఖ్యమైన విధులను నిర్వహించడానికి సహాయపడుతుందని, తగినంత నీరు త్రాగడం వల్ల శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడంలో, కీళ్ళు మరియు కండరాల పనితీరును మెరుగుపరచడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో , బరువు తగ్గడంలో, మరియు పోషకాలను రవాణా చేయడంలో సహాయపడుతుందని తెలిపారు.మానవ శరీరంలో నీరు గణనీయమైన భాగాన్ని కలిగి ఉందని మరియు దాదాపు ప్రతి శారీరక పనితీరులో పాల్గొంటుందని , కణాలకు ఆక్సిజన్‌ను అందించడం వరకు ఉపయోగపడుతుందని అన్నారు.కానీ చాలా మంది వారి దైనందిన పనులలో ఉన్న సమయాభావం వలనఇప్పటికీ ప్రతిరోజూ తగినంత నీరు త్రాగరని, దీని వలన తలనొప్పి, అలసట, తలతిరగడం మరియు ఏకాగ్రత లేకపోవడం వంటి నిర్జలీకరణ లక్షణాలు కనిపిస్తాయని అన్నారు. జాతీయ హైడ్రేషన్ దినోత్సవం ఈ సమస్యలపై అవగాహన పెంచడానికి సహాయపడుతుందని, నిర్జలీకరణ సంకేతాలను గుర్తించడానికి మరియు రోజంతా తగినంత ద్రవాలు తాగేలా చూసుకోవడానికి ఆచరణాత్మక చిట్కాలను అందిస్తుందని,ముఖ్యంగా వేడి వాతావరణంలో లేదా శారీరక శ్రమ చేసే సమయాల్లో బాగా నీరు తీసుకోనెలా చుసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో కాకినాడ ఐడిఎ సభ్యులు , అడబాల రత్న ప్రసాద్,నిమ్మకాయల వెంకటేశ్వర రావు,ప్రసాద్ రెడ్డి,మహిళలు పాల్గొన్నారు.

# బాధ్యతారహితంగా నిర్మాణ పనులు...





## - నిరసన తెలిపిన మాజీ కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 23 (నిజం చెపుతాం)తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ నిధుల ద్వారా గత ప్రభుత్వంలో 55కోట్లతో మంజూరైన సిసి రోడ్డు మురుగు కాలువల నిర్మాణ పనులలో 33, 23, 24,వార్డు మధ్యలో గల సిసి రోడ్డు నిర్మాణంలో రోడ్డు నిర్మాణం చేసిన వెంటనే వాహనాలు తిరగకుండా అడ్డంగా భారీ గేట్స్ కట్టమని, కాంట్రాక్టర్కు అధికారులకు అనేకమార్లు చెప్పిన అడ్డం ఏమీ వేయకుండా రోడ్డుపై వాహనాలు ఆటోలు ట్రాక్టర్లు తిరుగుతా ఉంటే రోడ్డు త్వరగా శిథిలావస్థకు వెళుతుందని, చెప్పిన పట్టించుకోలేదు. అధికారుల పర్యవేక్షణ లేదు సైట్ ఇన్స్పెక్టర్ లేదు కాంట్రాక్టర్ ఇష్టం వచ్చినట్లు రోడ్డు నిర్మాణం చేయడం పట్ల మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఆవేదన వ్యక్తం చేస్తూ, కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం అవుతుందని అధికారులకు కాంట్రాక్టర్కు తెలియజేసిన స్పందించకపోవడంతో రోడ్డు నిర్మాణానికి అడ్డంగా కూర్చొని నిర్లక్ష్యంగా జరుగుతున్న నిర్మాణ పనుల దగ్గర నిరసన తెలుపుతూ మునిసిపల్ కమిషనర్ కి ఫోన్ ద్వారా సమాచారం తెలియజేస్తే వెంటనే సైట్ ఇన్స్పెక్టర్ శేఖర్ ని పంపించి వెంటనే ట్రాక్టర్ ద్వారా మట్టి కుప్పలను అడ్డంగా ఏర్పాటు, చేయడంతో నిర్మాణ పనులను కొనసాగించడం జరిగింది.

# నిత్య పెళ్లికూతురు 12 పెళ్లిళ్లు చేసుకున్న యువతీ...



BETHI VEERA DURGA NEELIMA

కోనసీమ జిల్లా అమలాపురం నిజం బ్యూరో( రామరాజు) జూన్ 23 :- నిత్య పెళ్లికూతురిపై అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ కృష్ణరావుకు బాధితులు ఫిర్యాదు...12 పెళ్లిళ్లు చేసుకున్న నిత్య పెళ్లి కూతురిపై జిల్లా ఎస్పీ కృష్ణారావుకు సోమవారం బాధితులు ఫిర్యాదు చేశారు. రామచంద్రపురం గ్రామానికి చెందిన బేతి వీర దుర్గ నీలిమ, ఆమె తల్లి బేతి వీరలక్ష్మి, రామకృష్ణ, కళ్యాణ్ లు ఆర్థిక స్థిరత్వం కలిగి విడాకులు తీసుకున్న పురుషులను టార్గెట్ గా చేసుకుని మోసం చేస్తున్నారు. సెక్షన్ 498 కేసులు ఎదుర్కొంటున్న పురుషులు వీరు చేసిన మోసాలకు బలవుతున్నారు. విడాకులు తీసుకుని డిప్రెషన్ లో ఉన్న పురుషులకు మాయ మాటలు చెప్పి వివాహం వరకు తీసుకువెళతారు. ఈ లోపు వారి నుండి అందినకాడికి డబ్బును దోచుకుంటారు. బాధితులు తిరగబడితే తప్పుడు కేసులు పెట్టి వేధించేవారన్నారు. ఈ విధంగా రాష్ట్రంలోని పలు జిల్లాలకు చెందిన 12 మంది పురుషులను మోసం చేసి లక్షల్లో డబ్బులు వసూలు చేసుకుని పరారయ్యారు. ఇటీవల నిత్య పెళ్లి కూతురు బేతి వీర దుర్గా నీలిమపై కేసులు నమోదు కావడంతో బాధితులు ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నారు. సోమవారం నరసాపురం, పాలకొల్లు, కొవ్వూరు పట్టణాలకు చెందిన ముగ్గురు బాధితులు జిల్లా ఎస్పీ కృష్ణారావును కలిసి ఫిర్యాదు చేశారు.

# ప్రవేట్ ఉద్యోగ సంఘాల రాష్ట్ర,జిల్లా స్థాయి కమిటీలు

## - ప్రవేట్ ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు "గంధం రాములు



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 23 (నిజం చెపుతాం)తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం రాష్ట్ర మరియు జిల్లా కమిటీలు నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు "గంధం రాములు రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు డా.టంకరి శివప్రసాద్ యాదవ్ చేతుల మీదుగా నియామకపత్రం అందజేయడం జరిగింది. రాష్ట్ర ఈసీ మెంబర్ గా "లాల్కోట మహేష్ గౌడ్", హైదరాబాద్ జిల్లా కార్యదర్శిగా "వి.శివప్రసాద్", ఉపాధ్యక్షులుగా "వి.కృష్ణ గౌడ్", మహిళా ఉపాధ్యక్షురాలుగా "యాసం ప్రతిభ పటేల్", రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా అదిరాల గౌతమ్ సింగ్, నారాయణపేట జిల్లా కార్యనిర్వాక అధ్యక్షులుగా "కే.ప్రవీణ్", ఉపాధ్యక్షులుగా "బి.తిమ్మయ్య", సోషల్ మీడియా ఇంచార్జిగా ఎన్.వెంకటేష్ గౌడ్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులుగా "ఎం.మహిపాల్ నాయక్", మహబూబ్నగర్ జిల్లా ఉపాధ్యక్షులుగా గాదిరాజు సంతోష్ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలుగా శ్రీవల్లి, సోషల్ మీడియా ఇంచార్జిగా బాబూ జగ్జీవన్ రావు(మైక్) లను నియమించడం జరిగింది. అనంతరం నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ "తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ" హక్కుల కోసం పోరాడుతున్నారు.

# కలెక్టర్ కార్యాలయానికి 335 అర్జీలు....

కాకినాడ, జూన్ 23 (నిజం ప్రతినిధి):వివిధ సమస్యల పరిష్కార నిమిత్తం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం అందివ్వాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జేసీ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డీ.పెద్దిరాజు, ఎస్ఎస్ఏ పీవో వేణుగోపాల రావు ఇతర అధికారులతో కలిసి హాజరై, జిల్లా చుట్టుప్రక్కల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డులోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, తల్లికి వందనం ఆన్ లైన్ సమస్యలు వంటి అంశాలకు చెందిన మొత్తం 335 అర్జీలు అందాయి. ఈ





సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్..మాట్లాడుతూప్రజలలో సంతృప్తి స్థాయిని పెంచేలా పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారించాలన్నారు.పరిష్కరించిన దరఖాస్తులను జిల్లా అధికారి ఆడిటింగ్ చేయాలని ఆయన సూచించారు. జిల్లా స్థాయి అధికారి ఆడిట్ చేసి నివేదిక పంపించిన తర్వాత వాటిని రాష్ట్రస్థాయిలో ఆడిట్ కి పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. రీ ఓపెన్ అయ్యే దరఖాస్తుల పట్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన అర్జీదారులు తమ అర్జీలను (మీకోసం.ఏపీ.జివోవి.ఇన్) వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్జీదార్లు తమ యొక్క అర్జీల నమోదు, అర్జీల ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి టోల్ ఫ్రీ నెంబర్ 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ యువత పోరు...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) జూన్ 23:- వై.యస్.ఆర్ సీపీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు కాకినాడ సిటీ మాజీ శాసన సభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా అధ్యక్షతన యువత పోరు కార్యక్రమం కాకినాడ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ చేసి కలెక్టర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా యూత్ వింగ్ అధ్యక్షులు, లినియోజకవర్గ యూత్ అధ్యక్షులు మరియు మాజీ ఎంపీ వంగా గీత విశ్వనాథ్,కాకినాడ సిటీ అధ్యక్షురాలు సుంకర శివ ప్రసన్నవిద్య సాగర్,వై.యస్.ఆర్ సిపి రాష్ట్ర మహిళ విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి,రాష్ట్ర మహిళా విభాగం జనరల్ సెక్రెటరీ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, కాకినాడ జిల్లా వివిధ పదవుల్లో ఉన్న అధ్యక్షులు,నియోజక వర్గంలో ఉన్న అధ్యక్షులు మరియు పార్టీ అభిమానులు,మాజీ కార్పొరేటర్లు,నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగుల నిరసన...

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) జూన్ 23:- ఉద్యోగుల బదిలీలలో హేతుబద్ధీకరణకు సంబంధించిన జీవోలపై స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సచివాలయ ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు.స్థానిక కాకినాడ మునిసిపల్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ స్థానిక సంస్థలలో ( యు ఎల్ బి లు)జిఎస్ డబ్ల్యూఎస్ వ్యవస్థ కింద పనిచేస్తున్న ఉద్యోగులు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవోలకు సంబంధించి పలు సమస్యలు ఎదురౌతున్నాయన్నారు. ఉద్యోగులు తమ స్వస్థల మండలంలో పనిచేయడాన్ని నిషేధిస్తుందని, ఇది యూఎల్బీ ప్రాంతాలలో తీవ్ర ఇబ్బందులను కలిగిస్తోందన్నారు. పట్టణ ఉద్యోగులకు మండల్ కాకుండా స్థానిక వార్డును బదిలీలకు యూనిట్గా పరిగణించాలని కోరారు.మిగులు సిబ్బందిని ఎలా గుర్తించి నిర్వహిస్తారనే దానిపై జీవోలో స్పష్టత లేదన్నారు. పారదర్శక ప్రమాణాలు లేకుండా డిప్యుటేషన్లు జరగవచ్చనే ఆందోళన ఉందని,పూర్తి హేతుబద్ధీకరణతో మార్గదర్శకాలు జారీ చేసిన






తర్వాత మాత్రమే బదిలీలను ప్రారంభించాలన్నారు. చాలా మంది ఉద్యోగులు ఐదు సంవత్సరాలకు పైగా సర్వీస్ పూర్తి చేసి పదోన్నతి అవకాశాల కోసం ఎదురు చూస్తున్నారన్నారు.బదిలీలు ప్రారంభించే ముందు పెండింగ్లో ఉన్న డీఏ బకాయిలు, నోషనల్ ఇంక్రిమెంట్లు మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాలను విడుదల చేయాలని కోరారు.బదిలీలు సీనియారిటీ ఆధారంగా పారదర్శక పద్ధతిలో జరగాలని, సిఫార్సు లేఖలు లేదా ఇతర అనధికారిక కారకాల ప్రభావంతో కాదన్నారు.రెండు రోజుల్లో స్పష్టత లేనప్పుడు, ఉద్యోగులు పెన్-డౌన్ సమ్మెలు వంటి శాంతియుత నిరసన చేస్తామన్నారు.అనంతరం మునిసిపల్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పలువురు వార్డు సెక్రటరీలు,అడ్మినిస్ట్రేషన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## "టీబీ ముక్త్ భారత్" పోస్టర్ ను ఆవిష్కరించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి




నిజం చెపుతాం న్యూస్ అనపర్తి జూన్23 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం అనపర్తి ఏరియా ఆసుపత్రిలో "టీబీ ముక్త్ భారత్" పోస్టర్ ను స్థానిక శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆవిష్కరించి, ప్రభుత్వం "టీబీ ముక్త్ భారత్" ద్వారా టీబీ ని అరికట్టాలని ప్రయత్నం చేయడం జరుగుతుందని, దానికి డాక్టర్స్ పేసెంట్స్ కి అవగాహన కల్పించి వారికి సరైన వైద్య సదుపాయాలను కల్పించి టీబీ ని నివారి%శీ%చాలని డాక్టర్స్ ని కోరారు ఈ కార్యక్రమంలో అనపర్తి టౌన్ ఎన్డీఏ నాయకులు, వైద్యులు, వైద్యేతర సిబ్బంది, హెచ్ డి ఎస్ సభ్యులు పాల్గొన్నారు.

# డీఎంహెచ్వో ఆఫీస్ ను ముట్టడించిన ఆశా వర్కర్లు

### - సంక్షేమం కోరారు, పని ఒత్తిడి తగ్గించాలని ఉద్యమించిన ఆశాలు.

కాకినాడ, జూన్ 23 (నిజం ప్రతినిధి): ఆశా కార్యకర్తలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ ముట్టడి నిర్వహించారు.ఈ ముట్టడిని ఉద్దేశిస్తూ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు జి.బేబిరాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ, సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషబాబ్జి మాట్లాడుతూ,ఎన్నికల ముందు చిరుద్యోగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చి నేడు కూటమి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. ఆశా కార్యకర్తలకు తల్లికి వందనం మరియు కుటుంబంలో వృద్ధులకు వృద్ధాప్య పెన్షన్, వికలాంగ పెన్షన్, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్స్ కి గర్భిణీ నమోదుల టార్గెట్ పెట్టరాదని, టార్గెట్లు చేయకపోతే శాలరీలు వెయ్యమనే అధికారుల వేధింపులు ఆపాలని, టిబి, లెప్రసీ, ఎన్సిడి లాంటి ఆన్లైన్ లింకులతో సర్వేలు, ఫీవర్ సర్వేలు ఆపాలని, ప్రభుత్వం నాసిరకమైన ఫోన్లు మార్చి కొత్తఫోన్లు ఇవ్వాలని, ఆన్ లైన్ రికార్డులు నమోదు, రివ్యూలు






ఆపాలని, ఆశాల చేత చేయిస్తున్న అదనపు పనికి అదనపు వేతనం చెల్లించాలని, ప్రతీ నెలా జిల్లా అధికారులతో జాయింట్ మీటింగ్ పెట్టి సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. సంక్షేమ పథకాలు అమలుకు ఆటంకంగా ఉన్న సి ఎఫ్ ఎం ఎస్ నమోదును రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మార్పు చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమించాల్సి వస్తుందని హెచ్చరించారు. ధర్నా చేసిన ప్రతిసారి అధికారులు అన్ని సమస్యలు పరిష్కరిస్తామని చెప్పడం మినహా ఆచరణలో పరిష్కారం కనబడడం లేదని ఇది మిలిటెంట్ పోరాటాలకు దారితీస్తుందని హెచ్చరించారు.అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా డీఎంహెచ్వో నరసింహనాయక్ అందించగా ఆయన స్పందిస్తూ ఆశా కార్యకర్తలకు టార్గెట్లు అనేవి ఏవి ఉండవని, అధికారులు ఎవరైనా టార్గెట్లు విధిస్తే చర్యలు తీసుకుంటామని, అధికారులకు రాతపూర్వక ఆదేశాలు ఇస్తామని, ఈ వారంలోనే అధికారులతో జాయింట్ మీటింగ్ ఏర్పాటుచేస్తామని, సంక్షేమ పథకాల అమలు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు అంకాడి పద్మావతి, జిల్లా కోశాధికారి నొక్కు లలిత, రాయుడు నాగలక్ష్మి, ఎం.బేబి, ఎం.లక్ష్మీ, సిహెచ్. వెంకట లక్ష్మీ, ఎల్.దుర్గాదేవి, సిఐటియు వర్కింగ్ కమిటీ సభ్యులు షేక్ పద్మ, అనంతలక్ష్మి నగర అధ్యక్షురాలు భారతిప్రియ, నాయకులు లక్ష్మీ, వరలక్ష్మి, నాగలక్ష్మి, వేణి తదితరులు పాల్గొన్నారు.

## పూలే విగ్రహ పునః ప్రతిష్టపాన కోసం వినతి



జడ్చర్ల మే 23, (నిజం చెపుతాం)పూలే విగ్రహ పునః ప్రతిష్టపాన కు18లక్షలబడ్జెట్ కేటాయించాలని బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బర్గుపల్లి కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమంలో జడ్చర్ల తహసిల్దార్ నర్సింగ్ రావు కుమెమోరాండం అందజేసిన అనంతరం బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ జడ్చర్ల పట్టణం లోని సిగ్నల్ గడ్డ ప్రాంతంలో గలఇందిరగాంధీ,నెహ్రూ, శ్రీకాంతా చారీ, అంబేద్కర్, విగ్రహలతో పాటు పైలాన్ దిమ్మె ను తరలించి ఇతర ప్రదేశంలో పునః స్థాపన చేయడానికి లక్షల రూపాయలను కేటాయించిన జాతీయ రహదారుల శాఖ అధికారులు పూలే విగ్రహ తరలింపు, పునః స్థాపన కు కేవలం 61,142రూపాయలు కేటాయించి, మహనీయుని అవమానపరిచి బీసీల మనో భావాలను బంగపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు, సమసమాజ నిర్మాణం కోసం, అణగారిన ప్రజల జీవితాల్లో చీకట్లు తొలగించి, అక్షర జ్యోతి వెలిగించిన మహనీయులు మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహ తరలింపు పునః స్థాపనకు కేటాయించి న బడ్జెట్ పై సంబంధిత అధికారులు పునరాలోచించి 18లక్షల రూపాయల బడ్జెట్ కేటాయించి సమచిత స్థానంలో పూలే విగ్రహాన్ని ఆవిష్కరించాలని, కోరారు, లేని యెడల, బీసీ జాగృతి సేన మరియు ప్రజా సంఘాలఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామనిహెచ్చరించారు.ఈ కార్యక్రమం లో, రజక సంఘం జాతీయ అధ్యక్షులు, నడిమింటి శ్రీనివాస్, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, వడిత్య రమేష్ నాయక్, ఫకీర్ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఫకీర్ జహంగీర్ పాషా, బీసీ జాగృతి సేన మండలఅధ్యక్షులు గొడుగు నర్సిములు, కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి లింగం పేట్ శేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్, మండలప్రచారకార్యదర్శి రాములు, పట్టణప్రధాన కార్యదర్శి వెంకటేష్, మండలసహాయకార్యదర్శి చెన్నయ్య, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద ముస్లిం యువతి వివాహానికి విహెచ్ఆర్ ఫౌండేషన్ చేయూత..!





రామగుండం జూన్ 23, (నిజం న్యూస్) రామగుండం నియోజకవర్గంలో పేదవారికి అండగా నిలుస్తున్న వ్యాళ్ళ హరీష్ రెడ్డి. బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ళ హరీష్ రెడ్డి రామగుండం నియోజకవర్గంలోని, నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా ఆదుకుంటూ..అండగా నేనున్నానని నిలుస్తున్నారు.ఈ మేరకు సోమవారం రామగుండం కార్పొరేషన్ ఎనిమిదవ డివిజన్ పరిధిలో నిరుపేద ముస్లిం కుటుంబం సయ్యద్ ఖాసిం లారీ డ్రైవర్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అనారోగ్యంతో ఇంటికే పరిమితమైన, సయ్యద్ ఖాసిం కుమార్తె షిఫానా అంజుమ్ అనే యువతి వివాహానికి ఆర్థిక సహాయాన్ని అందించాలని,విహెచ్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాళ్ళ హరీష్ రెడ్డి ఆదేశాలతో,బిఆర్ఎస్ నియోజకవర్గ అధికారం ప్రతినిధి ఎండి జాహిద్ పాష ఆధ్వర్యంలో.. ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ ఎన్ వి రమణారెడ్డి,మాజీ కో ఆప్షన్ సభ్యురాలు తస్నీం భాను హాజరై యువతి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రామగుండం నియోజకవర్గంలోని నిరుపేద కుటుంబాలకు ఎలాంటి ఆపద వచ్చినా,ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా నేనున్నానంటూ విహెచ్ ఆర్ ఫౌండేషన్ ద్వారా,అండగా వ్యాళ్ళ హరీష్ రెడ్డి నిలుస్తున్నారని అన్నారు.రాబోయే రోజుల్లో ఈ ప్రాంత అభివృద్ధిపై కూడా ప్రత్యేక దృష్టి సారించి అందరికి అండగా నిలవాలని ఆకాంక్షిస్తూ..వారికి పేద ప్రజల పక్షాన నిలిచేందుకు భగవంతుడు అష్ట ఐశ్వర్యాలు కల్పించాలని,ఈ సందర్భంగా హరీష్ రెడ్డికి యువతి కుటుంబ సభ్యుల తరఫున ధన్యవాదాలు తెలిపారు.ఇంకా ఈ కార్యక్రమంలో.. మునుకుంట్ల కృష్ణస్వామి,పొలాడి శ్రీనివాసరావు,డాక్టర్ కరుణాకర్,బోట్ల పోచం,నడిపెల్లి సాయి, అడ్డగట్ల గోపి,సయ్యద్ అక్బర్,నూతి రాజ్ కుమార్,సజ్జు,ఆరిఫ్, యాకూబ్,కరీం.కోహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# డప్పు సప్పులతో బడికి పంపిన తల్లిదండ్రులు

మహబూబాబాద్, జూన్, 23, టౌన్ రిపోర్టర్,హెచ్ ప్రవీణ్ (నిజం న్యూస్)ప్రభుత్వ పాఠశాలలో తమకూతురూ నీ జాయిన్ చేసి ఆదర్శంగా నిలిచిన కంబాలపల్లిసత్యనారాయణ– ఉమారాణి దంపతులు,పండుగ వాతావరణంలో బ్యాండు, కళాకారుల డబ్బు విన్యాసాల మధ్య పాఠశాలకు పంపిన సందర్భం మహబూబాబాద్ జిల్లా కంబాలపల్లి గ్రామానికి చెందిన సత్యనారాయణ – ఉమారాణి, దంపతుల ఏకైక గారాలపట్టి భవిష్య పటేల్ ను తమ సొంత గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో జాయిన్ చేసి యావత్ గ్రామానికి జిల్లాకి ఆదర్శంగా నిలిచారు, తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం జరిగింది అందులో భాగంగానే జిల్లాలో మిషన్ మూడు లో విద్యాశాఖ జిల్లా యంత్రాంగం గ్రామ గ్రామాన ఈ కార్యక్రమం నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించారు విద్యకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలలో అత్యున్నత ప్రమాణాలతో సాంకేతిక పరిజ్ఞానం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డిజిటల్ క్లాసులు అత్యుత్తమ ప్రతిభ కలిగిన ఉపాధ్యాయులు పరిశుభ్రమైన తరగతి గదులు డైనింగ్ హాల్ తదితర సౌకర్యాలు కల్పించడం జరిగింది, అందులోనూ రాష్ట్రంలోనే మహబూబాబాద్ జిల్లా 10వ తరగతి పరీక్షల్లో మొదటి స్థానంలో ఉన్నది అందుకు ఆకర్షితులై సొంత గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో తమ కుతురిని జాయిన్ చేసి స్థానిక కుటుంబ బంధ విలువలు తో కూడిన విద్య ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఉంటాయని గమనించిన సత్యనారాయణ దంపతులు ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న తమ కూతురు భవిష్య పటేల్ ను తమ గ్రామంలోని పాఠశాలలో జాయిన్ చేపించి పాఠశాల అభివృద్ధి కోసం 20 వేల రూపాయల నగదు రూపాయల జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి కి అందజేసి ఆదర్శంగా నిలిచారు, కొలిశెట్టి సత్యనారాయణ, సాంస్కృతిక సారధి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా, పలు సేవ సామాజిక కార్యక్రమాల లో చురుకుగా పాల్గొని వ్యక్తి గా ఉన్నారు, వారిని స్ఫూర్తిగా తీసుకొని అచ్చ ప్రశాంత్, ప్రియాంక తమ కూతురు సుభిక్ష, తన తోటి మిత్రుల పిల్లలను కూడా జాయిన్ చేశారు, పిల్లలకు నోట్ బుక్స్ పెన్నులు టీ షర్ట్లు బహుకరణగా అందజేశారు, వారికి పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు పూలమాలలు వేసి బొకేలు అందజేసి




పాఠశాలకు ఆహ్వానించారు ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ గారి సూచనల ప్రకారం జిల్లాలో బడిబాట కార్యక్రమం గ్రామ గ్రామాన వాడ వాడన నిర్వహించి ప్రతి ఒక్కరి సహకారంతో అందరికీ అవగాహన కల్పించి ప్రభుత్వ బడుల ఆవశ్యకత పై ఆయన వివరించారు కావున జిల్లాలోని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ చేయించి మంచి భవిష్యత్తుకు మార్గదర్శకులుగా నిలవాలని ఆయన సూచించారు బీసీ, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నరసింహ స్వామి మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని సంక్షేమ వసతి గృహాలలో నాణ్యమైన డైట్ మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టిక ఆహారం అందించడం కాస్మోటిక్ చార్జీలు పెంచి అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని జిల్లాలో కలెక్టర్ గారి ఆదేశాల ప్రకారం విద్యాశాఖకు ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షించి పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించడం జరిగిందని ప్రభుత్వ బడుల్లో అత్యున్నత ప్రమాణాలతో బోధనలు జరుగుతున్నాయని ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త శ్రీనివాస్, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ పూర్ణచందర్ పరిమళ, మైస శ్రీనివాస్, ఉప్పలయ్య, లక్ష్మి, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డయేరియా వ్యాధి బారిన పడకుండా ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) జూన్ 23: భూపాలపల్లి ఐడిఓసి కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో స్టాప్ డయేరియా 2025 క్యాంపెయిన్ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0–5 సంవత్సరాల చిన్నారులు ఈ అతిసార వ్యాధి బారిన పడే అవకాశం ఉందని, వారి విషయంలో ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అంగన్ వాడి కేంద్రాలు, పాఠశాలల్లో చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రత, వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని, క్రమం తప్పక చేతులు పరిశుభ్రం చేసుకోవాలని సూచించారు. సురక్షిత మంచినీరు తీసుకోవాలని సూచించారు. నిల్వ ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల డయేరియా ప్రబలే అవకాశం ఉందని తెలిపారు. డయేరియా నివారణ చర్యల్లో శుద్ధినీటి సరఫరా, హైజిన్ మెరుగుదల, ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ, అవగాహన కార్యక్రమాలపై ప్రత్యేక ఫోకస్ చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, ఆశా సూపర్వైజర్లు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ క్యాంపెయిన్ ద్వారా పిల్లలు, గర్భిణీలు, వృద్ధుల్లో డయేరియా కేసులు పూర్తిగా తగ్గించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా 5 సంవత్సరాలు వయస్సున్న పిల్లల ఆరోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పారిశుధ్యం, వ్యక్తి గత పరిశుభ్రతతో పాటు తరచూ చేతులను సబ్బుతో కడగాలని సూచించారు. నిల్వ ఉంచిన ఆహారాలు తినొద్దని, పరిశుభ్రమైన మంచినీరు త్రాగాలని తెలిపారు. డయేరియా వ్యాధి సోకితే తక్షణమే వైద్యుల ను సంప్రదించి వైద్య సేవలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డీఈఓ రాజేందర్, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, బిసి సంక్షేమ అధికారి క్రాంతి కిరణ్, ఆర్డిఓ రవి, వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ శ్రీదేవి ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తు, మాదక ద్రవ్యాల వినియోగం యువత ఎదుగుదలకు గొడ్డలి పెట్టు. వాటి నిర్మూలన యోగాతో కూడిన జీవన విధానంతోనే సాధ్యం

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

ఏటూరునాగారం(ములుగు) జూన్23 నిజం చేపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:శనివారం జిల్లా కేంద్రం లోని గిరిజన భవన్ లో వైద్య %ద% ఆరోగ్య శాఖ, ఆయుష్ శాఖ మరియు మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ లు సంయుక్తంగా జిల్లా కేంద్రంలోని గిరిజ భవన్ లో అంతర్జాతీయ యోగా దశాబ్ది ఉత్సవ కార్యక్రమాలు మరియు "నషా ముక్త్ భారత్ అభియాన్" వారోత్సవాల ప్రారంభ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారితో ముందుగా యోగా ట్రైనర్ గారి నేతృత్వం లో యోగా కి సంబంధించిన వివిధ ఆసనాలు వేయించడం జరిగింది. అనంతరం వివిధ రకాల దయ మెళకువలను నేర్పి జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ దివాకర ముఖ్య అతిథిగా హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకరమనిషి ఆధునికంగా ఎంత అభివృద్ధి చెందినా తను ఏంటి అన్నది తెలుసుకోలేక పోతున్నాడని, అసలు మనం అంటే ఏంటి, మనిషి మనిషిగా బ్రతకాలంటే పాటించవలసిన జీవన విధానం ఏంటి అనేది యోగా మనకు నేర్పుతుందని అన్నారు. ప్రేమ, సహనం, శాంతం, అహింస వంటి ఎన్నో గొప్ప గుణాలను యోగా మనకు నేర్పుతుందని అన్నారు. ధ్యానం చేయడం వలన మన ఆలోచనల మీద మనకు ఇయంత్రణ వచ్చి ప్రతీ వ్యక్తి అనుకున్న లక్ష్యాన్ని సాధించగలరని అన్నారువేదు సమాజం ఎంత ఎత్తుకు ఎదుగుతున్నా కూడా, వివిధ రూపాల్లో మత్తు, మాదక ద్రవ్యాలు యువతను చెడు వ్యసనాలకు బానిసను చేస్తున్నాయని, కావున మత్తు, మాదక ద్రవ్యాల వినియోగం యువత ఎదుగుదలకు గొడ్డలి పెట్టు అని అన్నారు. సమాజ ఎంత నాగరికంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ సమాజ వినాశనం కూడా అంతే వేగంతో మన మధ్యలో మత్తు, మాదక ద్రవ్యాల రూపం లో పొంచి ఉందని అన్నారు. ఆధునికత మాటున యువత పెడదారులు పట్టడం కూడా సమాజాన్ని ఇబ్బందుల్లోకి నెట్టి వేస్తుందని అన్నారు. యువత సత్ప్రవర్తన తో ఉంటూ చెడు వ్యాసనాలకు దూరం గా ఉంటూ ఎంచుకున్న లక్ష్యం వైపు ఎదగాలని, యోగ, ధ్యానం తోనే అది సాధ్యం అని అన్నారు.అనంతరం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మహేందర్ జీ మాట్లాడుతూ మాట్లాడుతూ యువత క్రమశిక్షణ కలిగి ఉ ండాలని, మత్తు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల మంచి




జీవితాన్ని కోల్పోవాల్సి వస్తుందని, కావున చక్కటి ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటూ ఈ సమాజానికి బలమైన శక్తి గా యువత ఎదగాలని సూచించారు.అనంతరం జిల్లా సంక్షేమ అధికారి తుల రవి మాట్లాడుతూ ఇనుప కండరాలు %–% ఉక్కు నరాలు కలిగిన యువతే ఈ దేశానికి శక్తి అని స్వామి వివేకానంద అన్నారు. సాంకేతిక అభివృద్ధి లేని రోజుల్లో ఈ మత్తు మాదక ద్రవ్యాల వినియోగం అంతగా వ్యాప్తి చెందలేదని కానీ, సాంకేతికత అందుబాటులోకి వచ్చిన ఈ రోజుల్లో చెడు ఎంత దూరంలో ఉన్నా వెంటనే వ్యాప్తి చెందుతుందని అన్నారు. అనంతరం మహిళలు, పిల్లల, దివ్యాంగులు వయో వృద్ధుల సమాజం శాఖ ఆధ్వర్యంలో మత్తు, మాదక ద్రవ్యాల నిరోధానికి సంబంధించి రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. చివరగా "నషా ముక్త్ భారత్" కి సంబంధించి మాదకద్రవ్యాల నిర్మూలనకు అంతా కట్టుబడి ఉంటామని పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అనంతరం వైద్య %ద% ఆరోగ్య ఆరోగ్య అధికారి వేణు గోపాలరావు మాట్లాడుతూ "దేశంలో మత్తు, మాదక ద్రవ్యాల నిర్మూలన కొరకు కేంద్రం ప్రభుత్వం తీసుకువచ్చిన మిషన్ పరివర్తన కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యాలను వివరించారు". అనంతరం మిషన్ పరివర్తన సంబంధించిన ప్రతినిధులు డ్రగ్ అంటే ఏమిటి డ్రగ్స్ ఎన్ని రకాలు అని వివరించారు. మత్తు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల మనిషి శారీరకంగా తాత్కాలికమైన శక్తి ని, మానసికంగా ఉద్రేకాన్ని పొందినప్పటికీ దాని ప్రభావం తగ్గిన తరువాత మతి మరుపు, నరాలు బలహీనమై కాలు చేతుల్లో పట్టు కోల్పోవడం, కొన్ని సందర్భాలలో విచక్షణ కోల్పోవడం, దాడులకు పాల్పడటం లేదా హత్యలు చేసే పరిస్థితి కి దిగజారడం వంటి సమస్యలు వస్తాయని అన్నారు. సమాజం ప్రశాంతంగా ఉండాలంటే మత్తు మాదక ద్రవ్యాల వినియోగాన్ని నిర్మూలించాలని లేనిచో ఈ సమాజ మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుందని అన్నారు. ఎవరో ప్రోత్సహించారని తొందర పడరాదని, లేదా అవమానించారని నిరాశకు లోను కారాదని, యువత మంచి లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్య సాధన వైపు దృష్టి సారించాలని సూచించారు. ఎవరైనా మత్తు, మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నట్లు లేదా మత్తు, మాదక ద్రవ్యాలను విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే లేదా మైనర్ పిల్లలకు ఏమైనా హాని కలిగే ప్రమాదం ఉంటే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 112 లేదా 1098 కి అలాగే పోలీస్ టోల్ ఫ్రీ నెంబర్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. చివరగా మాట్లాడుతూ నేటి యువతే రేపటి సమాజానికి భాధ్యతాయుతమైన పౌరులని కావున, యువత చెడు వ్యాసనాలకు లోను కారాదని, సాటి వారి పట్ల ముఖ్యం గా అమ్మాయిల పట్ల సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. చాలా సున్నితమైన అంశం అయినప్పటికీ మత్తు, మాదక ద్రవ్యాల నిర్మూలన పై నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వైద్య ఆరోగ్య, ఆయుష్ శాఖ, యాంటీ నార్కోటిక్స్ విభాగము, డబ్ల్యూ సి డి , ఎస్సి శాఖ వంటి వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# డివిజన్ లలో పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని డిమాండ్



రామగుండం జూన్ 22, (నిజం న్యూస్) దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి.సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కె.కనకరాజ్.రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో లలో వర్షాకాలం ప్రారంభమైనందున పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని,సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్ రామగుండం కార్పొరేషన్ అధికారులను డిమాండ్ చేశారు. సోమవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో..జరిగిన సిపిఐ నగర సమితి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మద్దీ ఎల్లా గౌడ్,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోసిక మోహన్ తో కలిసి ఆయన పాల్గొని మాట్లాడుతూ నగరం లోని డివిజన్ లలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఓపెన్ డ్రైనేజీ లలో మురుగునీరు నిలవ ఉండి రోడ్లపై పారడం వల్ల దోమలు,ఈగలు వ్యాప్తి చెంది ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందని, కనుక ఓపెన్ డ్రైనేజీ మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లలో మురుగు ను ఎప్పటికప్పుడు పారిశుధ్య సిబ్బంది చే శుభ్రం చేయించే విధంగా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.అదేవిధంగా రోడ్ల పై వర్షం వస్తే నీరు ఎక్కడికక్కడే నిలవ ఉ ంటుందని,దీని వల్ల వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు, వెంటనే రోడ్డు పై నీళ్ళు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా అన్ని డివిజన్లలో రాత్రులందు వీధిలైట్లు వెలిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అన్ని డివిజన్ లలో ప్రధాన రోడ్ల పై పడ్డ గుంతల ను పూడ్చడానికి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఇంకా ఈ సమావేశంలో సిపిఐ,ఏఐటియుసి నాయకులు తాళ్ళపెల్లి మల్లయ్య,మాటేటి శంకర్, తొడుపునూరి రమేశ్ కుమార్,ఎం.ఎ.గౌస్,వడాల కనకరాజు,సిరిసిల్ల మల్లేశ్,అబ్దుల్ కరీం, ప్రీతం,నవీన్ జగన్,సిర్ర మైసయ్య,చిలుముల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఒలంపిక్ రన్ ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) జూన్ 23: భూపాలపల్లి జిల్లా కేంద్రంలో 39 వ అంతర్జాతీయ ఒలంపిక్ డే సందర్భంగా ఒలంపిక్ రన్ ను సోమవారం జయశంకర్ విగ్రహం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు. అనంతరం జయశంకర్ విగ్రహం నుండి అంబేద్కర్ స్టేడియం వరకు సాగిన రన్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ ఒలంపిక్ డే మనలో క్రీడా స్ఫూర్తిని ఆరోగ్యపరమైన జీవనశైలిని ప్రోత్సహించే రోజు అని, యువత క్రీడల్లో చురుకుగా పాల్గొని రాష్ట్రానికి, దేశానికి గౌరవాన్ని తీసుకురావాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారి వెంట జిల్లా అధికారులు, క్రీడాకారులు, విద్యార్థులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**-జిల్లా కలెక్టర్: రాహుల్ శర్మ**

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) జూన్ 23: భూపాలపల్లి కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలో మహిళా, శిశు, వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన నాషా ముక్త్ భారత్ అభియాన్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత డ్రగ్స్ కి అలవాటు పడుతూ వ్యసనాలకు బలి అవుతున్నారని తెలిపారు. ఈ భయంకరమైన వ్యసనాల నుండి ప్రజలను కాపాడటం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. దీని ప్రభావం కుటుంబాల మీద, సమాజం మీద పడుతోందని, అందుకే అందరూ చైతన్యంతో డ్రగ్స్ నిర్మూలనకు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు.కలెక్టర్ ఈ సందర్భంగా నాషా ముక్త భారత్ లక్ష్యాలను వివరించి, డ్రగ్స్ మహమ్మారి నియంత్రణకు శాఖల వారిగా చెప్పట్టాల్సిన అవగాహన కార్యక్రమాల ప్రాముఖ్యతను గుర్తు చేశారు. సమాజంలో యువతను వ్యసనాల నుంచి రక్షించే దిశగా విద్యా




సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు, యువజన సంఘాలు కలిసికట్టుగా పని చేయాలని విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, ఆబ్కారీ ఈ ఎస్ శ్రీనివాస్, అదనపు ఎస్పీ నరేష్ కుమార్, ఆర్డీఓ రవి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. లి

# డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి





జడ్చర్ల మే 23, (నిజం చెపుతాం)శ్యాంప్రసాద్ ముఖర్జీ ప్రముఖ జాతీయవాద నేతలలో ముఖ్యుడు. 1951లో భారతీయ జనసంఘ్ పార్టీ స్థాపించిన ముఖర్జీ ఆధునిక హిందుత్వ, హిందూ జాతీయవాదాన్ని ప్రగాఢంగా విశ్వసించాడు. హిందూ మహాసభ, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యుడైన శ్యాం ప్రసాద్ ముఖర్జీ, జనసంఘ్‌ను స్థాపించి దేశంలో తొలి హిందూవాద రాజకీయ పార్టీని స్థాపించిన నేతగా స్థానం పొందినాడు. బిజెపి పట్టణ అధ్యక్షుడు ఎడ్ల అమర్నాథ్ గౌడ్ ఆధ్వర్యంలో ఆ మహనీయుడి వర్ధంతి సందర్భంగా జడ్చర్ల భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు నివాళులర్పించడం జరిగింది అలాగే గుడి ఆవరణలో చెట్లు నాటడం జరిగిందిఈ కార్యక్రమంలో, బిజెపి టౌన్ అధ్యక్షుడు ఎడ్ల అమర్నాథ్ గౌడ్, బిజెపి మండల అధ్యక్షుడు రామకృష్ణా, సీతారాం పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకట్,రాష్ట్ర కౌన్సిలర్ మెంబర్ ముచ్చర్ల కృష్ణయ్య, రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు బాలకృష్ణ, అధికార ప్రతినిధి ఎడ్ల బాల వర్ధన్ గౌడ్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితి రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రాపోతుల శ్రీనివాస్ గౌడ్, మండల ఇన్చార్జ్ సామల నరసింహులు, ఎస్సీ మోర్చా టౌన్ అధ్యక్షుడు జగదీష్, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి బుక్క నవీన్, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు మహేష్,గూడెముని శేఖర్, విశ్వనాథ చారి, కృష్ణ రెడ్డి, శేఖర్ రెడ్డి, %స్త్ర% హనుమాన్ కరుణశ్రీ, మురళి కృష్ణ,శ్రీను,శేఖర్, సోషల్ మీడియా ఇన్చార్జ్ మహేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలి

మహబూబాబాద్, జూన్.23, టౌన్ రిపోర్టర్, హెచ్ ప్రవీణ్ (నిజం న్యూస్) ప్రజలు గ్రీవిన్స్ లో పలు సమస్యలపై చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మ చారీతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు ఈ సందర్భంగా... గూడూరు మండలం ఎపూరు గ్రామంలోని రేకులతండ కు చెందిన భానోత్ మోతిరాం గత 50 సంవత్సరాల నుండి సర్వే నెం.664/2 లో గల రెండున్నర ఎకరాల భూమిని తన పేరు మీద పట్టా చేసి ఇవ్వాలని కోరారు మహబూబాబాద్ పట్టణంలోని కె.జి.బి.వి లో ఎస్.కె. షహీన్,పి.నాగమణి హెడ్ కుక్ అసిస్టెంట్ గా తాము కొంత కాలం పనిచేశామని అట్టి కాలానికి జీతం ఇంతవరకు ఇవ్వలేదని, అట్టి కాలానికి నా జీతాన్ని ఇప్పించగలరని కోరారు గార్ల మండలం సీతంపేట గ్రామానికి చెందిన బానోత్ కృష్ణ చైతన్య తను నిరుద్యోగినని, తన బ్రతుకు దెరువుకు ఆధారంగా ఏదైనా ఉపాది కల్పించాలని కోరారు మహబూబాబాద్ మండలం కంబాలపల్లి గ్రామానికి చెందిన వంగూరి శ్రావంతి తను తన భర్త నుండి విడాకులు పొంది ఒంటరిగా పాపతో జీవిస్తున్నాని, పాపను పోషించుకోవడానికి బ్రతుకు దేరువుగా ఏదేని ఒక కాంట్రాక్ట్ ఉద్యోగాన్ని ఇప్పించగలరని కోరారు మరిపెడ మండలం నీలకుర్తి గ్రామం రేఖ్యా తండాకు చెందిన బానోత్ బాలు తనకు ఉన్న భూమి సర్వే నెంబర్ కొత్త పాస్ బుక్ లో ప్రభుత్వ భూమి అని పడిందని, అదే సర్వే నెంబర్ తో పాత పాస్ బుక్ లో పట్టా భూమి అని ఉండెనని, నాకు నా తల్లి తండ్రుల నుండి సంక్రమించిన వారసత్వ భూమి తన తమ్ముడి పాస్ బుక్ లో పట్టా భూమి అని తన పాస్ బుక్ లో ప్రభుత్వ భూమిగా పడిందని నా సమస్య పరిష్కరించి సరిచేసి న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబందించి వచ్చిన ( 106 ) దరఖాస్తులను సబంధిత శాఖల అధికారులకు సత్వర పరిష్కారం కొరకు ఆదేశించారు ఈ ప్రజావాణిలో జెడ్.పి సీ ఈఓ పురుషోత్తం, డి.ఆర్.డి.ఓ మధుసూధనరాజు, హౌసింగ్ డి.ఈ రాజయ్య, ఏ.డి.సర్వే ల్యా%శీ%డ్ నరసింహ మూర్తి, డి.ఎం.ఇండస్ట్రీ



శ్రీమన్నారాయణ, బి.సి, ఎస్.సి, ఎస్.టి, మైనారిటీ డెవలప్మెంట్ అధికారులు నరసింహస్వామి, శ్రీనివాసరావు, శ్రీనివాస్, డి.పి.ఓ హరిప్రసాద్,డి.హెచ్.ఓ మరియన్న, డి.సి.ఓ వెంకటేశ్వర్లు, ఎల్.డి.ఎం.సత్యన్నారాయణ మూర్తి, పెన్షన్ అధికారి శంకర్, కలెక్టరేట్ ఏ.ఓ పవన్ కుమార్, సి.సెక్షన్ సూపరింటెండెంట్ వినోద్, భూభారతి కోఆర్డినేటర్ సురేష్, మండలాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉపాధ్యాయురాలి ఔదార్యం.. టెన్త్ విద్యార్థులకు నగదు అందజేత

### - ఏటూరునాగారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసి రిటైర్డ్ అయిన ఉపాధ్యాయురాలు వరలక్ష్మి తన ఔదార్యాన్ని చాటుకున్నారు

ఏటూరు నాగారం జూన్ 23,(నిజం చెపుతాం): ఏటూరునాగారం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసి రిటైర్డ్ అయిన ఉపాధ్యాయురాలు వరలక్ష్మి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. తాను ఎక్కువకాలం పనిచేసిన పాఠశాలలోని విద్యార్థులంతా తనవారే అనుకుని మనస్తత్వం కలిగిన వరలక్ష్మి విద్యార్థులను ప్రోత్సహించేందుకు ముందుకు రావడం గమనార్హం. తాను పనిచేసిన పాఠశాలలో పదవ తరగతిలో 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి నగదును ప్రకటించారు. ఇటీవల జరిగిన పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులై 500 పైగా మార్కులు సాధించిన 19 మందికి నగదు అందించారు. ఈ మేరకు స్థానిక సీఐ శ్రీనివాస్, ఎస్ఐ రాజకుమార్ విద్యార్థులకు ఈ నగదును సోమవారం అందజేశారు.ఇదిలా ఉండగా 19 మంది విద్యార్థుల్లో పాఠశాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు రూ.6,000, రూ.5,000, రూ.4,000 చొప్పున అందించారు. అత్యధిక మార్కులు సాధించి ప్రథమ శ్రేణిలో నిలిచిన రామ హర్షిత్ కు రూ.6,000, ద్వితీయశ్రేణిలో ఉత్తీర్ణత సాధించిన జాడి రాధికకు 5,000, తృతీయ శ్రేణిలో ఎండీ జాస్మిన్ కు 4,000 అందజేశారు. మిగతా 16 మందికి రూ.1000 చొప్పున అందించారు. ఈ సందర్భంగా సీఐ,ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యంలో చదువుకొని ముందుకు సాగాలని సూచించారు.పెద్ద మొత్తంలో విద్యార్థులకు నగదు అందజేసేందుకు ముందుకు వచ్చిన వరలక్ష్మి ఉపాధ్యాయురాలిని ఈ సందర్భంగా ప్రశంసించి ఆమె సేవలను కొనియాడారు. ఉపాధ్యాయురాలును ఆదర్శంగా తీసుకొని మరి కొంతమంది కూడా ముందుకు వచ్చి విద్యార్థులను ప్రోత్సహిస్తే భవిష్యత్తులో వారు మంచి మార్కులు సాధించడంతో పాటు ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగే అవకాశం ఉందని పేర్కొన్నారు.




కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబశివరావు, వివేకానంద విద్యానికేతన్ పాఠశాల విద్యానికేతన్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పెండ్యాల ప్రభాకర్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కల్వకుంట్ల కవిత రైలు రోకో

### - హాస్యాస్పదంబీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్



మహబూబ్ నగర్ మే 23, (నిజం చెపుతాం)బిఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత జూలై 17న రైలు రోకో చేస్తానని ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ ఒక ప్రకటనలో విమర్శించాడు.. టిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలు అధికారంలో ఉన్నపుడు బీసీలు కవితకు గుర్తుకు రాలేదని ఇప్పుడు కొత్తగా బీసీలకు 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని కోరడం నిజంగా సిగ్గుచేటని, బీసీ ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోయేందుకు చాలామంది బీసీ నాయకులు, మేధావులు ఉన్నారని మా ఉద్యమాన్ని మేము చేసుకోకుండా మీరు మధ్యలో కల్పించుకొని మళ్ళీ నీరుగార్చే కుట్రలో భాగంగా మీరు ముందుకు పోతున్నట్లు అనిపిస్తుందని బీసీ సమాజం మొత్తం భావిస్తుదన్నారు..అగ్రకుల ఆధిపత్య ఇళ్లలో వాళ్ళ మధ్య వచ్చే కుటుంబ సమస్యల నేపథ్యంలో బీసీ లను ఒక పావుగా వాడుకోవాలని చూస్తారని మనం అప్రమత్తంగా ఉండాలే తప్ప సానుభూతి అవసరం లేదన్నాడు..బీసీ ఉద్యమ నాయకులు ఆలోచించి ముందుకు పోవాలని అగ్రవర్ణ ఆధిపత్య కులాల వారిపట్ల అప్రమత్తంగా ఉండాలే తప్ప, అధికారానికి దూరమైన వాళ్ళు మళ్ళీ అధికారంలోకి రావడానికి ఇలాంటి కుట్రలు పన్ని అసలు బీసీ ఉద్యమాన్ని పక్కకు తప్పిస్తారని శ్రీనివాస్ సాగర్ అన్నాడు..

# కరకట్ట భద్రమేనా....

ఏటూరు నాగారం జూన్ 23(నిజం చెపుతాం) ఏటూరునాగారం మండలం రామన్నగూడెం, రాంనగర్, లంబాడితండా ప్రజలు ఏటా వరదలతో ఇబ్బందులు పడుతున్నారు. ఏటూరునాగారం పట్టణ శివారు నుంచి రాంనగర్ శివారు వరకు దాదాపు పది కిలోమీటర్ల మేర ఉన్న కరకట్ట పటిష్ఠతకు చేపట్టే శాశ్వత పనులకు ఇంకా ఆమోదం రాలేదు. ఈ వర్షాకాలంలో కూడా ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిందేనా అని ఆందోళన వ్యక్తమవుతోంది. ముఖ్యంగా రామన్నగూడెం ప్రాంతంలో వరద తాకిడి ఎక్కువగా ఉండే 200 మీటర్ల కరకట్ట పరిధిలో కీలకంగా మారనుంది. మరో వైపు ఏటూరునాగారం శివారులో కరకట్ట సమీపంలోనే పట్టాభూముల పేరిట ఇసుక తవ్వకాలు చేపడుతుండటంతో కరకట్ట మనుగడ దెబ్బతింటోంది. నిబంధనలు పాటించకుండా కరకట్ట పక్కనే తవ్వకాలు చేపడుతున్నా అధికార యంత్రాంగం మొద్దు నిద్రపోతోంది.ప్రస్తుతానికి జియో క్లాత్ మాత్రమేరామన్నగూడెం కరకట్ట వద్ద గోదావరి వరద తీవ్రత ఎక్కువగా ఉంటుంది. కరకట్ట కోతకు గురికాకుండా రామన్నగూడెం వద్ద రూ.70 లక్షలతో జియో ట్యూబ్ సాంకేతికతతో చర్యలు చేపట్టాలని గత ఏడాది ప్రతిపాదనలు పంపించారు. అస్సోం రాష్ట్రంలో జియో



ట్యూబ్ల ద్వారా భారీ వరదలను నియంత్రించినట్లు ఇక్కడా రాష్ట్రంలో తొలిసారిగా ఏర్పాటు చేద్దామనుకున్నారు. వాటికి సంబంధించి పనులు జరగకపోవడంతో ప్రస్తుతం ఈ సీజన్ వరకు అదే పంథాలో జియో టెక్స్టైల్ క్లాత్ను ఉపయోగించి కరకట్టను వరదల నుంచి కాపాడడానికి చర్యలు తీసుకుంటున్నారు. ఇసుక బస్తాలను కింద నింపి ఉంచి పైన జియో క్లాత్ ఏర్పాటు చేయడం ద్వారా వరదల ప్రభావం కరకట్ట మీద పడకుండా ఉంటుంది.పూర్తి కాని మోడల్ పనులుములుగు



జిల్లాలో ఏటూరునాగారం, మంగపేట మండలాల్లో కరకట్ట పనుల కోసం రూ.50 కోట్ల చొప్పున మొత్తం రూ.100 కోట్ల పనులకు ఆమోదం తెలిపారు. మంగపేట మండలంలో మోడల్ డ్రాయింగ్స్ ఆమోదం పొందాయి. కానీ ఏటూరునాగారానికి సంబంధించిన పనులు ఇంకా సిద్ధం కాకపోవడంతో ఈ వర్షాకాలంలో పనులు జరిగే అవకాశం లేదు. ఈ పనులు పూర్తయితే రామన్నగూడెం, మంగపేట పుష్కరఘాట్ల వద్ద కరకట్టలతోపాటు ముంపు గ్రామాలు సురక్షితంగా ఉంటాయి.

# అంబేద్కర్ ఓపెన్ డిగ్రీలో(2025%-%26) విద్యా ప్రవేశాలు



ఏటూరు నాగారం జూన్ 23(నిజం చెపుతాం):ఏటూరునాగారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు నోటిఫికిషన్ విడుదల అయిందని, ఇంటర్మీడియట్ లేదా తస్సమాన అర్హతలు. (ఓపెన్ ఇంటర్, రెండేళ్ల ఐటిఐ, పాలిటెక్నిక్ డిప్లమా) గల వారు కూడా అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ చేయడానికి అర్హులని తెలిపారు , ఏటూరునాగారం పరిసర ప్రాంత విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, డిగ్రీలో బి ఏ, బీకాం, బిఎస్సి, మొదలైన కోర్సుల్లో అడ్మిషన్లు ఉన్నాయని విద్యార్థులు వారికి నచ్చిన సబ్జెక్టులను ఎంచుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో ఆగస్టు 13 లోగా ఆన్లైన్లో అప్లై చేసుకోని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ బి రేణుక తెలిపారు. మరిన్ని వివరాలకు ఈ క్రింది నెంబర్లను 9491317887, 8500178217, 7093084347 సంప్రదించాలని తెలిపారు.

# మాదక ద్రవ్య వ్యతిరేక వారోత్సవాలు...

### - డ్రగ్స్ వాడితే కఠిన చర్యలు,హెల్మెట్ ధరించకపోతే జరిమానా వాహనాలు సీజ్ కన్నాయిగూడెం ఎస్ఐ ఇ.వెంకటేష్

కన్నాయిగూడెం జూన్ 23,(నిజం చెపుతాం):ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఐపిఎస్ అదేశాల మేరకు, కన్నాయిగూడెం మండల కేంద్రంలో సోమవారం నాడు స్థానిక ఎస్ఐ వెంకటేష్ ఆద్వర్యంలో అభయమిత్ర కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అభయమిత్ర పోలిస్ అంటే ప్రజలకు, సహాయం చేయడానికి వారిలో,భద్రత భావాన్ని పెంపొందించడానికి పోలిసులు రూపొందించిన ఒక కార్యక్రమమని,మత్తుపదార్థాల నిర్మూలన వారోత్సవాలలో భాగంగా డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం ప్రభుత్వం, పోలిసులు కృత నిశ్చయంతో పనిచేస్తున్నారని,మాదకద్రవ్యాల వల్ల అనర్థాలు జరుగుతాయని, విలువైన జీవితం, ఆరోగ్యం కోల్పోతరాని, సామాజిక జీవితంపై,ఆర్థిక పరిస్థితులపై భారీ నష్టాలు జరిగే అవకాశం ఉందని,గంజాయి తీసుకునే వారు, సరఫరా చేసే వారి వివరాలు చెప్తే తగిన పారితోషికం కలదు. వివరాలు



గోప్యంగా ఉంచబడును. కార్యక్రమం అనంతరం స్థానిక క్రీడాకారుల కి వాలీబాల్ నెట్ కిట్ అందజేయడం జరిగింది. అలాగే వాహనలు నడుపుతూ హెల్మెట్ ధరించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని,సోమవారం నాడు నాలుగు ద్విచక్ర వాహనాలకు 2400 జరిమానా విధించడం జరుగిందని,తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలిస్ సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యాసంస్థల కు 100 గజాల పరిధిలో సిగరెట్, గుట్కా, తంబాకు వంటి పొగాకు ఉత్పత్తులు విక్రయించకూడదు




**- జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ పి.**

ఏటూరునాగారం(ములుగు) జూన్23 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో::ములుగు జిల్లాలోని విద్యాసంస్థలకు 100 గజాల పరిధిలో ఉన్న దుకాణాలు మరియు వ్యాపార సముదాయాలలో సిగరెట్, గుట్కా, తంబాకు వంటి పొగాకు ఉత్పత్తులు అమ్మకూడదని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.పి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చే క్రమంలో ములుగు జిల్లాను కూడా డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చే దిశగా, యువతను, ప్రజలను మమేకం చేస్తూ మత్తు మాదకద్రవ్యాల పై విస్తృత అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. అందులో భాగంగా విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు లోను కాకుండా ఉండేందుకు గాను విద్యాసంస్థలు ఉన్న ప్రదేశాలలో 100 గజాల పరిధిలో సిగరెట్, గుట్కా, తంబాకు వంటి పొగాకు ఉత్పత్తులు మరియు మధ్యం విక్రయించకూడదు అని తెలియజేశారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఇటువంటి కఠిన నిర్ణయాలు అమలుచేస్తున్నట్లు తెలియజేశారు. ఎవరైనా నిబంధనలు మీరినట్లయితే అట్టి దుకాణాలు లేదా వ్యాపార సముదాయాల పైన కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు.

# నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం పెట్టిన కేసు ను కొట్టేసిన భూపాలపల్లి జిల్లా కోర్టు




జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) జూన్ 23: టీఆర్ఎస్ ప్రభుత్వం మాదిగలకు మాదిగ ఉప కులాలకు చేస్తున్నటువంటి అరాచకాలను ఎదిరిస్తూ నాటి వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి ని కలిసి మెమొరండం ఇచ్చి మా 59 ఉప కులాలు కాక ప్రజల కు జరుగుతున్న దాడులను దౌర్జన్యాలను హత్యలను అత్యాచారాలను మంత్రికి వివరించడానికి వెళితే నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి జైలు పాలు చేయడం జరిగింది. నాటి నుండి నేటి వరకు కోర్ట్ల చుట్టూ తిరుగుతూ సోమవారం రోజున కోర్టులో హాజరు కావడం జరిగినది. సోమవారం ఫైనల్ జడ్జిమెంట్ రావడం జరిగింది. కేసు కొట్టి వేయడం జరిగింది. ఈ పది సంవత్సరాలు మాకు సహకరించి మా దగ్గర ఒక పైసా కూడా తీసుకోకుండా మా ఉద్యమంపై ఉన్న ప్రేమతో అభిమానంతో ఉద్యమం పట్ల గౌరవం తో మాకు సహకరించి పూర్తి బాధ్యత తో కేసు వాదించి ఈ కేసు నుండి మాకు విముక్తి కలిగించిన న్యాయవాది కే.చిరంజీవి కి ఎమ్మార్పీఎస్నాయకులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# యువత గంజాయి మత్తులో పడవద్దు




ఏటూరు నాగారం జూన్ 23,(నిజం చెపుతాం): ప్రపంచ మాదకద్రవ్య వ్యతిరెక వారోత్సవలు జరుగుతున్న సందర్భంగా గౌరవనీయులైన ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి ఐపిఎస్ ఆదేశానుసారం ఏటూరునాగారం ఎస్పీ శ్రీ శివ ఉపాధ్యాయ సూచనల అనుసారం ఏటూరునాగారం పోలీస్ వారి ఆధ్వర్యంలో 20వ తేది నుండి 26వ తేదీ వరకు ప్రతి రోజు ఒక్కొక కార్యక్రమం చేపడుతున్న సందర్భంగా ఈరోజు ఏటూరునాగారం మండలం లో %గ్లాను% హై స్కూల్ లో ఏటూరునాగారం %జ×,ా×% వారి సమక్షంలో, మండల విద్యా అధికారి మరియు విద్యార్థుల తో మాదకద్రవ్యాల కు వ్యతిరేకంగా అవగాహన కల్పించడానికి వాల్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. మరియు విద్యార్థులు మాదకద్రవ్య వ్యతిరేక చట్టంపై అవగాహన కల్పిస్తూ యువత చెడు అలవాట్లు,సిగరెట్లు, మద్యం మరియు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటికి అలవాటు పడి తమ జీవితాన్ని నాశనం చేసుకోకూడదని సూచించారు. గ్రామాలలో అక్రమంగా ఎవరైనా గంజాయి వంటి మత్తు మాదక ద్రవ్యాలను సరఫరా చేసినా, ఉపయోగించిన, విక్రయించినా అటువంటి వారి గురించిన సమాచారాన్ని వెంటనే పోలీసులకు తెలియజేయాలని అన్నారు. అలాగే విద్యార్థులకు మాదక ద్రవ్యాలకు బానిసలు కాకుండ తమ చదువులపై ఏకాగ్రత చూపిస్తూ ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలని సూచించారు.


# సామాజిక సంక్షేమ పాఠశాలలో మిగిలిన సీట్ల కేటాయింపుపై, రామగుండం ఎమ్మెల్యే ప్రాతినిధ్యం..



రామగుండం జూన్ 23 (నిజం న్యూస్)రామగుండం నియోజకవర్గానికి చెందిన అర్హులైన విద్యార్థులు సామాజిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో.. చదివేందుకు అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ నేడు రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని హైదరాబాద్ లో.. మర్యాదపూర్వకంగా కలసి,మిగిలిన సీట్ల కేటాయింపుపై ప్రాతినిధ్యం వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ...%ఎ% "రామగుండం నియోజకవర్గంలోని అనేక మంది విద్యార్థులు సామాజిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో చేరేందుకు ఆసక్తిని చూపుతున్నారు.అయితే ఇంకా కొన్ని సీట్లు కేటాయించకపోవడం వల్ల విద్యార్థులు అవకాశాల నుంచి దూరంగా నిలిచే ప్రమాదం ఉంది. అందువల్ల,మిగిలిన సీట్లను అత్యవసరంగా రామగుండం విద్యార్థులకు కేటాయించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాను"అని అన్నారు.ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ వినతిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులను వెంటనే ఆదేశించి,మిగిలిన సీట్లను త్వరితగతిన కేటాయించే చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

# జాతర ను తలపిస్తున్న మండల కేంద్రం

**- రైతు భరోసా తో రైతుల ఆనందం**
**- వ్యాపారలతో దుకాణదారుల సంతోషం**




కొత్తగూడ మండల రిపోర్టర్ జూన్ 23(నిజం న్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత మూడు రోజులుగా రైతుల ఖాతాలో వేస్తున్న రైతు భరోసా పథకంతో.కొత్తగూడ మండలంలో కేంద్రం లో ప్రతీ శుక్రవారం అంగడిలి (సంత )నిర్వాహస్తారు..అంగడి రోజు మండల ప్రజలు వారి వారి ముడి సరుకులు తీసుకోవడానికి భారీగా వస్తారు.. కానీనేడు సోమవారం రోజు కూడ ప్రజలు మండల కేంద్రానికి విచ్చేసి రైతులకు సంబంధించిన మొక్క జొన్న, వరి విత్తనాలు, పురుగులు మందులు.ట్రాక్టర్ ఓనర్లు టైర్లు కల్టివేటర్లు దుక్కి దున్నడానికి సంబంధించిన ఐరన్ వస్తువులు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులులి ఇసుక కంకర ఐరన్ సలాకులులి బడులు మొదలు కావడంతో పిల్లలకు సంబంధించిన బట్టలులి మరి ముఖ్యంగా వ్యవసాయదారులు వ్యవసాయ పనిముట్లను ప్రత్యేకించి కొనుగోలు చేయడం కొత్తగూడ మండల కేంద్రంలో జరుగుతుంది.బిదీంతో వ్యాపారులు కూడ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి.





**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) జూన్23 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా సి హెచ్ మహేందర్ జి లతో కలిసి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో 56 దరఖాస్తులురాగాఅత్యధికంగా భూ సమస్యలు 23, గృహ నిర్మాణ శాఖకు 15, ఉపాధి కల్పనకు 01, పెన్షన్ 02, ఇతర శాఖలకు సంబంధించినవి 15 దరఖాస్తులను స్వీకరించగా వాటిని పరిశీలించిన అనంతరం సమావేశ మందిరంలోనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, తహసీల్దార్లు, ఎం పి డి ఓ లు, ఎంపిఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# ములుగు ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్...





ఏటూరునాగారం(ములుగు) జూన్23 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ప్రస్తుత విద్యా సంవత్సరం లో అంధుతున్న వసతులు మరియు వచ్చే విధ్యా సంవత్సరం కొరకు కావలసిన ఏర్పాట్లను సమీక్షించడం జరిగింది. ఇందులో భాగంగా ప్రహరీ గోడ మరియు జిల్లా ఔషదా గిడ్డంగులను పరిశీలించారు మరియు సి. సి. రోడ్డు కొరకు స్థలాన్ని పరిశీలించారు. ఎన్.ఎమ్.సి నుండి ఏం బి.బి.ఎస్ రెండవ సంవత్సరం కొరకు అనుమతి కోసం కావలసిన సదుపాయాల గురించి ఇంజనీర్ లతో చర్చించారు. ఇందులో వారి తో పాటు ములుగు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. మోహన్ లాల్, డీసీ. హెచ్ ఎస్ డా. జగదీశ్వర్, ఈ. ఈ ప్రసాద్, నరేందర్ రెడ్డి మరియు డీ ఈ రామకృష్ణ పాల్గొన్నారు.

# శ్యామ ప్రసాద్ ముఖర్జీ జీవిత చరిత్రను పాఠ్యాంశం లో చేర్చాలి

**- దేశము విలువలు ప్రతి విద్యార్థికి తెలిసేలా విద్య శాఖ చర్యలు తీసుకోవాలి,**
**- ఉప్పల్ బిజెపి డివిజన్ అధ్యక్షులు మార్నేని ఫణిద్ర**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూన్ 23 ( నిజం చెబుతా%శీ%)బలిదాన్ దివాస్ భారతీయ జన సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఉప్పల్ డివిజన్ బిజెపి ఆధ్వర్యంలో శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటిస్తూ అనంతరం మొక్కలు నాటడం జరిగింది ఈ సందర్భంగా అధ్యక్షులు మార్నేని ఫణీంద్ర మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని వాళ్ళ యొక్క పాఠ్యాంశాలలో చరిత్రలో జరిగిన కొన్ని అంశాలను చేర్చకుండా దాచారని పిల్లలకు తప్పకుండా తెలియాలని అన్నారు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ చరిత్ర తెలియజేయాలని అందుకే ఈ సందర్భంగా ఇక్కడ పిల్లలతోటి ఈ కార్యక్రమం చేశామని అన్నారు జవహర్లాల్ నెహ్రూ జమ్మూ కాశ్మీర్ విషయంలో 370 ఆర్టికల్ పెట్టి ప్రత్యేక దేశంగా చేసిన విషయం తెలిసిందే ఆ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ శామ ప్రసాద్ ముఖర్జీ భారతీయ జన సంఘ స్థాపించి పోరాటం చేయడం జరిగింది జమ్మూ కాశ్మీర్ వెళ్లాలంటే పర్మిట్ తీసుకునే విధంగా ఉండేది కానీ శ్యామ ప్రసాద్ ముఖర్జీ భారతదేశంలో కాశ్మీర్ కూడా అంతర్భాగమేనని ఎందుకు పర్మిట్ తీసుకోవాలని జమ్మూ కాశ్మీర్లో నేను అడుగు పెడతానని వెళ్లడంతో ఆయనని కాశ్మీర్లో అరెస్టు చేసి జైలుకు తరలించడం జరిగింది కాబట్టి ఇటువంటి చరిత్ర పిల్లలకు తెలియజేయాలని పాఠ్యాంశాల్లో శ్యాం ప్రసాద్ ముఖర్జీ చరిత్ర ప్రచురించాలని ఫణీంద్ర అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు షామీర్పేట్ ధర్మారెడ్డి ప్రధాన కార్యదర్శి తీగ విఠల్ రావు ముదిరాజ్ కోశాధికారి దువ్వాళ రమేష్ మహేష్,స్వామి గౌడ్,రాజు చారి, అభిరామ్, రాము,లక్ష్మణ్,వీరేష్ జంగయ్య, వీరప్ప,తదితరులు పాల్గొన్నారు

# పటేల్ నగర్ చౌరస్తాలో సమస్యలపై మెరుపు ధర్నాకు దిగిన అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్

అంబర్పేట: జూన్ 23( నిజం చెపుతాం )అంబర్ పెట్ డివిజన్ పటేల్ నగర్ చౌరస్తాలో గత కొన్ని రోజులుగా సిపిఎల్ కి అనుకొని ఉన్న రిటైర్నింగ్ వాల్ నుండి నాలా నుండి మురుగు నీరు రోడ్డుపైకి రావడం వలన పాదాచారులు వాహనదారులు స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు ఈ విషయాన్ని అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ పలుమార్లు ఉన్నతదధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది, అయినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో ఈరోజు పటేల్ నగర్ చౌరస్తాలో మురుగునీరు పారూతున్న ప్రదేశంలో స్థానిక ప్రజలు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి కార్పొరేటర్ ధర్నాకి కూర్చొని తన నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అనేక మార్లు అధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లిన సమస్య పరిష్కరించడం లేదని, సమస్య పరిష్కారం కొరకు ప్రజాస్వామ్య పద్ధతిలో తన నిరసన తెలియజేశానని, స్పందించిన అధికారులు రెండు రోజుల్లో నాలా లో పూడికతీత పనులు చేపిస్తామని, వీలైనంత త్వరగా నాల ప్రహరీ గోడ కూడా నిర్మిస్తామని హామీ ఇవ్వడంతో,తాత్కాలికంగా తన నిరసనను విరమించుకున్నారు, సమస్య పరిష్కారం కాకపోతే మరోసారి ధర్నాకి దిగుతానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అంబర్ పెట్ డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి జాఫర్,పార్టీ సీనియర్ నాయకులు మహిళా నాయకులు,పలు కుల సంఘాల ప్రతినిధులు,స్థానిక బస్తీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.